Registered No 1118

విడివర్తక అణా.

ఆంధ్రపత్రిక

ANDHRA PATRIKA

Founder
K. NAGESWARA RAO

Editor
S. SAMBHU PRASAD

Vol. 27 ★ మదరాసు 13-3-41 గురువారము MADRAS, THURSDAY MARCH 13, 1941 ★ No. 335

314876

పురుష సామర్థ్యమును సంపాదించుము



వార్ధక్యమును ఇప్పుడు నిస్సందేహముగా ఆలస్యము చేయవచ్చును. మానవుడు తన జీవితకాలమును ఎక్కువచేసుకొని వయస్సు మీరినతర్వాతగూడ దేహబార్ధ్యము, ధాతుపుష్టి గలిగియుండవచ్చును.

మాంసగ్రంథుల పరిశోధనపై ఆధారపడిన ఒకాసా చికిత్సా విధానము, కోల్పోయిన జీవశక్తిని పురుష సామర్థ్యమును ప్రసాదించుటకు అమోఘముగా పనిచేయును.

ఒకాసా సేవించి యౌవనవంతుడుగా యుండుము

పెద్దసీసా రు. 10/- చిన్నది రు. 8-12-0 కమిస్టు లందరివద్దను దొరుకును. వర్తకులు ఎక్కువ ధర చెప్పినచో మీకు అడ్రసు వండి పోస్టేజి ప్యాకింగు ఉచితముగా తెప్పించుకొనుడు.

ఒకాసా డిపో.,
145, బ్రాడ్వే, తపాలాపెట్టె 295 మదరాసు.

వైటాల్ - VITOL

స్త్రీ ఆకు, పురుషులకు

వైటాల్ ప్రపంచములో శ్రేష్టమైన టానిక్. మానవుని వయస్సెంతైనను అతనిని 18 యేండ్ల యువకుడుగా గాన్పించునట్లు జేయును. ధాతుపుష్టి సత్తువను వృద్ధిచేయును. బలహీనముగా నుండిన, సత్తువ లేకపోయిన జ్ఞాపకశక్తి లేకపోయిన, నరములు బలహీనముగానుండిన చెడురక్త ముండిన

నిక్కిపోయిన, ఆకలిలేకపోయిన, యిది బాగుగా గుణమిచ్చును. అద్భుతమైన యీ క్రొత్త వైటాల్ వాడుట ప్రారంభించు స్త్రీ పురుషులకు సంతోషప్రదమైన దినములు కలవు. ఇంతవరకు యిటువంటి వినోదమైన టానిక్ లేదు.

'వైటాల్'ను వ్యాపింపజేయుటకు దానిని సేవించు పద్ధతులతో సహా కొద్దికాలము వరకు పెద్ద సీసా రూ. 5/- లు చిన్న సీసా రూ. 3/- లకు అమ్మబడుచున్నది. కొంతకాలమైన తరువాత దాని మొదటి అసలు ఖరీదు సీసా రూ. 10/- లకు అమ్మబడును. ఇటువంటి అవకాశములు సంభవించుట అరుదు. నేడే ఆర్డరు యివ్వండి. లేపటికి చాలా ఆలస్యమగును. ఇండియాకు సోల్ ఏజంట్లు:—

Anglo Indian Chemical Works,
(A. P. M.) Jullundur City.

ఇన్ ఫెన్ టోన్

ఇన్ ఫెన్ టోన్ యేపాలలో కలిపి యిచ్చినను శిశువులకు తల్లిపాలతో సమానముగా బలమిచ్చును. చంటిపిల్లలకు వచ్చు వ్యాధులను రానీయకుండ చేయును. కమిస్టు లందరి వద్ద దొరుకును.

వ్యవనప్రాసలేహ్యం

క్షయ, దుర్బలత్వము, దగ్గు, కళలు మొదలగు వాటిని ఖండించి రక్తవృద్ధినిచ్చును. తూ॥ 2లా॥ రు 1/4 పోస్టేజి ప్రత్యేకము. పి. శ్రీ. ఏ. అండు కో ఆయుర్వేదసమాజం, పెరిదేపి, నెల్లూరుజిల్లా, నెం. 4

మద్రాసు గవర్నరు

యుద్ధనిధి

"మనము చేసినదానికన్న చేయగల్గినది యింకను యెక్కువ కలదు. యుద్ధము జయప్రదముగా ముగియుటకు యింకను మనము యెట్లు తోడ్పడగలమో అట్లు చేయుభారము మన అందరిపైన కలదు."

హెచ్. ఇ. వైస్రాయి.

దయచేసి మానవారి చందాలను పంపుడు.



స్నాన విషయములు

విదేశీస్నాన విధానమే కానిండు, స్వదేశీస్నాన విధానమే కానిండు ఏదైనప్పటికి ధారాళమైన నీటిలో హమామ్ సబ్బుతోటి స్నానము మిక్కిలి ఉల్లాసము గలుగజేయును. ప్రతి యొకరికి ఒకేవిధమైన ఆనందము నిచ్చును. ప్రాతఃకాల స్నానము నిద్రమొబ్బును పారదోలును. సాయంత్రపు స్నానము ఒంటిమీది ధూళిని, దుర్వాసనను పారదోలి అలసటను దీర్చును.

స్నానము చేయువారందరు ఒప్పుకొను ఒక్క విషయము

మీ నిత్యస్నానమునకు హమామ్ పేరుగన్న శ్రేష్టమైన సబ్బు. పుష్కలముగా లభించు దాని నురుగు మీ దేహమును శుభ్రముగా, చల్లగా నుంచి సువాసన గలుగజేయును.



A TATA PRODUCT

శుద్ధ స్వదేశీ.
దీనిలో పన్నుగ్రాయ్వు ఏమాత్రము లేదు.

HAMAM

హామాము మీ స్నానమునకు గొప్ప సబ్బు

తాతావారి ఉత్పత్తి.
టాంకో సేల్స్ డిపార్టుమెంటు.
19-A, వాలియర్ వీధి, మదరాసు.

"భారత్" ఆయిల్ యెక్సుపెల్లర్

(స్టాండర్డు పైపు)

తక్కువ శక్తిచే యెక్కువ నూనె తయారు అగును.



'భారత్' నూనె తీయు యంత్రముచే మీ ఖర్చు తగ్గింపుము.

వివరములకు యేజంట్లు:
చిట్టూరి రామకృష్ణయ్య అండు సన్సు,
బెజవాడ.

యుద్ధము చేయుడు

చావు, వృద్ధాప్యము, వ్యాధి, కుటుంబ భారకష్టములు, పిల్లలచదువు, పెండ్లివిషయమై ఆందోళన మొదలగు వాటితోను, అగ్ని, మోటారు ప్రమాదములతోను, బలిష్టమగు ఆయుధముతో యుద్ధముచేయుడు.

నేడే ఒక "రూబీ పాలసీ"ని తీసికొనుడు

రూబీ జనరల్ ఇన్సూరెన్సు కంపెనీ, లిమిటెడ్.

ప్రధాన కార్యస్థానము: కలకత్తా.

మద్రాసు బ్రాంచి: 12, తంబుచెట్టి వీధి,

పో. బా. 195. మానేజర్, ఇన్సూరెన్సు. ఫోను: 3581.

సబ్-ఆఫీసు
"టవర్ భవనములు," నెల్లైవీహాల్ రోడ్డు, కోయంబత్తూరు.

ఆంధ్రజిల్లాలకు చీఫ్ యేజంటు
సి హెచ్. వి. రామదాస్.

శివాలయంవద్ద - గవర్నరుపేట, బెజవాడ.

మాఖర్చుతో వాడి చూడుడు—

ఇండియాలో ప్రతి పురుషుడు, స్త్రీ, పిల్లలు కోల్‌గేట్సు రిబ్బన్ డెంటల్ క్రీమును పరీక్ష చేయుటకు వారి కేమియు ఖర్చులేకుండా కోల్‌గేట్సువారు ఉచితముగా యిచ్చుచున్నారు. మీ సమీపమున నున్న వర్తకులవద్దకు వెళ్లి, ఒక పెద్దలేక జయంటు సైజు కోల్‌గేట్సు డెంటల్ క్రీమ్ ట్యూబును కొనుడు. దీనితో మీకు ఒకమాదిరి సైజు ట్యూబు యివ్వబడును. ముందు యీమాదిరి ట్యూబును వాడి కోల్‌గేట్సు రిబ్బన్ డెంటల్ క్రీం మీరుపయోగించిన టూత్ పేస్టు కన్న శ్రేష్టమైనది కాకపోయిన, మీరు ఆ పెద్దలేక జయింటు ట్యూబును మీ వర్తకునకు యిచ్చివేసిన, మీరు కొన్న ఖరీదు తిరిగి వాపసు చేయును.

మీరు నోటి దుర్వాసనను పోగొట్టుకొనగలరు. పండ్లసందులలోనికి చొచ్చుకొనిపోయి పరిశుభ్రము చేయు ద్రవ్యములు కల్గియున్న—కోల్‌గేట్సు క్రీం నురుగు దుర్వాసనకు, మురికిపండ్లకు, మెత్తని చిగుళ్లకు, పండ్లు పూడిపోవుటకు కారణమగు, క్రిములను, కుళ్లిన ఆహార పదార్థములను, శుభ్రపర్చి పండ్లను శుభ్రపర్చి, చిగుళ్లను ఆరోగ్యముగా నుంచి నోరు సువాసనగ నుండునట్లు జేయును.

టిన్నుమీద గాని ట్యూబుమీద గాని ఉపయోగించు విధములను చదివి, ప్రతిదినము అదేప్రకారముగా మీ పండ్లను తోముకొనుడు.



డబుల్ సైజు అ. 14/
రెగ్యులర్ సైజు అ. 8/-
మీడియం సైజు అ. 4/6

నోటీసు

ది ఆంధ్ర పేపర్ మిల్సు కంపెనీ లిమిటెడ్, రాజమండ్రి.

ఇందు మూలమున తెలియజేయునదేమనగా, పైన పేర్కొన్న కంపెనీ తాలూకు ట్రాన్సు ఫర్ బుక్కులు మెంబర్ల రిజిష్టరు ది 17-3-41 తేదీ లగాయతు ది 31-3-41 తేదీ వరకు రెండు తేదీలు సహా మూసివేయబడును.

(డైరెక్టరుల అనుమతిని)
4, లైర్ రోడ్ కలకత్తా 24-2-1941. } దయరామ్ & సన్సు, మానేజింగు యేజంట్లు.

శ్రీదుర్గాకళామందిరము

బెజవాడ.

9-3-41 ఆదివారం మొదలు

డాక్టు మెంటరీవారి

మహాత్మాగాంధి

(తెలుగులో)

ఇందలి పాటలు శ్రీ నాగయ్య, శ్రీమతి కన్నాంబ, సూర్యకుమారి గార్లచే పాడబడినవి.

కావలెను

సిల్కు, నూలు, పులేన సన్నలపు ఏజంట్లు కావలెను. మరమెలు సరపము. కాంట్రాక్టు ఉచితం. అల్లికవస్తువులుకూడా కాంట్రాక్టులో పంపబడును.

Gleson Knitting Works, Ludhiana.

మహాసూర్యావర్తి
పైత్యరోగాలకు మంచిది
తు॥ 1-కి రు. 5.
ఆర్షరసాయనశాల, ముక్త్యాల.

కావలెను

ఇద్దరు ట్రావలింగు ఏజంట్లు కావలెను: తెనుగు - తురకము - బాగా మాట్లాడగలిగిన చాలును. తగునైన జీతము - దినవారి బత్తా యివ్వబడును. క్యాష్ సెక్యూరిటీ రు. 100/- అవసరము. అప్లికేషన్లు కందుకూరి లక్ష్మణస్వామి, డిస్ట్రిబ్యూటర్: జేమ్సు టార్ ఫ్యూమరీ కంపెనీ, ద్రోణాచలం (కర్నూలు డిస్ట్రిక్టు) గారికి పంపవలెను.

అమ్మకానికి పుస్తకములు

శతకమంజరి ప్రాచీన తెలుగు శతకములు వెల రూ. 1-0-0. భక్తిసంపుటము. ప్రాచీనశతకముల క్రోడీకరణము.

పవపురాణము పాలకురికి సోమనాథ కవి రచించిన ద్విపదకావ్యము. వేటూరి ప్రభాకరశాస్త్రిగారు రచించిన చక్కని, విపులమయిన టీకతో సహితము. వెల 2-8-0.

అలియరామభూపాలుడు టి. శివశంకరముగారు రచించినది విజయనగరపు రాజగు అలియరామరాయల సమగ్ర జీవితచరిత్ర. త్రివర్ణ, ద్వివర్ణ, ఏకవర్ణ, చిత్రములతో సర్వాంగసుందరముగా ప్రకటితమైన చరిత్ర గ్రంథము. వెల 1-0-0.

ఆంధ్రగ్రంథమాల
7, తంబుచెట్టివీధి, మద్రాసు.

విటల్స్ ఒరియంటల్ బామ్

అన్ని విధములయిన నొప్పులను బాధలను పోగొట్టును.

Kirloskar

కిర్లోస్కర్ పంపులు యింజనులు

బెంగుళూరులోని క్రొత్త మైర్ క్రాఫ్టు కంపెనీలో అమర్చబడినవి.

సంవత్సరములకొలది కిర్లాస్కర్సు ఇండియాలో అంతటను, అన్నిరకములైన పంపులను, ఖాతాదార్లకు తృప్తికరముగా తయారుచేసి సరఫరా చేయుచున్నారు.

అమర్చుట సులభము
నడుపుటకు
ఖర్చు తక్కువ
యెక్కువకాలము
పనిచేయుటకు మనును



ఇంకా వివరములకు వ్రాయుడు:—

KIRLOSKAR BROS., LTD. KIRLOSKARVADI.

స్టాకిస్టులు:—మెస్సర్సు ప్యారీ అండ్ కంపెనీ లిమిటెడ్, మద్రాసు. మెస్సర్సు అల్ఫ ఇంజినీరింగ్ కంపెనీ, బెజవాడ. మెస్సర్సు కిర్లాస్కర్ బ్రదర్సు లిమిటెడ్, బ్రాంచీ, బెంగుళూరు. మెస్సర్సు రెడ్డి అండ్ కంపెనీ, తాడేపల్లి. మెస్సర్సు వెంగన్న చెట్టి అండ్ బ్రదర్స్, పోస్టేట.

తిరుచినాపల్లి జెయిలు

'నా అనుభవాలు'

[వెలుపోలు సీతారామయ్య]

నేనీజైల్లోనుండి యీనెల 8వ తారీఖున విడుదల అయివచ్చా. ఏడు సరు మాజీ మంత్రులూ, మాజీ పార్లమెంటరీ శిక్షకులూ అందరూ (శ్రీ మార్కాయిరుగారు మాత్రం చికిత్సార్థం మద్రాసు జనరల్ హాస్పత్రికి వెళ్లారు) పదహారుగురు జిల్లాబోర్డు అధ్యక్షులూ. యం. యల్. యే. లూ, యం. యల్ సీ. లూ, తా దా పు మన రాష్ట్రంలోని నాయకోత్తములంతా ఇక్కడే వున్నారు. నాబోటివాళ్లు చాలా తక్కువ. వీ స్వల్పంగానో తప్ప అందరూ తమ పూర్వాధికారవాసనలను పరిత్యజించారు. కాబట్టి పెద్దానాన్నా తారతమ్యంలేకుండాఅందరూ కలసిమెలసి కాలం గడిపేవాళ్లం.

వంటచేసేవారు - వడ్డించేవారు

శ్రీ వెంకట్రామయ్యరుగారు బి. ఏ. బి ఎల్., శ్రీనివాసరావుగార్లు వంతుల ప్రకారం వంటపని నెరవేర్చేవారు. ఒకరి కంటె వాళ్కారు హెచ్చు రుచులు చూపించాలని పుబలాట పడటంవల్ల మా రొట్టెముక్క చేతిలో పడేది. వీరికి డాక్టరు రాజన్ గారు కల్లూరి సుబ్బారావుగారు ప్రభృతులు సాహాయకులుగా వుండేవారు. పండగ పబ్బాలకే కాకుండా కుమారుని పెండ్లిరోజనీ, జన్మదినోత్సవమనీ అప్పుడప్పుడూ విందులు జరుగుతూవుండేవి. శ్రీ నాచయప్ప గౌండరుగారు (నీలం జిల్లాబోర్డు అధ్యక్షులు) మా మార్కెటింగు ఆఫీసరు. ఎవరికేయే వస్తువులు కావాలో భోగట్టాచేయడం, అవి తెప్పించడం, పంచడం, యీ బాధ్యత అంతా నెత్తిన వేసుకొన్నాడు. మద్రాసు మాజీ డిప్యూటీ మేయరు శ్రీ ఆదికేశవులు నాయకరుగారు మా పోష్టుమాష్టరుజనరల్. ఎవరు వుత్తరం వ్రాసుకోవాలన్నా లెటరుపేపర్లు అందించడం, ఎవరికివచ్చినవుత్తరాలు వారికి చేర్చడం సక్రమంగా నెరవేర్చేవారు. వ్రాసిన లెటర్లు హెచ్చు చేరకపోవటం, వచ్చిన లెటర్లు హెచ్చు చూపకపోవడం వగైరా ఆఫీసులో జరిగేపనికి పాపం నాయకరుగా శేమిచేస్తారు చెప్పండి! ఉదయం 11 గంటలకు సాయంత్రం 6 గంటలకూ పరికరాలతో వడ్డనదార్లు హాజరు. సర్వరాజ పంహారానికిముందు జబ్బుపడేదాకా శ్రీ బాపినీడుగారు ముఖ్యపాత్రధరించి లోటుపాట్లేమీ లేకుండా వడ్డనపూర్తిచేయించేవారు. శ్రీ రాఘవమీనన్, వెంకటగిరి, అవినాశలింగం, రామచంద్రారెడ్డి, వరదాచారి, రామమూర్తి ప్రభృతులు ఉపపాత్రధారులు. ఉదయం మొదలు రాత్రి 10 గంటలదాకా అందరూ పోరకంగా కార్యనిమగ్నులయ్యేవుంటారు

రాజాజి

శ్రీరాజాజి ఇంగ్లీషుపాఠాలు చెప్పడం, పురాణపఠనం, ఉపనిషత్పారాయణం, శాంతంలాదిసంస్కృతనాటకములు చదివించుకొని వినడం; కొంచెం సమయం దొరికితే రాట్నంచే పట్టడం ఇవీ వీరి ప్రవృత్తులు పగలు 15 నిమిషాలు విశ్రాంతి పుచ్చుకుంటారేమో, అంతే!

మన ప్రకాశం

ఇక మన ప్రకాశం పంతులుగారు, పురాణశ్రవణంచేస్తూ రాట్నంమీద హెచ్చు కాలం వినియోగిస్తారు. వీరిచ్చే ఎలక్ట్రిక్ ట్రీట్ మెంటు చాత చాలామందికి సుగుణం కన్పించింది. ప్రతినిత్యం సాయంకాలము రెండు మైళ్లకు తగ్గకుండా ధాటీగా నడుస్తారు. వీరితో రెండుచుట్లు జైలుఆవరణలో తిరిగాడో, లేడో, యువకుడు శ్రీ కొండరామిరెడ్డిగారు (నెల్లూరు జిలాబోరు అధ్యక్షులు) అబ్బాకఠినశిక్ష ఫలం ఇవ్వాళ అనుభవించానురాబాబూ, అన్నారు. వరదాచారి, అనంతయనం ప్రభృతులు రాత్రుళ్లు నిత్యమూ పురాణకాలక్షేపం చేస్తుంటారు. కొంతమంది చీట్లపేకలాడినా అంతా ఇంగ్లీషు, హిందీ, ఉరుదు, అరవం అభ్యసించేవాళ్లు హెచ్చు అదేమిచిత్రమో ఆంధ్రం సంగతి అనుకొనేవాడేలేడు. కాని మొత్తంమీద భారత సంపుటాలుమాత్రం చాలామంది హస్తాలు అలంకరించేవి.

ముస్లిం సోదరులు

శ్రీ అబ్దుల్ ఖాదర్ (మధురజిల్లాబోర్డు అధ్యక్షులు) దర్యాఖాన్ గార్లు వగైరా 5 గురు మహమ్మదీయ సోదరులున్నారికడ. వారు నిత్యం 5 మార్లు నమాజుచేయడం, ఖురాను పారాయణచేయడం, ఉర్దూ అభ్యసించడంవగైరా మత విషయిక పరిశ్రమచక్కగా చేస్తున్నారు. శ్రీ నాకెముత్తుపిళ్లైగారి (తంజావూరు జిల్లాబోర్డు అధ్యక్షులు) ధర్మాన రెండు మాసాలనుంచీ రేడియో సంగీత కాలక్షేపంచేస్తూ వున్నాము. మొన్నమొన్ననే శ్రీ దొరస్వామి నాడార్ గారు మరొక రేడియో సెట్టు తెప్పించారు. ఇది వచ్చిన తరువాత తెలుగుపాటలూ, తెలుగుమాటలూ జాస్తిగావిని ఆనందిస్తున్నాము, ఫిబ్రవరి 25 తేదీనుంచీ లాకప్ చేయడంమానేశారు. అందుచేత తెల్లవారుఝామున కొంచెంచలి వేసినా కొంతమంది హాయిగా ఆరు బయట పడుకుంటున్నారు.

నీటికరువు

దానికి తగిన కష్టాలుకూడా కొంచెంవినండి. ఇద్దఱ నీటి యిబ్బంది చాలా హెచ్చుగా వుంది. యెంగిలి పళ్లెములు తరిగు భ్రంచేసుకోడానికి కూడా అనేకసార్లు నీరు లేక యిబ్బంది పడేవాళ్లం. ఇక స్నానపానీయాల విషయం ఎట్లా వుంటోందో వూహించండి. నీటికరువును గురించి జైలు ఆఫీసర్లకు ఎన్నిసార్లువిన్నవించుకొన్నా వీర్పాట్లుచేస్తున్నామంటారేగాని ఫలితం శూన్యం. తగినంతనీటి వసతి నిజంగా చేయకపోతే జాతీ పోనీ పిరినిచ్చటినుండి ఇంకోచోటికి ట్రాన్సఫరు చేయకూడదూ! ఇప్పుడే ఎండలు హెచ్చుగావున్నాయి. మా సంటూరువాళ్లనే ఎండ హడలగొట్టుతున్నదంటే ఇతరులసంగతి చెప్పాలా! ఎండాకాలంలో చాలినన్నినీళ్లు లేకపోతే ఎంత యిబ్బందిపడాలో వూహించండి. కర్మంచాలక జైల్లో జబ్బుచేసిందంటే నరకబాధ అనుభవించాలిసిందే. ఎవరికైనా కొంచెంవేడి చేసిందనగానే మా డాక్టరు రంగయ్యగారు ధర్మామీటరుతో హాజరు. అది పదిమందికీ వెల్లడయ్యేటట్టుంటే డాక్టర్ రాజన్ గారూ, రాజాజీ, (డిగ్రీలుపొందిన డాక్టరు కాకపోయినా) పరామర్శ చేయడానికి బయలుదేరేవారు. మరేమిచేయగలరు చెప్పండి అంతకుమించి.

శ్రీ మాడభూషివారి అనారోగ్యం

శ్రీ మాడభూషి వెంకటాచార్యులుగారు ఎం. ఏ. (గుంటూరు) పాపం దీర్ఘవ్యాధితో బహునీరసంగావున్నా ఆయన్ని దయాదృష్టితో చూచే నాథుడేడీ! ఆయనమొర నాలకించే దెవరు! ఇకనైనా వారిని బళ్లారి శానిటోరియంకు పంపితే బాగుపడాలిసిందేగాని, ఆచార్యులు ఇంకా ఇచ్చటేఉంటే ఇప్పటికే శల్యాకారంబాల్చినాయనగతేమిటో ఆలోచించండి. వీరేకాదు వివిధరకాల రోగాలతో దారిగానక తల్లడిల్లేవారు ఇచట చాలామంది వున్నారు. పైకి వెల్లడించి ఫలిత మేమిటని బాధను తనలోతానే యిముడ్చుకొని ఇతరుల కెరుకపడనీయని ధీరులు అనేకమంది.

* * *

కడపజిల్లా రాజకీయ నాయకులు

తిరుచునాపల్లి జైలులో సౌఖ్యముగా నున్నారు

తిరుచునాపల్లి, మార్చి 8:—

కడప జిల్లాబోర్డు మెంబరు బి. రంగారెడ్డిగారిట్లు వ్రాయుచున్నారు:—

ఈ దినము శ్రీమతి కే. రామసుబ్బమ్మగారును, శ్రీ యస్. రంగారెడ్డిగారి సతీమణియు, నేనును జైలులోనున్న కడప జిల్లా నాయకులను సందర్శించి మాట్లాడితిమి. నాయకులుత్సాహముగా కనబడిరి. అన్నపానీయాదిసౌకర్యములు చక్కగా నేయున్నవని చెప్పిరి. శ్రీ కోటిరెడ్డి, రామసుబ్బారెడ్డిగార్లు మీసములను తీసివేయించినందున కొంచెము చిక్కినట్లు కనబడుచుండిరి. శ్రీ సర్దా నాగయ్యగారి మధ్య కసరత్తుచేయుచుండుటమని చెప్పిరి. శ్రీ కోటిరెడ్డిగారు తూకములో రెండు పౌనులు తగ్గినారట. రాజకీయఖైదీలను సందర్శించుట కేర్పరచిన గడవుచాలా తక్కువగుట వలన యింటి విషయములను గురించి కూడా మాట్లాడుకొనుటకు పూర్తిగావీలుపడకున్నది. జైలుఅధికారు లీవిషయమును గమనింపగోరుచున్నాను.

శ్రీ శ్రీ భమిడిపాటి సుబ్బారావు స్మారకపు పోటీ ఆటలు

(*)

నరసాపురం జయప్రదముగా సాగింపబడుట

నరసాపురం, మార్చి 10:—

ఈ పోటీ ఆటలు నరసాపురంలో ప్రారంభింపబడినది. యిది రెండవ సంవత్సరము. ఈ ఆటలలో, 'ఫుట్ బాల్' 'బాడ్ మింటన్', కారమ్సులలో పోటీ జరిగినది. ప్రారంభము ఈనెల మూడవ తేదీని జరిగినది. నిన్న సాయంత్రములో ఆఖరుఅయినవి. ఫుట్ బాల్ లో రోలింగుకప్పును గెలిచినది భీమవరములోని ఘాజీముస్తాఫాకామెల్ పాషా టీం వారు. రన్నర్స్ ఆఫ్ ఏలూరులోని అతెలిటిక్ అసోసియేషనువారు. బాడ్ మింటన్ అయిదురుగురులో గెలుపొందినది సి. పి. బి. మెమోరియల్ టీమువారు, తణుకు. వీరు రోలింగుకప్పును గెలిచిరి. బాడ్ మింటన్ డబుల్సులో నరసాపురములోని గోపాలకృష్ణటీమువారు. వీరును రోలింగుకప్పును గెలిచిరి. కారమ్సులో గెలుపొందినది డబుల్సులోను సింగిల్సులోను గూడా బెజవాడలోని ఆర్యాక్లబ్బువారు. వీరు రెండు రోలింగుకప్పులను గెలిచిరి. ఈ రోలింగుకప్పులుగాక బాగా అన్నిటిలోను ఆడినవారికి రన్నర్సు అప్పు వారికి వేరే బహుమానము లివ్వబడెను. బహుమానము లన్నింటిని నిన్న సాయంత్రము సభజేసి యీ ఆటల యజమానులైన శ్రీ తాయి సత్యనారాయణ ఎల్. ఎమ్. అండ్ ఎస్. కళా సత్యనారాయణ బి. ఏ. బి. ఎల్. గార్లు శ్రీ రాజా కలిదిండి లక్ష్మీనరసింహరాజు బహద్దరు, మొగల్తుర్రు రాజాగారి చేతి యిప్పించిరి. తేటుభమిడిపాటి సుబ్బారావుగారు టెయిలరింగ్ పాఠశాలలో సైన్సు టీచరుగాను సుప్రసిద్ధి జెంది అకాలమృత్యువు వాతబడిరి. వీరి జ్ఞాపకార్థము వీరి శిష్యులు, స్నేహితులు మొదలగువారు యీ పోటీ ఆటలనుజెట్టి సాగించుచున్నారు. (స్వ. వి.)

నెయ్యి

సేవాగ్రామంలో పరిశోధనలు

వెన్ననుండి ఎక్కువనెయ్యి పొందుటకు వీలగును

మార్గా, మార్చి 6:—

సేవాగ్రామములో గోశాలగలదు. యిదిగాంధీజీ యాశ్రమముతోనే స్థాపింపబడెను. గోశాల స్థాపనకు మూడు కారణములు గలవు. ఒకటి ఆశ్రమవాసులకు పాలు వెన్నను సప్లయి చేయుట, రెండవది పాలఖర్చునుండి వెన్న చేయుటలో నూతన పరిశోధనలు చేయుట, మూడు సేవాగ్రామగ్రామములోనివ్యవసాయదార్లకు ఉప (subsidiary occupation) వృత్తులను నేర్పుట.

గోశాల

పశుపోషణవిషయములలో పరిశోధనలు చేయుటకును, మార్గదర్శకముగా యుండుటకును గోశాలను స్థాపించిరి. ఇది ఆశ్రమము ప్రక్కనే గలదు. ఇదివరలో యిచ్చటపాల పరిశ్రమలో విద్యార్థులకు శ్రేయినింగనిచ్చెడివారు. యీమధ్య గోశాల అగ్రభాగులగు పార్థారుశాస్త్రిగారును, నందలపల్లి రాజలింగంగారును, వెన్నలోనుండి నెయ్యిని కులభ్యముగా తయారుచేయుటగూర్చి పరిశోధనలుచేసి కొన్ని సులభమార్గములను గనిపెట్టిరి.

పరిశోధన వర్గములు

వెన్నను ఒకగిన్నెలో మరగపెట్టి, సలసలకాగుచున్నప్పుడు దింపివేయవలెను. అనగా 60 డిగ్రీల వరకు కాగపెట్టి, రాత్రి అంతయు అట్లే ఆ పాత్ర పట్టిపోట యుంచవలయును. ఆ పాత్రకు అడుగున యిదివరకే చిల్లిపొడిచి, ఒక పుల్ల కప్పియుంచవలెను. ఉదయమున కన్నము కప్పిన, పుల్లను లాగివేసిన, నీరు మొదలగు మలినపదార్థము బైటకు చిల్లిగుండా వచ్చును. తరువాత నేతిని యింకో పాత్రలోవేసి, మరియొకసారి కాచిన తుత్రమగు నెయ్యి తయారగును.

వివరములు సూచించు పట్టీ

మామూలు పద్ధతికియగు ఖర్చు:—పైపుకు ఖర్చగు కిరసనాయిలు 7 తులములు. 3 పౌన్ల వెన్నకువచ్చు నెయ్యి 2 పౌన్ల 10 తులములు. కావలసిన కాలపరిమితి 40 నిమిషములు, సేవాగ్రాము నూతనపద్ధతికియగు ఖర్చు 4 తులములు. 2 పౌన్ల 20 తులములు. 29."

దీనినిబట్టి గ్రహింపవలసిన విషయములు కొన్నిగలవు. వాటిలో ముఖ్యమైనది కిరసనూనె. యీనూతన పద్ధతికి 4 తులములు అనగా. సగము మాత్రమే ఖర్చగును. పాత పద్ధతి ప్రకారము నూటికి 75 వంతుల నెయ్యి మాత్రం వచ్చును. నూతన పరిశోధనల ప్రకారము నూటికి 83 పాళ్ల నెయ్యి వచ్చుచున్నది. కాలపరిమితిని పట్టి చూచినను నూతన పద్ధతి ప్రకారము 29 నిమిషములలో పనంతయు పూర్తియగును. యీ పరిశోధనలవలన గ్రామస్థులకు చాల లాభము గలుగును. నేతిని వెన్ననుండి చవుకగా తీయుటకు అవకాశములు గలవు. యీ పరిశ్రమ గూర్చియు, పరిశోధనలను గూర్చియు త్వరలో వార్తాపత్రికలలో ప్రచురించెదరని దెలియుచున్నది. దీనికి ముఖ్యకారకులు వై. యం. పాల్గొనుకారును, వారి అసిస్టెంటు శ్రీమం. రాజలింగంగార్లును అయియున్నారు శ్రీరాజలింగంగారు నైజాము ఆంధ్రులు. నైజాము కళాశాలలో జి. యస్. సి. వరకు చదివి, మగవ్వాడి గ్రామోద్యోగసంఘములో గ్రామ పరిశ్రమలలో తరిఫీదుపొంది యిపుడు సేవాగ్రామములోని గోశాలలో పనిచేయుచున్నారు. ఈవివరములన్నియు మహాత్మునకు తెలుపబడినవి.

మహానంది క్షేత్ర వైశ్య అన్నసత్రము- నంద్యాల

పై అన్నసత్రము కార్యనిర్వాహక సభ్యులగు శ్రీ రాజా పెద్దసుబ్బరాయుడుగారు యిట్లు వ్రాయుచున్నారు.

ఈ సంవత్సరము మహానంది వైశ్య అన్నసత్రమునకు చందాలవల్ల వసూలు రు 532-0-0

1940 వ సం॥ నిలువ చిలుకు రు 225-9-0

మొత్తం రు 757-9-0

యీ సంవత్సరము అన్నసత్రము

కర్చులు. రు 524-2-4

నిలువ చిలుకు రు 233-6-8

(స్వ. వి.)

పరమేశ్వరమంగలం హత్యల కేసు

హంతకుడు పట్టుబడుట

తిరుత్తని, మార్చి 10:—

గత మాసమున పుత్తూరు సమీపస్థమగు పరమేశ్వరమంగలం గ్రామమునం దొకనాటి రాత్రి కలహకారణమున ముగ్గురు మనుష్యులను హత్యగావించియు, మరికొందరిని కత్తిపోటులతో గాయమొనర్చియు పరారియై పోయియుండిన గొల్లగిత్తవాడనే అబ్బుతుండడిగ వ్యవహారమును గూర్చియు, గాయములు తగిలియుండిన గ్రామ మునసబు శ్రీ ఇనుగుర్తి మునుస్వామి నాయుడుగారు గూడ యిటీవల మరణించుటను గూర్చియు, యీ పత్రికాపాఠకులకు తెలియును.

హంతకుడగు గొల్లగిత్తవాడు గత నాలుగు రోజులనాడు నారాయణవరం సమీపస్థమగు వెంకటకృష్ణపాళెములో ఆ గ్రామ మునసబుగారగు శ్రీ పి. మునుస్వామిరెడ్డిగారి వలన పట్టుబడి పోలీసుల కప్పగింపబడి పుత్తూరు సబ్ జైలునం దుంచబడినట్లును, పోలీసులీ కేసునుగూర్చి యింకను దర్యాప్తు గావించుచుండునట్లును తెలియుచున్నది. (స్వ. వి.)

కలకత్తా మెయిలు వేళలు

వ్రజా సౌకర్యమునకు అనుకూలంగా మార్చాలి

ప్రయాణీకుల సంఘాధ్యక్షుని ప్రకటన

రాజమండ్రి, మార్చి 8:—

శ్రీ భావరాజు వెంకటకృష్ణరావుగారు, రైల్వే ప్రయాణీకుల సంఘాధ్యక్షులు యిట్లు వ్రాయుచున్నారు:—

కలకత్తా మెయిలు ఏప్రిలు 1 వ తేదీనుండి మదరాసులో రాత్రి 8-20 గం. బయలుదేరుతుందను వార్త మాకు కొంత ఆందోళన కలిగించినది. ఎం. ఎస్. ఎం. రైల్వే సలహా సంఘంవారు, తెలుగుజిల్లాలవారి అవసరాలనేమి తెలియక, మదరాసులో కూర్చొని, ఉత్తర జిల్లాల ప్రయాణీకుల సౌకర్యములను అరయక రైలువేళలను మార్చుచుందురు. కలకత్తామెయిలు విశాఖపట్నము 12-30 గం, చేరునట్లు ఏర్పాటుచేసినచో చాల సదుపాయంగా నుండును. కాని అట్లుచేయరు. మెయిలు, యింకా యెక్కువవడిగా పోయేటట్లులేదా కొన్ని చిన్నస్టేషనులలో నిలువకుండా చేసో ఆప్రకారము మార్చిన భాగముండును.

పూరిప్యాసింజరు క్రొత్తమైళ్లుల ప్రకారం కలకత్తా మెయిలుకన్నా కొంచెముందుగనో బయలుదేరును అట్టిచో మెయిలు గూడూరులో పలమధ్య రెండు చోట్ల నిలువడం మాని, ఒక్కచోట నే నిలిచేటట్లు చేయవచ్చు. అంతేకాక పూరీ ప్యాసింజరు చాల మెల్లగ నడచును ఇకముందు వానిని ఫాస్టు ప్యాసింజరువలె వడిగ నడిపించి, బెజవాడకు 1 గంట ముందుగాను, విశాఖపట్నంకి 1½ గం ముందుగను వచ్చునట్లు చేసిన చాల సదుపాయంగానుండును.

ఎం. ఎస్. ఎం. కంపెనీవారి ఆదాయం ప్రయాణీకులవలన హెచ్చుచున్నను, వారి సౌకర్యముల గూర్చి ఎంత చెప్పినను అధికారులు వినరు. 10 అప్ ప్యాసింజరు గూడూరుతో నిలిపివేయకుండ మదరాసు వరకు నడిపించాలని కోరియుంటిమి. కాని వారు వినకున్నారు.

రాయలసీమ మహానభ

ఝామనివేదికపై విమర్శ

(స్వకీయవిలేఖరి)

బళ్లారి, మార్చి 11:—

రాయలసీమ మహానభ స్థాయిసంఘం (బళ్లారిశాఖ)వారు నిన్న సమావేశమయి శ్రీ॥ శ్రీ॥ ఎస్. ఆంజనేయులుగారి మరణమునకు విచారం తెల్పుచు తీర్మానించిన విమ్మట యీ దిగువరీతి తీర్మానించిరి.

1. దత్తమండలాల కాలేజీ పేరు రాయలసీమ కాలేజియని మార్చవలెననియు, ఆంధ్ర విశ్వవిద్యాలయంలో చేరరాదనియు కోరుచు కార్యదర్శి గావించిన ప్రకటన బలపరుచడమయినది.

(2) కరవు నివారణ కార్యముల గూర్చి మదరాసు ప్రభుత్వంవారు ప్రకటించిన విచారణసంఘ నివేదికలోని మొదటిభాగం అసంతృప్తికరంగానుంది.

ఈ నివేదికను సంఘంవారు దాఖలుచేసి రెండేండ్లయినా, యిందలి శిఫార్సులన్ని ప్రభుత్వంవారు ఆలోచిస్తున్నారన్నారే గాని, ఏ స్కీము యెంతవరకు పనిచేసిరో చెప్పటలేదు.

తుంగభద్రప్రాజెక్టుగూర్చిన ప్రకటన చాల ఆశాభంగంగానుంది ప్రభుత్వంవారు కరవునివారణకు దీని ఆవశ్యకతనుపూర్తిగ గుర్తించినట్లులేదు. మదరాసు హైదరాబాదు ప్రభుత్వముల మధ్యరాయబారము లెంతవరకు జరిగినవో ప్రభుత్వంవారు చెప్పటలేదు.

ఈసమయంలో పెద్దఖర్చుగల కార్యములు తలపెట్టుటకు గల కష్టాలను గుర్తించుచుగూడ, విచారణసంఘం శిఫార్సులుఅమలు జరుపు విషయమున ప్రభుత్వంవారు యింకను స్పష్టంగా తెలుపవలసి యుండెనని మహాసభవారు దలంచుచున్నారు.

3. ఫామినుకోడు సవరణ గూర్చిన శిఫార్సులను ప్రభుత్వంవారు ఆమోదించినందుకు సంతసించుచు, టెస్టువర్కును తీసివేయడం, నేతవారికి సహాయం, మజ్జిగకు కట్టెలకు గ్రాంటు ఎక్కువచేయుటను గూర్చిన శిఫార్సులుగూడ అంగీకరించవలసి యున్నది.

ఆంధ్రదేశంలో సభలు

శ్రీ రాయలసీమ గ్రామోద్యోగులసంఘ మహాజన సభ

పెనుకొండలో 16 వ తేది జరుగును

ప్రభుత్వపు టుత్తరువులనుబట్టి సంఘపు బైలాలను సవరించుటకు గ్రామోద్యోగుల చట్టపు సవరణబిల్లుపై ఆక్షేపణ తెలుపుటకు పై సమావేశము పెనుకొండలో ఈనెల 16 వ తేదిన సంఘపు కార్యాలయములో జరుగునని కార్యదర్శి ప్రకటించుచున్నారు

* * *

కృష్ణాజిల్లా మహిళాసంఘం

కృష్ణాజిల్లా మహిళాసంఘ కార్యనిర్వాహకసభ్యుల సమావేశం మార్చి 15 వ తేదీ శనివారం పగలు 12 గంటలకు గన్నవరం తాలూకా నందమూరు గ్రామంలో జరుగును.

* * *

తూర్పుగోదావరిజిల్లా కాంగ్రెసు సంఘము

శ్రీ మల్లిపూడి పల్లంరాజుగారు, కాకినాడ గారవాసమున నున్నందున ఖాళీ అయిన తూర్పుగోదావరిజిల్లాబోర్డు అధ్యక్షస్థానమునకు ది 20-3-41 తేదీని తిరిగి యెన్నిక జరుగనై యున్నది. అధ్యక్షస్థానమునకు కాంగ్రెసుపార్టీ తరపున అభ్యర్థిని నిర్ణయించుటకు 13-3-1941 తేదీ మధ్యాహ్నము 1 గంటకు జిల్లాబోర్డు కాంగ్రెసుపార్టీ సమావేశము కాకినాడ రామారావుపేటలో జిల్లాబోర్డుసత్రమునందు జరుగును అని తూర్పుగోదావరిజిల్లా కాంగ్రెసుసంఘపు అధ్యక్షులు ప్రకటించుచున్నారు.

* * *

పెనుకొండ బోర్డువారశాల

పెనుకొండబోర్డు ఉన్నతపాఠశాల వార్షికోత్సవము 16-3-41 తేదిన పాఠశాల భవనమున జరుపబడును.

* * *

కర్నూలు ఉన్నతపాఠశాల వార్షికోత్సవము

కర్నూలు పురపాలకసంఘ ఉన్నతపాఠశాలా వార్షికోత్సవదినము ఈనెల 16 వ తేదీ ఆదివారము 5-30 గంటలకు జరుపబడును. మునిసిపల్ కమిషనరునైన శ్రీయుతనైనా. గురురెడ్డిగారు బి. ఏ. బి. ఎల్., అధ్యక్షతవహింతురు. మునిసిపల్ చేర్మెను శ్రీయుత రావుసాహెబు జూటూరు రామయ్యశ్రేష్ఠిగారు బాలురకు బహుమానములను బంచుదురు.

* * *

కృష్ణాజిల్లా హిందీ ప్రచారక సమావేశము

పై సమావేశము ఈనెల 16-వ తేదీన దక్షిణ భారత హిందీ ప్రచారసభ ప్రధాన కార్యదర్శి అగు శ్రీ పోటూరు సత్యనారాయణగారి అధ్యక్షత క్రింద ఎలమంచిలో జరుగుతుంది. ప్రారంభకులుగా శ్రీ ఎల్నేని సుబ్రహ్మణ్యము గారుండురు.

* * *

గుంటూరు మండల గ్రంథాలయ సంఘము

ఈసంఘ పాలకవర్గసమావేశము గుంటూరు అగ్రహారములోని సాహితీసమితియందు 15--3-41 తేదీ శనివారము సాయంకాలము 4 గంటలకు, ఈ సంఘ ఉపాధ్యక్షులగు శ్రీ ఉప్పుటూరి వెంకట పున్నయ్య ఎం. ఎల్. సి. గారి యాజమాన్యమున జరుగును.

* * *

కవి పండితోపాధ్యాయ సమ్మానము

పండిత కవి ప్రకాండులును ఉపాధ్యాయవతంసులును అగు బ్రహ్మశ్రీ దుర్భా సుబ్రహ్మణ్య శర్మగారిని సమ్మానించుటకు (16-3-1941) నెల్లూరు పురమందిరమున ఉదయమునను సాయంకాలమునను కృతి సమర్పణ మహోత్సవాది సారస్వత సభలు జరుగనున్నవి. సభల కధ్యక్షతవహించుటకు పచ్చయప్ప కళాశాల ప్రిన్సిపాల్ రావు బహదూర్ శ్రీ దిట్టకవి సుబ్రహ్మణ్యశర్మయం. ఏ. గారును, శర్మగారి చిత్రపటము నావిష్కరించుటకు శ్రీయుతులు బెజవాడ రామచంద్రారెడ్డి బి. ఎ; సి. బి. యి. గారును దయతో నంగీకరించియున్నారు.

చిగుళ్లు రక్తం కారునా? . . .

పయోరియా వల్ల పళ్లు పోగొట్టుకోనకండి

ఫర్హాన్సు వాటిని కాపాడగలదు!

చిగుళ్లు బలహీనముగా వుంటే పయోరియా శీఘ్రంగా వస్తుంది. ఆభయంకరమైన వ్యాధివల్ల గట్టిపళ్లుకూడా ఊడిపోతాయి. చిగుళ్లవెంట రక్తం కనుపించగనే శ్రద్ధ వహించండి. ఫర్హాన్సుతో వాటిని రోజూ తోమండి.

డా॥ ఆర్. జె. ఫర్హాన్ గారి ప్రత్యేక పయోరియా నివారిణిగల యీ ఫర్హాన్సు టూత్ పేస్టు మీ చిగుళ్లను గట్టిపరచి పయోరియా అంటకుండ కాపాడుచుండును. సకాలంలో వాడినట్లయిన ఫర్హాన్సు పయోరియా రాకుండా చేస్తుంది.

మీ దంతవైద్యుని సలహా వినండి. ఫర్హాన్సు వాడుట నేడే ప్రారంభించండి. అందమైన ప్రకాశమానములైన పండ్లను, బలిష్ఠములైన చిగుళ్లను పొందగలరు.

40 F-10

ఫర్హాన్సులో పయోరియా రానివ్వకుండ ప్రత్యేక ఔషధం చేరివున్నది.



"BRUSH YOUR TEETH NOW WITH FORHAN'S" R.J. Forhan D.D.S

ఆంధ్రదేశ వార్తలు

మదనపల్లి

మార్చి, 10 —

మదనపల్లి బోర్డు హైస్కూలు వార్షికోత్సవము, వెల్లూరు మహంతు హైస్కూల్ హెడ్మాష్టరగు శ్రీ యం. యస్. కోటీశ్వరన్ గారి అధ్యక్షతను జరుపబడెను. శ్రీ జయరామపిళ్లైగారు వార్షిక నివేదికను చదివి వినిపించిరి.

డాక్టరు కజిన్సుగారికి మదనపల్లి కళాశాల హైస్కూలుల తరఫున, టౌనుటాలులో సమావేశమైన విద్యార్థినీ విద్యార్థుల సభలో ప్రిన్సిపాలు సి. యస్. శ్రీనివాసాచార్ గారు పీడోక్లు సమ్మానము చేశారు.

అడయారు కళాక్షేత్రమునకు ఈ దినకళా దర్శకుడైన శ్రీ ఎలిక్స్ ఎల్మ్హర్స్ట్ గారు నేడు కళాశాలలో నుపన్యసించిరి.

నరసాపురము

మార్చి 10:—

మొన్న రాత్రి నరసాపురము వితంతు శరణాలయములో హిందూ స్త్రీ పునర్వివాహ సహాయక సంఘ యాజమాన్యమున నరసాపురం కాపురస్థులగు శ్రీ తాటంకి సూర్యనారాయణగారి ద్వితీయ పుత్రికయగు శ్రీమతి కృష్ణవేణికిన్ని తణుకు కాపురస్థులగు శ్రీయుత దిగవల్లి సూర్యనారాయణగారికిన్ని వివాహము జరిగి యుండెను. వరుడు వివాహానంతరము సంఘమునకు రూ 5 లు కానుకగా నిచ్చెను. (స్వ. వి.)

బందరు

మార్చి 10:—బెజవాడ వాస్తవ్యులు శ్రీ గోపు రామచంద్రరావుగారికి "రావు సాహెబ్" బిరుదును, ఇన్కంటాక్సు అసిస్టెంటు కమీషనరుగారైన జనాబ్ అబ్దుస్ సలాము సయ్యాదు సాహెబుగారికి "ఖాన్ బహద్దూర్" బిరుదును ఒసగుటకు కృష్ణాకలెక్టరుగారైన రావుబహద్దూర్ పి. జె. పాల్ గారు 8-3-41 తేదీ సాయంత్రం పురమందిరమున దర్బారుజరిపిరి. యీ సందర్భముననే యుద్ధఫండుకు రూ 500/- లు అంతకుపైగా విరాళముల నిచ్చినవారికి సర్టిఫికెటులు నివ్వబడెను.

చల్లపల్లిలోని శ్రీమంతు క్లబ్బువారి ఏకాదశవార్షికోత్సవము నిన్న సాయంకాలము, బెజవాడ యస్. ఆర్. ఆర్. కాలేజి ప్రిన్సిపాల్ గారైన డాక్టరు పి. శ్రీనివాసాచార్ గారి అధ్యక్షతను జరిగెను. వార్షికోత్సవ ప్రారంభమున శ్రీ చల్లపల్లి రాజాగారు క్లబ్బు భవనమునకు విద్యుద్దీపముల ప్రారంభోత్సవము జరిపిరి. అల్పాహారం విందుకూడ జరిగెను.

డాక్టరు మహమ్మద్ అన్వర్ పాషా సాహెబు బహద్దరుగారి జన్మదినోత్సవము నిన్న సాయంకాలము బందరు శ్రీ రామా హైస్కూలు జిల్లింగులో శ్రీయుతులు సి. హెచ్. హనుమంతరావుగారు, బి. రామయ్యగార్ల యాజమాన్యమున జరిగెను. ఈ సభకు శ్రీ కాపవరపు వెంకటేశ్వరరావుగారు అధ్యక్షతవహించిరి. శ్రీయుతులు సి. హెచ్. హనుమంతరావుగారు బి. రామయ్యగారలు అన్వర్ పాషా సాహెబుగారి జీవితమునురించి ఉపన్యసించిరి. ఈ సందర్భమున గొప్ప అల్పాహారవిందు చేయబడెను. (స్వ. వి.)

డాక్టర్లు మలేరియాతో పోరుట

అలసినిర్బలమైన నరము హార్లిక్సు సేవచే పునరుద్ధరింపబడినది.

మనదేశములో ప్రతిసంవత్సరము మలేరియాచే 10 లక్షలకు పైగా మరణించుచున్నారు. తగుమైన ఆహార ముండియుండిన వేలకొలది ప్రజలు రక్షింపబడియుందురు.

జ్వరము దేహమును నీరసముగావేసి జీర్ణశక్తి తగ్గించును, ఆహార మవసరమైనపుడు కడుపు దానిని తీసుకొనజాలదు.

రోగి అతిసులభముగా తీసుకొనదగు ఒక ఆహార మున్నది ఇదియే హార్లిక్సు. అలసటకెందిన దేహమునకు కావలసిన పదార్థములు వీనిలో గలవు. శక్తిక్షీణతకి ఎలాటి హాని కలుగనీయక సులభముగా జీర్ణమై సకలావయవములకు పుష్టి నిచ్చును. మలేరియానుండి విముక్తులైన వేలకొలది జనులు హార్లిక్సును కొనియాడుచున్నారు. 474 B

మదనపల్లి కళాశాల మ్యాగజైన్ రజతోత్సవ సంచిక

మదనపల్లి కళాశాల మ్యాగజైన్ యొక్క రజతోత్సవ సంచిక ప్రొఫెసర్ హెచ్. సుందరరావు ఎం. ఏ. గారి సంపాదకత్వమున సర్వాంగసు

ఆంధ్ర సత్యాగ్రహం

(*)

శ్రీ ఉన్నం రామలింగంగారి అరెస్టు

వీరవల్లిలో పోలీసువారు సత్యాగ్రహిసంచినిలాగుకొనుట

వివిధజిల్లాలలోసత్యాగ్రహివివరాలు

గంజాంజిల్లా

శ్రీ ఉన్నం రామలింగంగారి - అరెస్టు

బరంపురం, మార్చి 11:—

నిన్నటిదినము సాయంకాలము 5 గంటలకు ఆ నగరమునందలి కాంగ్రెసు కార్యాలయమువద్ద వృద్ధులను కాంగ్రెసు నాయకులు శ్రీ ఉన్నం రామలింగంగారు సత్యాగ్రహ మొనర్చిరి. వెంటనే పోలీసువారు వచ్చి అరెస్టుచేసిరి. (స్వ. వి.)

విశాఖపట్నంజిల్లా

శ్రీకాకుళము

శ్రీకాకుళం, మార్చి 11:—

నిన్నటిదినం ఆముదాలవలసకు 6 మైళ్ల దూరమునున్న మళంత అగ్రహారంలో శ్రీ వెంకట సీతారామయ్యభక్తగారు సత్యాగ్రహ మొనర్చిరి. పోలీసువారు అరెస్టు చేసిరి.

7-3-41 తేదీని వాగాంలో ఎరెస్టుఅయిన శ్రీయుత పెనుమర్తి పార్వతీశం శర్మగారికి రెక్కలిలో క్యాంపుచేసియున్న శ్రీకాకుళంస్కూల్సు డిప్యూటీకలెక్టరు శ్రీ సత్యనారాయణ నాయుడుగారు 6 మాసములు కఠిన శిక్షయు జరిమానా చెల్లించనియెడల మరియొకనెల అదనము శిక్ష అనుభవించవలెనని తీర్పు యిచ్చుచు "సి" క్లాసు యిచ్చిరి.

పాలకొండ, మార్చి 11:—

చీపురిపల్లి తాలూకా ఫరీదుపేటలో శ్రీ చౌదరి సత్యనారాయణగారు ఫిబ్రవరి 27 వ తేదిన సత్యాగ్రహ మొనర్చిరి గాని ఆ అరెస్టు కాలేదు వీరు ఈ తాలూకాలో తిరుగుచు ప్రచారము చేయుచున్నారు. (స్వ. వి)

సాలూరు సత్యాగ్రహి అరెస్టు

న్యూసెన్సు ఆర్డర్క్రింద కేసు

సాలూరు, మార్చి 12:—

అఖిలభారత చరఖాసంఘ ఏజంటు మండా అప్పలరాజుగారు సబ్‌కలెక్టరుకు నోటీసిచ్చి ఈనెలపదవ తారీఖున వేయిమంది ప్రజలయెదుట సత్యాగ్రహము గావించిరి. సత్యాగ్రహము జరుగుచుండగా కానిస్టేబిలు వారంటు లేకుండవచ్చి సత్యాగ్రహిని న్యూసెన్సు ఆర్డర్క్రింద అరెస్టుచేసి తాలూకా మేజిస్ట్రేటు కోర్టుకు తీసికొనిపోయి సాయంత్రము 7 గంటలవరకునుంచెను. 12 గంటలకు హెడ్ కానిస్టేబిలు సాలూరు మేజిస్ట్రేటు యెదుట సత్యాగ్రహిపై న్యూసెన్సు కేసు దాఖలు చేసెను. కేసు న్యూసెన్సు ఆర్డర్క్రిందికి వచ్చునను ఋజువు లేకపోవుటచేత వెంటనే మేజిస్ట్రేటు కేసును నిరాకరించెను. తిరిగి మరునాడు సబ్‌ఇన్‌స్పెక్టరు సత్యాగ్రహిపై న్యూసెన్సుకేసు దాఖలుచేయగా నది ఫైలులో దాఖలు చేసుకొనబడెను. న్యాయవాదిని పెట్టుకొందునని ముద్దాయి చెప్పగా కేసు 13 తారీఖుకు వాయిదా వేయబడెను. (ఒ. వి.)

తూర్పు గోదావరిజిల్లా

చింతలూరు, మార్చి 11:—

సత్యాగ్రహులు శ్రీ దాసరి అమ్మన్న, ఉప్పలూరు రామమూర్తి, అయ్యల సోమరాజుగారి కామేశ్వరరావు, బాపట్ల సత్యాగ్రహి పులిపాక సుందరరావు తెనాలిసత్యాగ్రహి ఘూళిపాళ్ల రాజారావుగార్లు రామచంద్రాపురం తాలూకా గ్రామములలో తిరుగుచు ప్రచారము చేయుచున్నారు. (ఒ. వి.)

పశ్చిమగోదావరిజిల్లా

నరసాపురం, మార్చి 12:—

పశ్చిమ గోదావరి జిల్లాలో శ్రీయుతులు తోటేటి వేంరాజు, కొమ్మారెడ్డి ఆంజనేయులుగార్లు కాంగ్రెసు ఏజెంటులుగ నియమింపబడిరి. (స్వ. వి.)

సత్యాగ్రహి సంచిని పోలీసువారు లాక్కొనుట

తాడేపల్లిగూడెము, మార్చి 12:—

తెనాలి తాలూకా బ్రాహ్మణకోడూరు నుండి కంచర్ల వేంకటరత్నంచౌదరిగారు, తణుకు తాలూకా దువ్వనుండి ఆలపాటి సత్యనారాయణగారు, భీమవరము తాలూకా అయిభీమవరంనుండి చింతలపాటి వేంకటరాజుగారు, భీమవరం తాలూకా జువ్వలపాలెం నుండి వేగేశన సత్యనారాయణరాజుగారు నేడిచటికి వచ్చారు. తెనాలి సత్యాగ్రహికి నీరవల్లిలో పోలీసువారి వలన చాల అవమానము జరిగినట్లు సంచి లాక్కున్నట్లూ - తాము ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు సంఘాని కాశమయము తెల్పుచున్నట్లూ చెప్పారు. (స్వ. వి.)

కృష్ణాజిల్లా

బెజవాడ

బెజవాడ, 12-3-41:- వారివారి జిల్లాలలో సత్యాగ్రహమొనర్చి అరెస్టు చేయబడునట్టి నెల్లూరుజిల్లా సూళూరుపేట కాపరస్తులు యాగంటి రామలింగంగారును, గుంటూరు జిల్లా బాపట్లతాలూకా నెరుళ్లపల్లికాపరస్తులు బొడ్డుపల్లి కృష్ణమూర్తిగారును ఢిల్లీకి పోవుచు నిన్న సాయంత్రం ఇచటికి విచ్చేసిరి. ఈరోజు ఉదయము ఈపట్టణ వీధులలో యుద్ధ వ్యతిరేక కేకలువేయుచు తిరిగిరి. (స్వ. వి.)

నూజివీడు

నూజివీడు, మార్చి 12:—

మొన్న మధ్యాహ్నము యిచ్చటకు సుమారు 12 మైళ్లదూరములోనున్న రమణక్కపేట గ్రామములో బెజవాడ వాస్తవ్యులు శ్రీయుత మారం కనకయ్యగారు బెజవాడ తాలూకా చోడవరం గ్రామవాస్తవ్యులు, శ్రీ మొక్కపాటి కామయ్యగార్లు సత్యాగ్రహముచేసిరి. నూజివీడు సర్కిల్ యినస్పెక్టర్‌గారు పైయిరువురను వెంటనే అరెస్టుచేసి నూజివీడు తీసుకొనివచ్చి రిమాండునం దుంచిరి. (స్వ. వి.)

గుంటూరు జిల్లా

తెనాలితాలూకాలో అరెస్టులు శిక్షలు

తెనాలి, మార్చి 12:—

తెనాలితాలూకా వేటపాలెం గ్రామపంచాయతీబోర్డు అధ్యక్షులు శ్రీ కావూరు అప్పయ్యగారును, తెనాలితాలూకా తూములూరు వాస్తవ్యులు శ్రీ మర్రెడ్డి గురవారెడ్డిగారును, రేపల్లె తాలూకా నల్లూరు వాస్తవ్యులు శ్రీ పుట్టగుంట కృష్ణయ్యగారును, గాంధీమహాత్ముని ఆజ్ఞానుసారం యుద్ధప్రతికూల వాక్యములు బలుకుచు సత్యాగ్రహము గావించిరి. తెనాలి పోలీసువారు పై సత్యాగ్రహులను అరెస్టుజేసి నిన్నటిరోజున తెనాలి డిప్యూటీ కలెక్టరు ఆర్. డి. పాలుగారివద్ద హాజరుపెట్టిరి. కలెక్టరుగారు విచారించి శ్రీ కావూరు అప్పయ్యగారికి 6 వారముల కఠిన శిక్షయు, 200 రూపాయిల జరిమానాయును, జరిమానా చెల్లింపనిచో 6 వారముల శిక్షయు, శ్రీ మర్రెడ్డి గురవారెడ్డిగారికి 2 నెలల కఠినశిక్షయు 200 ల రూపాయిల జరిమానాయును జరిమానా చెల్లింపనిచో 2 మాసముల శిక్షయు శ్రీ పుట్టగుంట కృష్ణయ్యగారికి 3 మాసముల కఠిన శిక్షయు 100 ల జరిమానాయును జరిమానా చెల్లింపనిచో 2 మాసముల శిక్షయు విధించుచు తీర్పుజెప్పిరి. పై సత్యాగ్రహులను తెనాలి సబ్ జైలుకు తీసుకొనిపోయిరి.

అరెస్టుగాని సత్యాగ్రహులు

తెనాలితాలూకా యడ్లపల్లి గ్రామంలో శ్రీ గుండవరపు శ్రీరాములు గారును, శ్రీ కొల్లూరు వెంకటేశ్వర్లుగారు తెనాలి గ్రామంలోను శ్రీ అల్లంశెట్టి సూర్యనారాయణగారు అనంతవరం గ్రామంలోను గాంధీ మహాత్ముని ఆజ్ఞానుసారం యుద్ధ ప్రతికూల వాక్యములు బల్కుచు సత్యాగ్రహము గావించిరి. పై సత్యాగ్రహులెవ్వరిని అరెస్టుజేయలేదు. పై వారందరు యుద్ధ ప్రతికూల కేకలువైచుచు తెనాలి పురవీధులలో దిరుగుచున్నారు.

గుంటూరు జెయిలుకు సత్యాగ్రహుల మార్పు

శ్రీ అలపర్తి వెంకటరత్నం శ్రీ కావూరు అప్పయ్య, శ్రీ మర్రెడ్డి, శ్రీ పుట్టగుంట కృష్ణయ్యగార్లు తెనాలి సబ్‌జైలునుండి నేడు మధ్యాహ్నం గుంటూరు సబ్‌జైలునకు తీసుకొనిపోబడిరి.

ఢిల్లీ సత్యాగ్రహులరాక

గూడూరుతాలూకా సూళ్లూరుపేట వాస్తవ్యులు శ్రీ యాగంటి రామలింగం, బాపట్ల తాలూకా నెరుళ్లపల్లి వాస్తవ్యులు శ్రీ బొడ్డుపల్లి కృష్ణమూర్తిగార్లు యుద్ధప్రతికూల కేకలు వైచుచు తెనాలికివచ్చిరి. అన్ని వీధులలోను యుద్ధప్రతికూల వాక్యములు బల్కుచు ఢిల్లీయాత్రకేయుటకుగాను తెనాలినుండి పైగ్రామములకువెళ్లిరి. (స్వ. వి.)

గురజాల

గురజాల, మార్చి 12:—

లోగడ నర్సారావుపేట డిప్యూటీకలెక్టరుగారిచే ఒక్కొక్కరికి ఛెరియొక నెల రోజులు శిక్ష విధింపబడిన శ్రీ పుల్లి వెంకట్రామయ్యగారు (తాలూకా కాంగ్రెస్ ప్రెసిడెంటు) మాచెర్ల సబ్‌జైలునుండియు, శ్రీ కాశీవఝుల శేషయ్యగారు (గురజాల) గురజాల సబ్‌జైలునుండియు నిడుదలకాబడిరి. వీరు ఆరోగ్యముగనే యున్నారు.

పైదగ్రామములో సత్యాగ్రహముచేసి అరెస్టుకాబడని శ్రీపుల్లాభొట్ల సీతారామయ్యగారు, ఈ తాలూకాలో ప్రతిగ్రామములోను ప్రచారము చేయుచున్నారు. (స్వ. వి.)

చీమకుర్తి

ఒంగోలు, మార్చి 12:— శ్రీ వేమూరి వెంకటసుబ్బయ్య, షేక్ బి కారిసాహెబుగార్లు 10-3-41 తేది యిచ్చటికి 10 మైళ్ళ దూరములో నున్న చీమకుర్తి గ్రామములో సత్యాగ్రహము జరిపిరి. పోలీసువారు అరెస్టు చేయలేదు. (స్వ. వి.)

చెరుకుపల్లి

మార్చి 12:— శ్రీ మద్దూరు కామేశ్వరరావు పెనుగుదురుపాడు, మరీదు రంగారావు రేవేంద్రపాడు, శోమిశెట్టి వెంకటగురువులు గంగవరం (పల్నాటితాలూకా) గార్లు సత్యాగ్రహము చేసిరి. కాని అరెస్టుకాలేదు. (స్వ. వి.)

చిత్తూరుజిల్లా

మదనపల్లి

మదనపల్లి, మార్చి 12:—

ఈ నెల 5 వ తేది అరెస్టుఅయిన శ్రీ ఓలేటి వెంకటకృష్ణయ్యగారు మొన్నటి వరకు రిమాండునం దుంచబడి 10 తేదినాడు శిక్షలేకనే జాయింటు మేజస్ట్రేటుగారిచే నిడుదల చేయబడిరి. వీరు ఢిల్లీ ప్రయాణము సాగించెదరు. (స్వ. వి)

కడపజిల్లా

కడప, మార్చి 12:—

ఫిబ్రవరి 24 వ తేదీన సత్యాగ్రహమొనర్చి అరెస్టు అయిన నాగపెద్దరెడ్డిగారి కేసు విచారణ రాజంపేట జాయింటు మాజిస్ట్రేటు కోర్టులో జరిగినది. వీరికి రెండునెలలు కఠిన శిక్ష 150 రూపాయలు జరిమాన లేక 3 నెలల శిక్ష విధింపబడెను. సి-క్లాసు ఇవ్వబడెను.

కర్నూలుజిల్లా

కర్నూలు, మార్చి 12:—

అనంతపురంజిల్లా సత్యాగ్రహులు ఆర్. కె. మల్లారెడ్డి వి. కె. ఆదినారాయణరెడ్డిగార్లు ఈజిల్లాగ్రామములలో తిరుగుచు సత్యాగ్రహము సలుపుచున్నారు. నేడు వీరు కర్నూలులో సత్యాగ్రహ మొనర్చిరిగాని అరెస్టుకాలేదు. (స్వ. వి.)

కోవెలకుంట్ల

కోవెలకుంట్ల, మార్చి 12:—

శిరువెళ్ళతాలూకా చింతకుంటలో 10 వ తేదీన ఆళ్లగడ్డలో 11 వ తేదీన శ్రీ కాశామాను సుబ్బరాయుడుగారు సత్యాగ్రహమొనర్చిరి. పోలీసువారు అరెస్టుచేయలేదు.

అనంతపురంజిల్లా

అనంతపురం, మార్చి 12:—

ఈక్రిందివారు వారివారి ఫిర్కాలలో యుద్ధవ్యతిరేక వాక్యము లాడి సత్యాగ్రహ మొనర్చిరి. వారి నెవ్వరినీ ప్రభుత్వమువారు అరెస్టుచేయలేదు.

4-3-41 మడకశిర తాలూకా బ్యాడగెర గ్రామములో వన్నేశ్వరయ్యగారు.

6-3-41 కల్యాణదుర్గం తాలూకా శెట్టూరు వాస్తవ్యులగు మతం గంగాధరప్పగారు రెండుచెర్ల గ్రామములో.

7-3-41 (1) కదిరితాలూకా దొన్నికోటలో కె. వెంకటరామన్నగారు (2) నారసంపల్లె వి. రామమూర్తిగారు పెనుకొండ తాలూకా చెర్లోపల్లెలో.

8-3-41 కల్యాణదుర్గం తాలూకా శెట్టూరు గ్రామములో కాకరపర్తి అనంతనారాయణప్ప.

10-3-41 కల్యాణదుర్గం తాలూకా అయ్యగార్లపల్లెలో శ్రీ. టి. వన్నూరప్పగారు.

అనంతపురం తాలూకా శింగనమలగ్రామములో శ్రీ లగిశెట్టి శ్రీనివాసులుగారు.

హిందూపురం

హిందూపురం, మార్చి 11:—

3 వ తేదిన మడకశిరలో పి. అనంతరాజుగారు, పాలసముద్రంలో 7 వ తేదిన విష్ణు వజ్జల రామమూర్తిగారు, 8 వ తేదిన గానివారిపల్లెలో గుండ్ల రామస్వామిగారు, 10 వ తేదిన మెళవాయిగ్రామంలో పైతిమ్మారెడ్డిగారు, శిరివరంలో 10 వ తేదిన యన్. గోవిందప్పగారు, 11 వ తేదిన శిరివరంలో పి. హనుమంతాచార్లుగారు సత్యాగ్రహ మొనర్చిరి. గాని పోలీసువారు అరెస్టు చేయలేదు.

ధర్మవరము

మార్చి 12:— ఈ తాలూకాకు చేరిన న్యామద్దలలో మొన్నటిదినము వడ్డె వెంకటరమణప్పగారును, నిన్నటిదినము శ్రీ బాలము ఓబిశేసు (జిల్లా కాంగ్రెస్ సభ్యుడు గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు) గారును సత్యాగ్రహ మొనర్చిరి. పోలీసువారు అరెస్టు చేయలేదు. (స్వ. వి)

తిమ్మనచర్ల

శ్రీయుతులు గంగవరం గ్రామస్థులైన సోంపల్లె రామప్ప, బి. హనుమంతప్ప, యస్. మన్మథప్ప, సి. భీమప్ప అనువారు సత్యాగ్రహమొనర్చి అరెస్టు చేయనందున ఢిల్లీ ప్రయాణము సాగిస్తూ పల్లెలు మీదుగా యీదినం యిక్కడికువచ్చి సత్యాగ్రహ మొనర్చిరి. పోలీసులు అరెస్టు చేయలేదు. (ఒ. వి)

మద్రాసులో సత్యాగ్రహులు

చెన్నపురి, మార్చి 12:—

మద్రాసు క్రికెటు ప్లేయరు ఒ. ఆర్. శ్రీనివాసన్ అను నాతడు ట్రిప్లికేనులో నేటి ఉదయం సత్యాగ్రహం చేసినందులకు చీఫ్ ప్రెసిడెన్సీ మేజస్ట్రేటుచే 15 రోజులు కఠినశిక్షయు 'బి' క్లాసును విధింపబడెను. బ్రిటిషువారు అంతటి క్రికెటుయోధులై యుండిగూడా భారతదేశముపట్ల న్యాయముగ వర్తించుటలేదని నేరస్థుడు దెలిపెను. టి. పి. కన్నియప్పన్, ఎ. సి. కందసామి, ఎ. ఎస్. శేషాద్రి అయ్యంగార్లకు 15 రోజులు శిక్షయు 'సి' క్లాసును యొసంగబడెను.

ఆంధ్రసత్యాగ్రహులు 4074

కార్యదర్శి వెంకట్రావుగారు గాంధిని దర్శించుట

(మా ప్రత్యేక విలేఖరి)

వార్ధా, మార్చి 13:—

వార్ధానుండి మా ప్రత్యేకవిలేఖరిఈక్రింది తంతివార్త పంపుచున్నారు:—

శ్రీ,కళా వెంకట్రావుగారు ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసుసంఘ కార్యదర్శి నిన్నను యీవూరు వచ్చి సేవాగ్రామంలో గాంధిగారిని దర్శించిరి. 846 సత్యాగ్రహుల జాబితా ఆమోదించబడెను. దీనితో ఆంధ్రదేశంలో సత్యాగ్రహులసంఖ్య మొత్తం 4074 అగును.

సేవాగ్రామంలో నుండగ వెంకట్రావుగారికి తంతివార్త వచ్చినది. అమలాపురంలో వారి గదిని పోలీసువారు సోదాచేసిరనియు అందేమియు నేరమారోపింపదగ్గది దొరకలేదనియు అందు తెలుపబడెను.

వెంకట్రావుగారు గాంధిమహాత్ముని వద్ద సెలవు గైకొనునపుడు వారు "మిమ్మని ఎప్పుడు అరెస్టుచేస్తారో 'యని ప్రతిరోజు అనుకుంటున్నాను. ఇంతవరకు మిమ్ము బయట ఉండనిచ్చిరి, మంచిదే" అని అన్నారు.

వివిధ రాష్ట్రములలో సత్యాగ్రహము

వార్ధా, మార్చి 12:—

సత్యాగ్రహ మొనరించినందులకు శ్రీ దామోదరయెండ్లీగారు 50 రూపాయలు జరిమానా విధింపబడిరి.

రెండవసారి పానారులో సత్యాగ్రహము గావించినందులకు శ్రీ రామారావువాసూగారు అరెస్టు చేయబడిరి.

పంజాబు

రావల్‌పిండి, మార్చి 12:—

బజారులో సత్యాగ్రహము గావించిన దుకాణదారు హర్బాన్సులాలుగారు అరెస్టు చేయబడెను.

మరియొక కాంగ్రెస్ ప్రచారకుడు చన్నాలాలుగారు ఒక సం॥ విడిఖైదు విధింపబడెను.

గుజరాతు

అహమ్మదాబాదు, మార్చి 12:—

డండీ స్మారకదినమునాడు అహమ్మదాబాదు నగరమునందును, జిల్లాలయందును సత్యాగ్రహము గావించిన 16 గురు కాంగ్రెసువాదులు డిఫెన్సు ఆఫ్ ఇండియా రూల్సు క్రింద అరెస్టు చేయబడి, సబర్మతీ జెయిలుకు తీసికొనిపోబడిరి.

రేపు హోలీపండుగనుటచే సత్యాగ్రహము జరుగదు.

సంయుక్తరాష్ట్రం:

అలహాబాదు నగర కాంగ్రెస్ ప్రచారకుడు డిఫెన్సు ఆఫ్ ఇండియారూల్సు క్రింద 15 నెలలు కఠినశిక్ష విధింపబడెను.

ఇంకా 8 మంది సత్యాగ్రహులకు 1 సం॥ నుండి 15 నెలలవరకు శిక్ష 50 రూపాయల నుండి 100 రూపాయలవరకు జరిమానా విధింపబడిరి. జరిమానా చెల్లింపనిచో ప్రతివాడు అదనముగా 3 నెలలు శిక్ష ననుభవింపవలెను.

ఢేరాధూను

ఢేరాధూనులో ఈ క్రిందివారికి శిక్షలు విధింపబడెను. బాలావాలామండలు కార్యదర్శి పద్మాసింగుగారికి 15 నెలలు కఠినశిక్ష 200 రూపాయలు జరిమానా, జరిమానా చెల్లింపనిచో అదనముగా 4 నెలలు. సర్దార్ శ్యామసింగుగారు 12 నెలలు కఠినశిక్ష.

పన్నాలాలుగారు 6 నెలల కఠినశిక్ష 150 రూపాయలు లేక అదనముగా 3 నెలలు. జలమ్ సింగుగారు 6 నెలలు కఠినశిక్ష, 50 రూపాయలు జరిమానా లేక అదనముగా 2 నెలలు శిక్ష.

బదరీపూరులో సత్యాగ్రహము గావించినందులకు హర స్వరూప్‌గారు నేడు అరెస్టు చేయబడిరి.

మీరటు

ఈక్రింది సత్యాగ్రహులు డిఫెన్సురూల్సు క్రింద శిక్షలు విధింపబడిరి.

సం॥ రా॥ ఎసెంబ్లీ సభ్యురాలు శ్రీమతి సత్యవతీదేవిగారు 6 నెలలు విడిఖైదు, 100 రూపాయలు జరిమానా లేక అదనముగా 3 నెలలు శిక్ష.

చౌదరీ దలీప్‌సింగుగారు 6 నెలలు కఠిన శిక్ష, 25 రూపాయలు జరిమానా లేక అదనముగా 1 నెల.

గందక్‌లాల్ శర్మ 6 నెలలు కఠినశిక్ష, 30 రూపాయలు జరిమానా, లేక అదనముగా ఒక నెల.

పండిత రాజాబాబుగారు, 6 నెలల కఠిన శిక్ష జరిమానా 30 రూ లేక అదనముగా 1 నెల.

జగదీశ్‌దత్తు 6 నెలలు కఠినశిక్ష, స్వామి హరదేవనాథు, 6 నెలలు కఠిన శిక్ష.

పండిత దుర్గాదత్తు వైద్య 8 నెలలు కఠినశిక్ష.

శ్రీమతి సత్యవతీ దేవి, సారిసింగుగారలు 'బి' తరగతి, తక్కినవారు 'సి' తరగతి యివ్వబడిరి.

కాంగ్రెసువాదులు: రయితు ఉద్యమము

మహాత్ముని సలహా

జబ్బల్‌పూరు, మార్చి 13:—

కాంగ్రెస్‌వాదులు రయితుఉద్యమములో పాల్గొనవచ్చునా యను ప్రశ్నకు ప్రత్యుత్తర మొసంగుచు గాంధిమహాత్ముడిట్లు చెప్పుచున్నాడు:—

సత్యాగ్రహముగావింపనివారు కాంగ్రెసుని నిర్మాణ కార్యక్రమమును కొనసాగింపవచ్చును. వ్యవసాయకులస్థితి నిజముగా జాలి కరముగానున్నచో కాంగ్రెస్‌వాదులు వ్యవసాయకుల అభివృద్ధికై పనిచేయవచ్చును. కాని వారి పద్ధతులుమాత్రము దౌర్జన్యవిరహితమైనవిగాను, బహిరంగమైనవిగా నుండవలెను. (అ. ప్రె.)

పచ్చయప్ప ధర్మసంస్థలు 98 వ వార్షికోత్సవం

కళాశాలలో హైందవేతరులను జేర్చుకొనవలెనను సూచన

చెన్నపురి, మార్చి 13:—

న్యా॥ బి. సోమయ్యగారి అధ్యక్షతను నిన్న సాయంత్రము పచ్చయప్ప ధర్మసంస్థల 98 వ వార్షికోత్సవము నిన్న సాయంత్రము సేత్‌పట్టులో జరిగెను.

డా॥ లక్ష్మణస్వామి మొదల్యారుగారు వార్షికనివేదికను సమర్పించుచూ చెంగల్వరాయకర్ ఇన్స్టిట్యూట్‌లో 'వార్ టెక్నిషియన్స్' ట్రెయినింగు ఏర్పాటు చేయు విషయము భారతప్రభుత్వముతో రాయబారములు జరుగుచున్న వనిరి.

శ్రీ డబ్ల్యు. ఎస్. కృష్ణస్వామినాయుడుగారు స్మారకోపన్యాసము నొసంగుచూ, ఈ సంవత్సరమే కళాశాలలలో ఆడవాండ్లను జేర్చుకొంటిమనియు, బి. ఒ. ఎల్. డిగ్రీలో తమశిశాఖకు మద్రాసు విశ్వవిద్యాలయముతో సంబంధము ఏర్పరచబడెననియు త్వరలోనే తెలుపుకూడా ఇట్టి ఏర్పాటు చేయబడుచున్నదనియు ఈ రెండింటికి వ్యత్యాసము చూపుట లేదనియు, సంస్కృతమునకు, భారత వేదాంతశాస్త్రమునకు ప్రాముఖ్యము ఇచ్చుచుంటిమనియు, విద్య జాతీయపద్ధతులపై నుండవలెననియు, మన సంస్థ హిందూ సంస్థ యనియు, హిందూసంస్కృతి, విజ్ఞానము, వాగరికతల అభివృద్ధికి తోడ్పడవలసి యున్నదనియు చెప్పిరి.

న్యా॥ సోమయ్యగారు ఈసంస్థ జాతీయమైనదని చెప్పుచున్నవారు హైందవేతరులకు గూడా ఇందు ప్రవేశమిచ్చి తద్వారా హిందూమతము ఇతర మతములతో కలసి ఎంతవరకు ఉండగలదో చూచుట ఉత్తమమనిరి. ఊహాపద్ధతియే తొలగింపబడినచో పాశ్చాత్య పద్ధతులపై నడుపబడు సంస్థలో ఇట్టి వ్యత్యాసము పనికిరాదనిరి. స్త్రీలు పురుషులు కలసి చదువుకొనిన గాని జాతీయైక్యతవృద్ధి చెందదనియు, ఏప్రేరణ చేతనైతే కళాశాలలో విద్యార్థినుల చేర్చుకొనిరో, అట్టి ప్రేరణయే హైందవేతరులను గూడా కళాశాలయందు చేర్చుకొనుటకు దారితీయునని తలచుచున్నామనిరి.

కుమారరాజా ముత్తయ్యచెట్టియార్‌గారి అభివందనములతో సభ ముగిసెను.

బాలికాపహరణం కేసు

వివాహముతో ముగియుట

మదనపల్లి, మార్చి 11:—

సి. చౌకప్ప అను స్కూలు మాష్టరు మదనపల్లి తాలూకా దేవులచెరువు గ్రామములో డి. నారాయణరావుగారి పుత్రిక సుమిత్రమ్మ అను బాలికను ఎత్తుకపోయినాడని, తండ్రి జాయింటు మేజస్ట్రేటు కోర్టులో బాలికను తన స్వాధీనము చేయించవలెననని వ్యాజ్యము తెచ్చియుండిరి. బాలిక మేజర్ అని మేజిస్ట్రేటు అభిప్రాయపడెను.

మొన్నటి దినము వీరిరువురికి కాండ్లమడుగు గ్రామములో శ్రీ నారాయణరెడ్డిగారి యాజమాన్యమునను, కన్యాదాతగ నటించిన శ్రీ జి. నారాయణశర్మగారి పౌరోహిత్యమునను వివాహము జరిగినది. (స్వ. వి.)

గాంధిమహాత్ముని దండి ఉప్పయాత్రదినం

ఢిల్లీ, మార్చి 12:—

ఢిల్లీ రాష్ట్రీయ సత్యాగ్రహసంఘమువారు యీవారాన్త డిల్లీలో గాంధిమహాత్ముని దండి ఉప్పుయాత్రదినమును జరిపారు. నేడు సాయంకాలం గాంధి మైదానంలో ఆచార్య యింద్రగారి అధ్యక్షతక్రింద బహిరంగసభ జరిగింది. 1930లో గాంధిమహాత్ముడు సత్యాగ్రహమును ప్రారంభించాడు. సభలో చాలామంది నాయకులు నిర్మాణ కార్యక్రమమునుగురించి ఉపన్యసించారు. (అ. ప్రె.)

సం॥ రా॥ ఆదాయవ్యయ పట్టిక

5 లక్షలు మిగులు

క్రొత్త పన్నులు లేవు

లక్నో, మార్చి 12:—

1941-42 సం॥పు సం॥ రా॥ ఆదాయవ్యయపట్టిక 5 లక్షల రూపాయలు మిగులు చూపుచున్నది. క్రొత్తపన్ను లేమియు విధింపబడుటలేదు. క్రొత్త ఋణము లేవియుగా వింపబడుటలేదు. ఆదాయము 14,34,30,417 ఖర్చు 14,29,46,397మిగులు. 4,84,020 క్రొత్తఖర్చులు 20,62,175.వీనిలో ప్రతి సంవత్సరము చేయదగిన ఖర్చు 12,85,773 తక్కిన ఏక మొత్తముగా చేయదగిన ఖర్చు.

రాష్ట్రముయొక్క ఆర్థికస్థితి

యుద్ధమువలన పోలీసు చెరసాలశాఖల ఖర్చు పెరిగినది. కాని రాబడి పన్నులో మన భాగము హెచ్చినది. ఫారెస్టు చెరసాలశాఖలో హెచ్చు ఆదాయము పొడసూపినది. సప్లయి డిపార్టుమెంటు అర్డర్ల వలనను కలపకు ధర హెచ్చుటవలనను హెచ్చు ఆదాయము పొడసూపెను. యుద్ధమువలన రాష్ట్రమునకు లాభమే కలిగెను. నష్టము కలుగలేదు. రాష్ట్రము యొక్క ఆర్థిక స్థితి చాల సంతృప్తికరంగా నున్నది. అని గవర్నరు ఆర్థికశాఖ సలహాదారుడు స్లోన్‌గారు ప్రకటించుచున్నారు. (యు. ప్రె.)

జనపనార విషయమై బెంగాల్ ప్రభుత్వ పద్ధతి

బెంగాలు ఎసెంబ్లీలో వివరణము

కోతతీర్మానము నిరాకరింపబడుట

కలకత్తా, మార్చి 12:—

వ్యవసాయశాఖకు 43,87,000 రూపాయలు కావలెనని బెంగాల్ ఎసెంబ్లీలో వ్యవసాయశాఖా మంత్రి కోరగా కృషిక ప్రజాపార్టీ సభ్యుడగు అబూహుస్సేను సర్కారుగారు ఒక కోతతీర్మానమును ప్రతిపాదించిరి. ప్రభుత్వమువారు జనపనారవిషయమై అవలంబించుచున్న పద్ధతిని విమర్శించుటకు గాను సర్కారుగా రీకోతతీర్మానమును ప్రతిపాదించిరి.

ప్రతిపక్షవర్గమువారి వాదము

జనపనార ఉత్పత్తి నియమించినంతమాత్రమున వ్యవసాయకులకు సరియైనధర రాదు. జనపనార పండించు భూముల లెక్కను తయారుచేయుటలో ప్రభుత్వమువారు అనేక పొరపాటులుగావించిరి. ఈలెక్కలమీదనే గదా జనపనారను నియమించుపాలసీ ఆధారపడియుండును! అదిగాక, ప్రభుత్వమువారు జనపనార విషయమై చేసినదంతయు అవకతవకగానుండెనని ప్రభుత్వప్రతిపక్షవర్గమువారు వాదించిరి.

మంత్రిప్రత్యుత్తరము

జనపనారకు మంచిధర వచ్చునట్లు సర్వశక్తుల ప్రయత్నించుటయే ప్రభుత్వము వారి ఉద్దేశ్యము. ఇందుకు మొదట చేయవలసినది గిరాకి, సప్లయిని సమతుల్యములోనికి దెచ్చుట. ఉత్పత్తిని విచ్చికమగ నియమించుటకు జరిగిన ప్రయత్నములన్నియు విఫలమగుటచేత నిర్బంధముగా ఉత్పత్తి నియమించుటకు ప్రభుత్వమువారు గడంగిరి. ఈ పని చక్కగా జరుగవలసినచో రాష్ట్రంలో జనపనార ఎంతమేరకు ఉత్పత్తియగుచున్నదని కనుగొనుటవసరమైయుండెను. రాష్ట్రమునందు జనపనార పండించువారు 50 లక్షలకంటె హెచ్చుగానున్నారు. వీరికి లైసెన్సులిచ్చు పనియిప్పుడు జరుగుచున్నది. చాల గొప్ప ప్రయత్నము. ఇంతగొప్పప్రయత్నము యిదివరకు ప్రపంచములో నెచ్చటను జరిగియుండ లేదు. ముందుసంవత్సరము పంట నియమింపనిచో స్థితిగతులు చాల అధ్వాన్నమగును. ఈకారణముచే ప్రభుత్వమువారు ఈపాలిసీని కొనసాగింప కృతనిశ్చయులై యుండిరి. జనపనారకు కనీసధర నిర్ణయింపవలసి గూడ వచ్చునేమో! అవసరమగుచో ప్రభుత్వమువారు కనిసధరము నిర్ణయింపసంశయింపరు- అని వ్యవసాయశాఖ మంత్రి చెప్పెను. సర్కారుగారి ప్రతిపాదనము 65-30 వోట్లచే నిరాకరింపబడెను.

సభ మార్చి 14 తారీఖువరకు ఆపుచేయబడెను. (అ. ప్రె.)

కె. శ్రీనివాసనుగారి రాక

బొంబాయి, మార్చి 12:—

మదరాసు హిందూపత్రికాధిపతి కె. శ్రీనివాసనుగారు సేవాగ్రామము వెళ్లి గాంధిమహాత్ముని తో మాట్లాడారు. వీ రీవారాళ బొంబాయి వచ్చారు. (అ. ప్రె.)

న్యా॥ మహమ్మద్‌షాసులేమాన్ మరణము

ఫెడరలుకోర్టు న్యాయమూర్తి

గొప్ప న్యాయమూర్తి; పండితుడు

న్యూఢిల్లీ, మార్చి 12:—

నేటిరాత్రి అర్ధరాత్రి సమయమున ఫెడరల్‌కోర్టు న్యాయమూర్తి సర్ మహమ్మద్ షాసులేమానుగారు మరణించిరి. వీరు గొప్ప న్యాయవాదులు, న్యాయమూర్తులు మాత్రమేగాక శాస్త్రవిషయమున పాండిత్యము సంపాదించినవారు. వీరు అలహాబాదు హైకోర్టులో సామాన్య జడ్జిగాను, తరువాత ప్రధాన న్యాయమూర్తిగాను పనిచేసి కీర్తిగడించిరి. ఇంతియగాక వీరు గొప్ప గణితశాస్త్రజ్ఞులని ప్రపంచమంతటను ఖ్యాతిగడించిరి. వీరిపేరు గణితశాస్త్రజ్ఞులకందరికిని తెలియును. ఫెడరల్ కోర్టు న్యాయమూర్తిగా పనిచేయుచు వీరు అమెరికా, ఇంగ్లండునందలి విఖ్యాత న్యాయశాస్త్రజ్ఞులతో పరిచయము గావించుకొనిరి. వీరి నష్టము దేశమునష్టము తీరని నష్టము కలిగించినది. ముఖ్యముగా ఆలిఘర్ విశ్వవిద్యాలయమునకు తీరనికొరత కలిగ

గంటల పంచాంగం

శ్రీవిక్రమ సం॥ ఫాల్గున శు॥ ప్రథమ
1941 సం॥ మార్చి 14 శుక్రవారం
శు॥ కృ-ప్ర ప 3-42 ఉ ప 11-26 వర్జ్యం రా 7-20 మొ 8-50 కు.
శు॥ ద్వితీయ మార్చి 15 శనివారం
శ॥ ద్వి ప 1-29 హ ప 9-57 వర్జ్యం సా 5-25 మొ 6-55 కు.

ఆంధ్రపత్రిక
1941 సం॥ మార్చి 13-వ తేది
గురువారము

ఇండియా-తూర్పు ఆఫ్రికా వాణిజ్యము

యుద్ధపరిస్థితులచే ఐరోపాదేశములతో వాణిజ్యమును గోల్పోయిన భారతదేశమునకు, తూర్పు ఆఫ్రికా దేశములు కొంతవరకు సాయపడగలవని అచటి భారతదేశపు ట్రేడు కమిషనరగు ఎం. హెచ్. ఇస్మాయిలుగారు గావించిన సూచన, భారతవర్తకులదృష్టి నాకర్షించు ననినమ్మెదము. తూర్పు ఆఫ్రికాదేశములు భారతదేశమునకు చాల సమీపమున నుండుటచే, వీ కొలది సంఖ్యాకము లగు నౌకలతో నైనను, విశేషమగు ఎగుమతివ్యాపారము సాగింపవచ్చును. ఆ దేశములు భారతీయవర్తకులకు క్రొత్త గాదు. కొన్ని వత్సరములకు పూర్వము, ఆ దేశముల దిగుమతు లన్నిటిని గూడ ఇంచుమించు పూర్తిగ భారతదేశమే సప్లయి చేయుచుండెడిది. గతమహాసంగ్రామానంతరము, ఆ ప్రాంతములు బ్రిటిషు పరిపాలన క్రిందకు వచ్చినతరువాత క్రమముగ భారతదేశపు వ్యాపారము సన్నగిల్లెను దానిలో చాల భాగము ఆంగ్లదేశమును, కొంతవరకు జపానును ఆక్రమించెను. అయినను భారతదేశమునుండి అందు ముఖ్యముగ మదరాసునుండి ఇంకను కొంత ఎగుమతి వ్యాపారము జరుగుచునే యున్నది.

ఇతరదేశము లిపుడు యుద్ధనిమగ్నములైయుండుటచే, వాని వాణిజ్యము తగ్గెననియు, భారతదేశ మాసరకులను సప్లయిచేయవచ్చుననియు ఇస్మాయిలుగారు దెలుపుచున్నారు. ఈ సూచన చాల అనుసరణీయ మనుటకు సందియము లేదు. విదేశములకు ఎగుమతులు నిలిచిపోయి యున్న సమయమున, తాత్కాలికముగనైనను, ఈ పద్ధతి వలన, ఎగుమతి అవకాశములు లభించును. కాని, ఈ వ్యాపారము స్థిరముగ నిలువవలెననినచో, భారత ప్రభుత్వమువారును ట్రేడుకమిషనరులు గూడ, భారతవాణిజ్యవ్యాప్తికొరకు కిష్టటికంటె యెక్కువశ్రద్ధ వహింపవలసి యుందురు. ప్రస్తుతమీ కమిషనరులు, ఆ దేశములలో భారతదేశపు వస్తువులప్రచారములోనికి దెచ్చుట కెక్కువ ప్రయత్నము లొనర్చుటలేదు. దక్షిణ ఇండియా వాణిజ్యసంఘమువారు సూచించినటుల, ట్రేడుకమిషనరులున్న ప్రతి ప్రాంతమునను, భారతదేశ మెగుమతి చేయగల వస్తువులకు ప్రదర్శనశాలల నెలకొల్పు టవసరము. వానినిగురించి ప్రచారము సాగింపవలెను. ఆయాదేశములలో ప్రజల కవసరమగు వస్తువులగురించి, భారతీయ వర్తకులకును పారిశ్రామికులకును దెలిపి సలహా యొసగుచుండవలెను. అటు లొనర్చినయెడల, తూర్పుఆఫ్రికాయందే గాక, తదితర ప్రాంతములయందు గూడ, భారతవాణిజ్యమును బలపరచుకొనుటకు వీలుండును. అపారమగు పెట్టుబడులతో ప్రారంభింపబడుచుండు పాశ్చాత్యపారిశ్రామిక సంస్థలీప్రచారమును, వాణిజ్య పరిశోధనలను తామే స్వయముగ సాగించుకొనగల్గును. కాని అంత పెట్టుబడులు లేని భారతపారిశ్రామికులకు - ప్రభుత్వ సహాయ మున్ననే దప్ప, విదేశములందు స్వంతముగ నిట్టి ప్రచారమును సాగింపజాలవు. అందుచే, భారతప్రభుత్వమువారు తమ ట్రేడు కమిషనరుద్వారా విదేశములం దీప్రచార కార్యభారమును పూనుకొనవలసివున్నది.

పచ్చయ్యప్ప ధర్మములు

మద్రాసులోను చుట్టుప్రక్కలను పచ్చయ్యప్ప ధర్మములు ప్రసిద్ధిగాంచినవి. ఇప్పటికి 98 సంవత్సరములనుండియు నీ ధర్మములతో హిందూమత సంప్రదాయములననుసరించి పూజాదికములు, అన్నదానము, విద్యాదానము మున్నగునవి చేయబడుచున్నవి. హిందూసంస్థలఅభివృద్ధియే ప్రాముఖ్యముగ నుండెను. ఈ ధర్మములతో నడుపబడుచున్న పాఠశాలలందును కళాశాలలందును హిందూవిద్యార్థులకే ప్రవేశము గలదు. అయినను నిన్న జరిగిన వార్షికసభ కధ్యక్షత వహించిన జస్టిసు బి. సోమయ్యగారు ప్రిన్సిపాలు సలహా ప్రకారము పచ్చయ్యప్ప కళాశాలలో హైందవేతరులను ముఖ్యముగా క్రైస్తవులను, మహమ్మదీయుల నేల చేర్చుకొనరాదు అని ప్రశ్నించుచున్నారు. ఇతరమతములవారిని జేర్చుకొనుటవలన హిందూత్వమునకు యేమాత్రము భంగము గలుగదనియు, దానితో సఖ్యముతో జాతీయభావముతో పని జేయుటకవకాశము లేర్పడు ననియు వారు చెప్పిరి. ఇది ముఖ్యముగ నాలోచించవలసినవిషయ మగును. పచ్చయ్యప్ప సంస్మరణోపన్యాసము నొసంగుచు శ్రీ కృష్ణస్వామి నాయుడుగారు చెప్పినటుల హిందూమత విజ్ఞానము సంస్కృతి యీదేశములోని యితర మతములకును సంస్కారములకును భిన్నముగాదు. అసందర్భము లేమియును లేవు. జాతీయభావము లన్నియును హిందూమత విజ్ఞానమునం దిమిడియున్నవి. కాని పచ్చయ్యప్ప ధర్మములు హిందూసంస్థయను నంశమునుమరవరాదనిమాత్రము హెచ్చరించిరి. అదియే ప్రధానాంశ మని తలంచెదము.

పాఠశాలలును కళాశాలలును విశ్వవిద్యాలయములును హిందూమహమ్మదీయ క్రైస్తవాదివిభేదములతో నామకరణము జేసుకొనుట మాకిష్టములేదు. అయినను అట్టి విభేదము నాచరణలో గనుచున్నాము. కాశీ హిందూవిశ్వవిద్యాలయము సుప్రసిద్ధమైనది. అది హిందూత్వమును గాపాడుచున్నది. హిందూధర్మములను సంప్రదాయములను విద్యార్థులకు బోధించుచున్నత శాస్త్రవిజ్ఞానమును గరపుచున్నది. అందు హిందూవిద్యార్థులందరును జేరుచున్నారు. కారణము దానియొక్క ప్రశస్తియే, అక్కడ నేర్చువిద్యయే. అట్లే పచ్చయ్యప్ప కళాశాల ప్రశస్తి గాంచవలెను. చెన్నపట్నములోని యితర కళాశాలలకన్న విశిష్టత్వమును గల్గియున్నయెడల విద్యార్థులు ముఖ్యముగ హిందూవిద్యార్థు లితరకళాశాలలకు బోరు. హిందూవిద్యార్థులు క్రైస్తవ కళాశాలలం దెక్కువగ జేరుటకు గారణము వానియందు ప్రత్యేకాకర్షణ ముండుటచేతనే. ఆ ప్రయత్నముల నెక్కువచేసిన పిదప అన్నిమతములవారికిని ప్రవేశావకాశమును గల్పించవలసిన అవసరముండునేమో ఆలోచింపవచ్చును. విద్యావిషయములందు హిందూమహమ్మదీయ క్రైస్తవాది భేదము లుండరాదను ఉత్తమధర్మము ననుసరింపగోరు నెడల అందుకు ధర్మసంస్థాపకులయిచ్ఛకు ప్రతికూలముగ బోవుటకు ట్రస్టీల కధికారము గలదో లేక అట్టి అధికారమును హైకోర్టునుండి పొందవలెనో యోచింపవచ్చును. ఈలోగా యీ కళాశాలయందు సర్వశాస్త్రములను బోధించుట కవకాశము గలుగజేయబడుననియు అందుకు ప్రజలు తోడ్పడుదురనియు నమ్ముచున్నాము.

ఆంధ్రమహాసభ

ఆంధ్రమహాసభ కార్యనిర్వాహకులు కొందరు కారాగారములకు పోయినను కార్యవర్గము ప్రత్యేకాంధ్రరాష్ట్ర నిర్మాణావశ్యకతను వెల్లడించుచు తక్షణచరణ కార్యవిధానమును గురించి స్పష్టముచేయుచుండుటవలన అభినందనీయ లగుచున్నారు. ఆంధ్ర మండలములను ప్రత్యేకరాష్ట్రముగ నిర్మింపవలసిన అవసరమును, నిర్మింపదగిన సౌకర్యములును గలవని ప్రభుత్వమువారికిని దేశీయులందరకును దెలిసినవే. ప్రస్తుతము రాజకీయ ప్రతిష్టంభనము వల్ల నేమి, యుద్ధకారణములవల్ల నేమి శాసనరీత్యా ప్రత్యేకరాష్ట్రనిర్మాణమున కదను కాకపోవచ్చును. కాని ప్రత్యేకముగా ఆంధ్రమండలముల ఆర్థికాభివృద్ధికి నవసర మగు కార్యముల నాచరణలో బెట్టుట కెట్టి ప్రతిబంధకమును నుండనక్కరలేదు. ప్రభుత్వముయొక్క దృష్టి రాష్ట్రమంతటిమీద నున్నను అదివరలో నేయే ప్రాంతముల అభివృద్ధికి సర్వవిధముల దోడ్పడిరో వానిని విస్మరించి మిగిలినప్రాంతముల అభివృద్ధికి దోడ్పడుటయు ప్రభుత్వ ధర్మమే యగును. ఆ విధముగ జూచునపుడు తుంగభద్ర ప్రాజెక్టుకును, రాయలసీమ ఆర్థికాభివృద్ధికిని ప్రభుత్వ ద్రవ్యమును ప్రధానముగ వినియోగించుట ధర్మమే యగును. ఆంధ్రదేశమునకు ప్రత్యేకము రేడియో స్టేషను, ఇంజనీరింగు కాలేజి, లా కాలేజి, అగ్రికల్చరలు కాలేజి నిర్మించుటయు నవసరమే. వృత్తివిద్యలందు పట్టభద్రులైన ఆంధ్రులకు యితర భాషలవారితో బోల్చినయెడల సెక్రెటేరియటు, అకౌంటెంటు జెనరలు ఆఫీసులలో, పబ్లికు వర్కుసశాఖలోను, ఎలెక్ట్రికుశాఖలోను యితరశాఖలలోను నుద్యోగము లేదామాపాతో నున్నవో గమనించి ఆ లోపమును సరిజేయవచ్చును. పరిపాలనావ్యవహారములందు జేయవలసిన నిర్ణయములకు శాసనాధికారముతో నవసరము లేదు. ఈ యంశమునే కాంగ్రెసు ప్రభుత్వ ముండగా సూచించియుంటిమి. ఏ ప్రభుత్వమైనను న్యాయముగ ఆంధ్రులకీవిషయములందు న్యాయము జేయక తప్పదు. వీనిని ఆంధ్రమహాసభ కార్యనిర్వాహకవర్గమువారు వ్యక్తముజేయుటయుక్తముగ నున్నది. ఈనెల 28-వ తేది వ్యవసంవత్సరాదినాడు అఖిలాంధ్రోత్సవమును జరుపగోరుట, ఆంధ్రమహాసభ చరిత్రను సిద్ధముచేయ సంకల్పించుటయు ప్రశంసనీయములు. ఆంధ్రులు సంవత్సరాదిపండుగనాడు ఆంధ్రోత్సవమును అమోఘముగ జరిపి తమ ఆశయములను వెల్లడించెదరుగాక! సంత్సప్తాంధ్రదేశమే భారతజాతీయతకితోధికముగ దోడ్పడగలదు.

అఖిలభారత రాజకీయ నాయక సభాప్రారంభం

సర్ తేజబహదూరు సప్రూ అధ్యక్షత

ఇష్టాగోష్ఠి సంభాషణలు

విషయనిర్ణయసభలో చిత్తుతీర్మానాలచర్చ

బొంబయి, మార్చి 13:—

ఇష్టాగోష్ఠి సంభాషణలు ప్రారంభమగుట

ఈవాళ తాజమహాలుహోటెలులో రాజకీయ నాయకులసభ సర్ సప్రూగారి అధ్యక్షతక్రింద ప్రారంభమయింది ఇష్టాగోష్ఠి సంభాషణలు జరిగాయి. అందరు తమతమ అభిప్రాయాలు తెలుపుతున్నారు. కాంగ్రెసువారు పూర్ణస్వరాజ్యమును కోరుతున్నారు. ముస్లింలీగువారు పాకిస్తానును కోరుతున్నారు హిందూమహాసభవారు పాకిస్తానును తీవ్రంగా ప్రతిఘటిస్తున్నారు. అందువల్ల తాత్కాలికంగా పైనా అవష్టంభనమును తొలగించడం చాలా దుర్ఘటంగానే కనబడుతూవుంది. (యు. ప్రె.)

విషయనిర్ణయ సంఘసభ

నేటిసభకు 40 మంది నాయకులు వచ్చారు. నేటిసభకు విలేఖరులను రానియ్యలేదు. సభకు అధ్యక్షతవహించిన సర్ తేజబహదరుగారు మొదట భారతదేశ రాజకీయ పరిస్థితులను గురించి మాట్లాడారు. అటుతరువాత సభకు వచ్చినవారందరు విషయ నిర్ణయసంఘంగా యేర్పడ్డారు. చిత్తుతీర్మానాలను గురించి చర్చ జరిగింది. మధ్యాహ్నం 1½ గం. ఫలాహారాల నిమిత్తం సభను 1 గంటసేపు నిలిపేశారు. (అ. ప్రె)

సర్ తేజబహదరు సప్రూగారిరాక

బొంబాయి, మార్చి 13:—

సర్ తేజబహదరు సప్రూగారు కలకత్తా మెయిలులో యీవాళపొద్దున్న బొంబాయి వచ్చారు.

సర్ జగదీశప్రసాదు సర్ ఎన్. ఎన్. సర్కారుగార్లు మొదలైనవారు రైలుస్టేషను వద్ద స్వాగతమిచ్చారు. సర్ సప్రూగారు కారులో స్టేషనువద్దనుంచి కాశ్మీరు మహారాజుగారి భవనానికి వెళ్లారు. వీరక్కడనే బసచేస్తారు. (అ. ప్రె.)

ఆలోచనాంశములు

బొంబాయి, మార్చి 12:—

రేపు మధ్యాహ్నం 12 గంటలకు బొంబాయిలో తాజమహాలుహోటెలులో సంస్థానాధిపతులగదిలో సర్ తేజబహదరుసప్రూగారి అధ్యక్షతక్రింద భారత రాజకీయనాయకులసభ ప్రారంభమవుతుంది. వీరు యేపక్షమునకు చేరినవారు కారు. ఈసభకువచ్చేవారిలో ముస్లిరు వెనుక రాజప్రతినిధికార్యసంఘసభలో సభ్యులుగా వుండినవారు. మాంటు ఫర్డు సంస్కరణాలనాటి కాలంలో శాసనసభ్యులుగాను మంత్రులుగాను వున్నవారు చాలామంది యీ సభకు వస్తారు. ఇటువంటిసభ యిదివర కెన్నడు జరగలేదు. దేశంలో కలిగిన రాజకీయ అవష్టంభనమును తొలగించడమును గురించి వీ రాలోచిస్తారు. ఈలాటి సభను జరపవలె నని సర్ తేజబహదరు సప్రూ సర్ జగదీశ ప్రసాదు గార్లు మొదట ఆలోచించారు. వీరిద్దరు కూడా వెనక రాజప్రతినిధి కార్యసంఘంలో సభ్యులుగావున్నవారే. ఇండియాలో యుద్ధకార్యాలయింకా చాలాబాగాజరగడానికిన్ని దేశంలో పరిశ్రమలు చాలా అధికంకావడానికిన్ని దేశరక్షణం నిమిత్తం గొప్ప యేర్పాటులు జరగడానికిన్ని దొరతనంవారు చేయవలసిన యేర్పాట్ల నన్నిటిని యీసభవారు నిర్ధారణగాను యేకగ్రీవంగాను దొరతనంవారికి తెలియజేస్తారు.

ఈ నాయకు లిదివరకే యీసభకు రాదలచినవారి కందరికిన్ని వివిధ రాజకీయపక్షాలనాయకులకున్ను వుత్తరాలువ్రాసి వారి అభిప్రాయములను తెలుసుకున్నారు.

రేపటి సభకు 30 మంది నాయకులురానున్నారు. రేపు వీరు యిష్టాగోష్ఠిగా మాట్లాడుతారు. రేపటిసభకు ఆహ్వానించబడిన వారిని తప్ప యితరుల నెవ్వరిని విలేఖరులనుకూడా రానీయరు. రేపు చిత్తు తీర్మానాలను సిద్ధపరుస్తారు. ఎల్లుండి సభలో అవి ఆమోదించబడతాయి. ఎల్లుండి సభకు విలేఖరులను రానిస్తారు గాని ప్రేక్షకులను రానీయరు.

1. రాజకీయ అవష్టంభనమును తొలగించుట 2 భారతీయులలో ఆర్డ్రాలైనవారినందరిని సేనలో చేర్చుట సైనిక సంఘంలో భారత రాజకీయ నాయకులకు ప్రాతినిధ్యం.

3. దేశంలో యిప్పుడున్న యుద్ధం ముగిసిన తరువాత చిన్న పరిశ్రమలను చాలా వృద్ధినొందించుట.

4. ఈపనులన్నీ చురుకుగాను అధికంగాను జరుగవలెనంటే రాజప్రతినిధి కార్యసంఘంలో రాజకీయ నాయకులు చాలామంది సభ్యులుగా ఉండవలెను. ముఖ్యమైన శాఖల బాధ్యతను భారతనాయకులకు వశపరచవలెననుట అనే తీర్మానాలు యెల్లుండి సభలో ఆమోదించబడతాయి.

సర్ కున్వారు జగదీశప్రసాద్ గారున్ను ఆహ్వానించబడిన వారిలో కొంత మందిన్నీ బొంబాయికి వచ్చారు. వీరందరు కలిసి యిష్టాగోష్ఠిగా మాట్లాడుతున్నారు. రాజప్రతినిధి కార్యసంఘములో వెనుక సభ్యుడుగా వుండిన సర్ నృపేంద్రనాథసర్కారుగారు యీ వాళ బొంబాయివచ్చారు. ఆహ్వానించబడిన వారిలో 36 మంది తాము సభకు వస్తా మని వ్రాశారు. రావలసిన వారందరు రేపు ఉదయము లోగా బొంబాయి చేరుతారు.

సర్ తేజబహదరు సప్రూగారు రేపు ఉదయం బొంబాయి చేరుతారు. సర్ జోగీంద్ర సింగుగారు కూడా యీ వాళ బొంబాయి వచ్చారు.

డాక్టరు బి. ఆర్. అంబేద్కరు, ఎం. ఎస్. ఆనీ, వి. డి. సావర్కరు, కున్వారు సర్ మహారాజసింగు, పల్లాకిమిడి మహారాజు రావుబహదరు జి. ఏ. నటేశను, సర్ కయిలాస నారాయణ హక్సరు, బరద్వాను మహారాజాధిరాజు, రాజా మహేశ్వరదయాళు, డాక్టరు శ్యామప్రసాద ముఖర్జీ, సర్ పురుషోత్తమదాసు ఠాకుర్దాసు, డాక్టరు. ఆర్. పి. పరంజపి, వి. ఎన్. చందావర్కరు, పండిత హృదయనాథ కుంజ్రు, బి. శివరావు, సర్ కాస్జీ జహాంగీరు, సర్ చిమనలాలు సెటల్వాడు, సర్ జ్వాలా ప్రసాదు శ్రీవాస్తవ, టి.టి. కృష్ణమాచారి, సర్ సులేమాన్ కాసిమిఖా, సర్దారు శాంతసింగు, సర్ గోకులచందు నరాంగు, డి. జి. దల్వీ, సర్ సుల్తాను చినయి, ఫజలు యిబ్రహీం రహీంతులా, డాక్టరు బి.ఎస్. మూంజీ చునీలాలు మెహతా, ఎన్. సి. కెల్కరు, సర్ అర్దేషిరు దలాలు, అంబాలాలు నారాబాయి, సర్దారు బలదేవసింగు. (తాతానగర్, గణపతిసాహీ (సరిహద్దు రాష్ట్రం)గార్లు మొదలైనవారు 36 మంది రేపటిసభలో పాల్గొంటారు. (అ. ప్రె)

★ వ్యాఖ్యలు - విమర్శలు ★

"ముస్లింలీగు నుంచి గానీ, శాసనసభలలో వుండే ముస్లింలీగు ప్రతినిధులనుంచి గాని పాకిస్తాన విధానాన్ని గురించి ప్రభుత్వంవారికి అధికార రీత్యా ఏవిధమైన విజ్ఞాపనా చేయబడి యుండలేదు. అందుచేత పాకిస్థాన సమస్య సజీవమైన సమస్య (ప్రస్తుత సమస్య) కాదు" అని రాజప్రతినిధి హిందూ మహాధ్యక్షులు శ్రీసావర్కారుగారికి వ్రాసిన వుత్తరంలో విశదపరిచాడు. తథాస్తు

* * *

..... అనగా పాకిస్థానము భూస్థాపితం అనట్లేనా?

* * *

అసలీ పాకిస్థానం ఎవరికి పుట్టినబిడ్డో ఈనాటి వరుకూ తేలనేలేదు. ప్రఖ్యాత కవిశేఖరుడు సర్ మహమ్మద్ ఇక్బాల్ దనికి జనకుడని కొందరి నమ్మకం. మహోజ్వల జాతీయభావ సంకలితుడు ఇక్బాల్ కవి ఇలాంటి పైశాచికవిధానాన్ని సృష్టించలవుంటాడా అని చాలామంది సందేహిస్తూనే వుంటారు. కాని, ఈబిడ్డకు అతడు తండ్రి ఐనా, కాకున్నా పాకిస్థానాన్ని అతడొక పీడగానే పరిగణించాడనటానికి నిదర్శనం లేకపోలేదు.

* * *

సర్ మహమ్మద్ ఇక్బాల్ పాకిస్థాన్ విధానాన్ని బలపరిచాడంటూ ఎడ్వర్డు థాంప్సనుగారు 'అబ్సర్వర్' పత్రికలో ఒకవ్యాసం రాశారు. ఇక్బాల్ కవి ఎడ్వర్డు థాంప్సనుకు మిత్రుడే. ఇక్బాల్ కవి "ఆకలి గొన్న, అరాచకంగాపడిపోతున్న నాభారతభూమి"నిగూర్చి విచారిస్తూ, పాకిస్థాన్ విధానం బ్రిటిషు ప్రభుత్వానికీ, హిందువులకూ, మహమ్మదీయులకూ అందరికూడా అనర్థదాయకమే అని అన్నాడట ఎడ్వర్డు థాంప్సనుగారితో.

* * *

"ఐతే మరి మీరలాంటి అనర్థదాయకమైన విధానాన్ని ఎందుకు బలపరుస్తున్నారు?" అని థాంప్సనుగా రడిగారు. "ఏం చేసేది? ముస్లింలీగుకు నేను అధ్యక్షుణ్ణి అవటం చాత ఆవిధానాన్ని బలపరచటం నావిధి" అన్నాడు ఇక్బాల్ కవిశేఖరుడు! కన్న బిడ్డను గురించి జనక తండ్రికి లేని ఉత్సాహం దత్తు తండ్రికి వున్నగారి లోపట్టశక్యం కాకుండా వుంది—ముందొచ్చిన చెవులకంటె వెనకవచ్చిన కొమ్ములు వాడివినట్టు.

* * *

పాకిస్థానంలో జిన్నాగారి విశ్వాసం ఎంత లోతో కనిపెట్టటం కష్టమైనా, ముస్లింలీగు నాయకుడి మొండిపట్టుదలమాత్రం ప్రశంసనీయమని చెప్పకొచ్చు. గత అక్టోబరు మాసంలో జిన్నాగారికి ఎడ్వర్డు థాంప్సనుగారికి జరిగిన సంభాషణా శకలం:

* * *

"రెండుజాతు లేవిటండీ జిన్నాగారూ! ప్రతిరాష్ట్రంలోనూ, ప్రతిపట్టణంలోనూ, ప్రతిపల్లెలోనూ ఒకదానికొకటిపోటీగానా?"

"అవును, రెండుజాతులు. ఒకదానికొకటి పోటీయే 'ప్రతి రాష్ట్రం లోనూ, ప్రతి పట్టణంలోనూ, ప్రతిపల్లెలోనూ. అంతకంటె పరిష్కారమార్గం లేదు."

"అది చాలా భయంకరమైన పరిష్కారం కాదుటండీ, జిన్నాగారూ!"

"ఔను, భయంకరమైందే. ఐనా, అదే పరిష్కారం."

* * *

వైసురాయి హిందూ మహాసభాధ్యక్షుడికి రాసిన లేఖవల్ల పాకిస్థానం భూస్థాపితం కాకపోయినట్టయితే పంజాబు ప్రధాని సర్ సికందర్ హయత్ ఖానుగారు అందుకు తాను కూడా ఒకచెయిసేస్తా నంటున్నాడు. జిన్నా సాహేబుగారికి వ్యవహారం కొంత పట్టుకున్నట్టుంది. మింగనూలేరు, కక్కనూలేరు.

* * *

జిన్నా సాహేబుగారి పాకిస్థానవిధానాన్ని నిరసించినప్పటికి సర్ సికందర్ గారు మొన్న పంజాబుఅసెంబ్లీలో ప్రకటించిన విధానం భారతజాతీయతకు తోడ్పడేది కాదు. ఈ స్కీమునుగురించి ఇప్పుడు విపులంగా చర్చించటం మా వుద్దేశంకాదు గాని లాహోరు (పాకిస్థాన) తీర్మానాన్ని అద్భుతంగా వివరించినందుకు పంజాబు అసెంబ్లీలో ముస్లింలీగు సభ్యులూకు ప్రధానమంత్రిని ప్రశంసించటమే సర్ సికందర్ గారి విధానం పాకిస్థానానికి సన్నిహితబంధువనటానికి సాక్ష్యం.

* * *

సర్. సికందర్ గారి విధానమే ఏకజాతీయతకు విరుద్ధంగావుంటే అతన్నే మేలనిపించాడు డా॥ కట్టమంచి రామలింగారెడ్డి. రెడ్డిగారు సూచించిన పరిష్కారం కాంగ్రెసువారేకాదు పెసరబేసంత జాతీయాశయం మనసులోవుండే ఏ భారతీయుడుగారి అంగీకరించలేడు. ముస్లిం సంరక్షణనుగురించి సర్ సికందరుగారికి లేనిభయం సి. ఆర్. రెడ్డిగారి కెందుకో? దేవుడువరం యిచ్చినా పూజారియివ్వడట!

* * *

సత్యాగ్రహ ఖైదీలకు సంకెళ్లు వేయమని మద్రాసు ప్రభుత్వంవారు స్వప్రేరణగా ప్రకటించినందుకు వారిని అభినందిస్తున్నాం. దేశభక్తులైన సత్యాగ్రహులకు, అందులో తమకైతాము కారాగారవాసం వరించిన అహింసావాదులకు బేడీలు తగిలించటం అవివేకమూ, అపచారమున్నూ. ఇంతటనైనా ప్రభుత్వంవారు తమ తప్పు సవరించుకొన్నందుకు సంతోషం.

* * *

ఇండియా ఫెడరల్ కోర్టు న్యాయమూర్తి సర్ సులేమాన్ గారు సర్ యేంజ్లో ప్రాయంలోనే అకాలమరణం పాలైనందుకు మిక్కిలి చింతిస్తున్నాం. సర్ సాగారు న్యాయవేత్తలే కాక శాస్త్రవిద్యలలో కూడా అసమాన ప్రజ్ఞ కలవారు. లీఫుక్ యూనివర్సిటికి వారు చేసిన సేవలు గణనీయమైనవి. వారి కుటుంబమునకు మా సానుభూతి.

ఇంగ్లండుపై శత్రువిమానదాడి

9 విమానములు ధ్వంసము చేయబడెను

లండన్, మార్చి 13:—

ఇదివర కెన్నడును జరుగని తీవ్రదాడి నేడు బ్రిటనుపై జరిగెను. పండువెన్నెల కాయుచుండుటచే జర్మనులకు మంచి అవకాశము కలిగెను. మెర్సెసైడుపై వారు తమ దాడిని కేంద్రీకరించిరి. కాని దాడికి తగినంత నష్టము కలుగలేదు. 9 శత్రువిమానములు పడగొట్టబడెను. బ్రిటిష్ ఫైటర్లు, విమానవిధ్వంసక శతఘ్నులు బాగుగా పనిచేసెను. సముద్రము మీదన, భూమిమీదను శత్రువిమానములకు యిబ్బందులు కలుగజేయబడెను. దేశములోని యితర ప్రాంతములలో నచ్చటచ్చట బాంబులు వేయబడెను. కాని నష్టము జరిగినట్లు తెలియలేదు.

ఇండో-చైనా వాగ్దానం

జపానుకు విరుద్ధంగా ఇతరదేశములతో వ్యవహరించదు

ఇండో-చైనాపత్రికల విచారము

టోకియో, మార్చి 12:—

తాయిలాండు ఫ్రెంచి ఇండోచైనాల మధ్య సంధి సంతకమగునపుడు, ఆ రెండు దేశములు జపానుకు ఒకవాగ్దానము చేసెను. రాజకీయముగాను ఆర్థికముగాను సైనికపు టాపంబడికలద్వారాను ఇతర దేశములతో సహకారముచేయుటద్వారా జపానుకు ఆ దేశములకు వైరము లేర్పించుపని చేయకుండుట ఆవాగ్దానముయొక్క సారాంశము. వాగ్దానము లిఖితరూపముగా జపాను విదేశాంగమంత్రి యగు మట్సుకాగారి కొసగబడెను.

సంధి సమయమున కుదిరిన షరతులు తర్వాత మార్చుటకు వీలుండదని మట్సుకాగారు చెప్పిరి.

ఫ్రెంచి ఇండో-చైనా పత్రికల విచారము

సెయిగాను, మార్చి 12:—

'లీ ఒపినియను' అను పత్రిక సంధికి అసమ్మతి తెలుపుచు ఇట్లు వ్రాసెను:— "మా కిది విచారసమయము. సంధిమూలంగా ఫ్రెంచి ఇండో-చైనా ఎట్టిసురక్షపాలకునో పేటెయినుగా! రూహించుకొనవలయును. విధిలేక నేడొడంబడినను, సమయము వచ్చినపుడు ఈ సంధిని భగ్నము చేసి న్యాయము అమలు జరుగునట్లు చర్య తీసికొనగలము." (రూటరు)

మట్సుకాగారు ప్రయాణమగుట

టోకియో, మార్చి 12.—

జపాను విదేశాంగమంత్రి యగు మట్సుకాగారు 11 గురు ఉద్యోగులతో కలసి జర్మనీకి పయనమైరి.

ప్రపంచసంధి యెట్లు కుదురునను విషయమున తమ అభిప్రాయములను ఇటలీ జర్మనీలకు తెలియజేతుమని వారు చెప్పిరి.

• జర్మనీ, ఇటలీ, జపానులు సమష్టిగా యుద్ధముచేయు కార్యక్రమము నిర్ణయమగునన్నట్లుగా జర్మనీ పత్రికలు వ్రాయుచున్నవి.

జపాను పత్రికలు ఈ ప్రయాణము కుక్కవ ఫలప్రదము కాదనియు, బ్రిటను మొదలగు దేశములు అనవసరముగా అపోహపడుననియు వ్రాసెను. జపానులో ప్రముఖ పత్రికయగు ఆసాహిషిన్బాంగూవ ఇట్టి అభిప్రాయమునే వ్యక్తపరిచినది.

జర్మనీకి ఫ్రెంచిసహాయము

అనాక్రమిత ఫ్రాన్సులో యుద్ధసామగ్రి ఉత్పత్తి

దండయాత్రకు పడవల నిర్మాణంకూడా

డబ్లిను, మార్చి 13:—

మొరాకో ఫ్రెంచి స్థానములు ఫ్రెంచి ప్రభుత్వము జర్మనీపరం చేయలేదని బిబీసీ రేడియోలో తెలుపబడినది.

యుద్ధసామగ్రి ఉత్పత్తి

లండను, మార్చి 12:—

బ్రిటిషు దిగ్బంధనము భగ్నంచేసి, ఫ్రెంచి ఆహారనాలను జీనడిపిస్తానని అడ్మిరల్ డార్లాన్ బెదరించిన వెనువెంటనే, జర్మనీకి యుద్ధ సామగ్రిని అనాక్రమిత ఫ్రాన్సుతయారు చేస్తున్నదని నమ్మకమైన భోగట్టా వచ్చినది. విమాన భాగములు, టాంకుల భాగములు, అల్యూమినం భాగములు, మరుగుండు సామగ్రి మోటారు పడవలను కొన్ని కంపెనీలు జర్మను హైకమాండువారి ఉత్తరువు ప్రకారం తయారు చేస్తున్నవి; అని ఇవాళ బ్రిటిషు ఆర్థిక యుద్ధమంత్రి వర్గంలో తెలిపారు.

ఇంగ్లాండుపై దండయాత్రకు హిట్లరు విని యోగింపదలచుచున్న కొన్ని పడవలుగూడ ఫ్రెంచివారిచే తయారుచుండవచ్చును.

ఉత్తరాఫ్రికానుండి వచ్చు పప్పులు, నూనె, కొబ్బెర, గంధకపుస్తువులు, నేరుగా మార్సెయిల్సునుండి జర్మనీకి పంపేటట్లు చూడడానికి జర్మను, ఇటాలియను ప్రతినిధులు మార్సెయిల్సులో నున్నారని తెలుస్తున్నది.

అడ్మిరల్ డార్లాను ప్రకటన ఇక్కడ వాషింగ్టనులోకూడ ఆలోచింపబడుచున్నది.

అనాక్రమిత ఫ్రాన్సులో నూటికి 90 మంది బ్రిటిషుపక్షంగా నున్నారు. వారికి ఆహారసంపోషణకు బ్రిటను ఏర్పాటు చేస్తుంది. కాని, దానిని ప్రజలే తిని, జర్మనీకి ఘోనివరనే గారంటీ కావాలన్నారు. అది ఇంతవరకు రాలేదు.

రెండెల్ గారిని హత్యచేయు ప్రయత్నము

టర్కీ-హోటలులో గొప్ప బాంబు ప్రేలుడు

వైద్యోగమువల్ల అపాయము తప్పినది

టర్కీ బ్రిటనులకు వైరము కల్పించుటకు జర్మనులు చేసినకుట్ర

బల్గేరియాలో బ్రిటిషు రాయబారియగు రెండెల్ గారు అచ్చటనుండి టర్కీకివచ్చి ఇస్టాంబుల్ పట్టణములో పేరా ప్యాలెస్ హోటలులో విడిసినపుడు వారి సిబ్బందివద్ద గల ట్రంకులలో ఒకదానిలోనున్న బాంబు ప్రేలి ముగ్గురు మరణించిరి. 22 మంది గాయపడిరి.

జర్మనుల కుట్ర

బల్గేరియా ముఖ్యపట్టణమగు సోఫియానుండి రెండెల్ గారు తమ సిబ్బందితో బయలుదేరునపుడే శత్రువులు వారిసామగ్రిలో, బాంబులుంచిన ట్రంకులను చేర్చియుందురని విచారణపై టర్కీ ప్రభుత్వము తేల్చినది. టర్కీమీద బ్రిటనుకు అనుమానముకల్పించి రెండుదేశములకును పరస్పరవైమనస్యము సృష్టించుటకు జర్మనులే బాంబులుగల ట్రంకులను సామానులలో కలిపియుందురని న్యూయార్కు టైమ్సుపత్రికయొక్క విలేఖరి వ్రాసెను.

టర్కీ ప్రభుత్వ ప్రకటన

ఇస్టాంబుల్, మార్చి 12:—

టర్కీ ప్రభుత్వము బాంబుప్రేలుడు ఉదంతమును గురించి ఈ క్రింది ప్రకటన చేసినది:—

"డెండెల్ గారును వారికార్యాలయపు సిబ్బందియు సోఫియాలోనున్నప్పుడే వారి సామానులలో బాంబులు గల రెండు ట్రంకులు దూర్చబడెను. ఇతర సామానులతోపాటు వారితోకూడ రైలులో ఈ ట్రంకులు ఇస్టాంబుల్ చేరుకొనెను. వారు పేరా ప్యాలస్ హోటలులో అడుగుపెట్టిన కొలది నిమిషములకే ఒక ట్రంకులోని బాంబు ప్రేలినది. ముగ్గురు మరణించిరి. 22 మంది గాయపడిరి.

బాంబుఉన్న మరియొక ట్రంకును తీసికొని రెండెల్ గారి సిబ్బందిలో కొందరు మరియొక హోటలులో విడిసిరి. పేరా ప్యాలెస్ హోటలులో ట్రంకులలో బాంబు ప్రేలినదని వినగానే ఈహోటలులోనున్నవారు తమ దగ్గరనున్న ట్రంకును తెరిచిచూచిరి. లోపల ప్రేలుడు వస్తువు కానవచ్చెను. వెంటనే రసాయనిక పరిశోధకుని కియ్యగా దానిని పరిశీలించి, తన దగ్గరనున్న సాధనములను ఉపయోగించి దానిని నిరుపయోగమొనరించెను.

పేరా ప్యాలెస్ హోటలులో ప్రేలుడు నుగురించి టర్కీ పోలీసువారింకను విచారణ చేయుచున్నారు.

వివరములు

బల్గేరియాలో రెండెల్ గారి కార్యాలయములో సైనికాధికారికి కార్యదర్శిగా నుండిన ఎల్లిస్కన్యకు బాంబు దెబ్బతగిలి వెంటనే మరణించినది. ఆర్మ్స్ట్రాంగుకన్య గూడ మరణించెను.

దైవవశాత్తు రెండెల్ గారికి మాత్రము ఎట్టి అపాయము కలుగలేదు. గాయపడినవారిలో ఏడుగురు బ్రిటిషువారు. వారిలో రెండెల్ గారి కార్యాలయముయొక్క సిబ్బందికి సంబంధించిన వారిద్దరు. టర్కీలోని బ్రిటిషు రాయబారి కార్యాలయముయొక్క సిబ్బందికి చెందినవారిద్దరు.

బాంబుప్రేలుడుకు హోటలు నేలగచ్చు బద్దలై పోయినది.

న్యూయార్కు, మార్చి 12:—

అమెరికను పత్రికయగు న్యూయార్కు టైమ్సుకు ఇస్టాంబుల్ నుండి వచ్చినవార్త.

బల్గేరియాలో ప్రభుత్వాధికారులు బ్రిటిషురాయబారి యొక్కయు వారిసిబ్బంది యొక్కయు సామానులను పరిశీలించునపుడు ఈబాంబులు గల ట్రంకులు సామానులలో కలుపబడి యుండును. ఐతే, బల్గేరియాలో జర్మనులే ఈపని చేశారో, లేక రెండెల్ గారు టర్కీవచ్చిన తర్వాత టర్కీలోని అరాచకులే ఇట్టి పనిచేశారో ఇంకను స్పష్టముగా నిర్ధారణకాలేదు. హోటలు నేలగచ్చు చెదిరిపోయి, కిటికీల అద్దపు తలుపుల తునుకలు, విరిగిన ట్రంకు ముక్కలు వీధిని నింపివేసినవి. గాయపడిన బ్రిటిషువారి పేర్లు:—

"ఇస్టాంబుల్ పటణమునకు బ్రిటిషురాయబారిగానున్న జార్జి పేటర్ గారు. ఇస్టాంబుల్ చర్చిలో పాస్టరుగా పనిచేయుచున్న రెవరెండ్ బెల్ గారు, బల్గేరియాలో రెండెల్ గారి కార్యాలయములో ప్రధాన కార్యదర్శియగు జేమ్సులాంబర్టు. సంక్షిప్త విశేషములు గా నుండిన నోరాస్టర్న్ కన్యగారలు. ఇస్టాంబుల్ పట్టణములో సహాయ రాయబారిగానున్న వేడ్ గారు, సోఫియాలో బ్రిటిషు కౌన్సలు జనరలుగా నుండిన హెచ్. ఎ. బక్మెల్ గారు."

టర్కీ దేశీయులార్గురు మరణించిరని కొన్నివార్తలలో గలగు.

పోలీసువారు హోటలు పరిసరములను జాగ్రత్తగా పరిశీలించుచున్నారు. విదేశీయులను తీవ్ర పరిశీలనకు లోనుజేయుచున్నారు. ఇది బ్రిటను టర్కీలకు అనుమానము శత్రుత్వము కలిగించుటకు బల్గేరియాలోని జర్మనులు [illegible] పత్రికకు [illegible] వ్రాసెను [illegible] ఈ పని చేసియుం[illegible]

కీల్ యుద్ధనౌకా స్థావరముపై దాడి

మంగళవారం నాటిరాత్రి బ్రిటిషు విమానచర్యలు

బ్రెమెన్ హెవెన్ వగైరా స్థానములపై బాంబులువేయుట

లండను, మార్చి 12:—

బ్రిటిషుబాంబర్లు కీల్ యుద్ధనౌకా స్థానముపై మంగళవారం రాత్రి జయప్రదంగా దాడి జరిపిన వని విమాన మంత్రివర్గం వారు తెలిపారు. ప్రేలుళ్ల వెలుతురు, పెద్దమంట బ్రిటిషు వైమానికులకు కనబడినవి.

బ్రెమెన్ హెవెనుడాకులు, వాయవ్య జర్మనీలో రెండు విమానాశ్రయములపైన గూడా బాంబులువేయబడినవి. మంగళవారం పగలు ఆక్రమిత హాలెండు పైకికూడా బ్రిటిషు విమానములువెళ్లినవి. ఒంటరి బ్రిటిషు విమానములు రాటర్డాంలోని మానే యంత్రశాలను, యుట్రెటి దగ్గర ఒక ఫాక్టరీపైనదాడి జరిపినవి. వివరములు తర్వాత తెలియును.

మంగళవారం రాత్రి బ్రిటిషు విమానములు వాయవ్య జర్మనీలోని మిలిటరీ లక్ష్యములపై దాడి జరిపిన వని న్యూయార్కుకు బర్లిను నుండి వార్త వచ్చింది.

సోమవారంరాత్రి

కొద్దిపాటి బ్రిటిషు బాంబర్లు సోమవారం రాత్రి పశ్చిమజర్మనీపైనను, శత్రువు ఆక్రమించిన రాజ్యంలోని దండయాత్రా రేవులపైనను దాడి జరిపినవి. ఇవాళ లండనులో తెలిసింది.

రోడ్సు లంకపై బ్రిటిషు దాడి

'మారిట్జా, కలాటోలో మంటలు రేగుట

అనేక శత్రువిమానాలు పాడగుట

లండను, మార్చి 12:—

వరసగా రెండోరాత్రి, అనగా మంగళవారం రాత్రి, బ్రిటిషు బాంబర్లు రోడ్సు లంకపై తీవ్రంగా దాడి జరిపినవి. అనేక బాంబులు వేసినవి. మారిట్జా, కలాటోలో మంటలు రేగినవి. అక్కడక్కడ నిలచియుండే అనేక శత్రువిమానాలకు విస్తారమైన నష్టం కలిగినది. బ్రిటిషు విమానాలన్నీ చెడిపోకుండ తిరిగివచ్చినవి.

దురని అనుమానించుటకు వీలుగా, వెంటనే ప్రేలనట్టియు, సరిగా రెండెల్ గారు టర్కీకి పోయిన తర్వాత ప్రేలనట్టియు బాంబులను ట్రంకులలో నుంచిరి.

బాంబులుంచిన ట్రంకుపెట్టెలు మొత్తము మూడనియు వీటిలో ఒకటితప్ప తక్కిన రెండు ప్రేలలేదనియు విచారిలో తెలియుచున్నది.

ఇద్దరు పోలీసుల మరణము

ఇద్దరు పోలీసువారు, ఒక హోటలు పనికత్తె గూడ మరణించిరి.

రెండెల్ గారి ప్రకటన

రెండెల్ గారిట్లు తెలిపిరి:— నేను సామానులు సద్దుకొనుచుండగా గుండెపగులునట్టి ప్రేలుడుధ్వని వినబడెను. కట్టడము కూలునేమో అను భ్రాంతికలిగెను. నా కూతురుకు ఏమి మూడినదో అని మేడమీద నుంచి క్రిందకుపోయి చూచితిని. ఆమె సురక్షితముగా నుండెను. మరణించినవారికి గాయపడినవారికి సానుభూతి తెలుపుచున్నాను."

రెండెల్ గారిని బల్గేరియా ప్రభుత్వము వారు చాలా గౌరవముగానే చూచిరి. రెండెల్ గారు టర్కీ సరిహద్దువరకు బల్గేరియా రాజ [illegible] పాంతైలు మీద నే [illegible]

బ్రిటనుపై శత్రువిమానదాడి

బకింగుహాం రాజభవనము దగ్గర మూడు బాంబులుపడుట

ఇటీవల కార్డిఫ్‌లో విస్తారమైననష్టము గలుగుట

లండను, మార్చి 12:—

ఇవాళ రాత్రి బ్రిటనుపై దాడి జరుపయత్నించుచుండగా, ఒక నాజీవిమానము మండుతూ కూలునట్లు చేయబడినది. లండను ప్రాంతంలో కొన్నిమార్లు శతఘ్నులు అతి భీకరంగా మ్రోగినవి. గత యుద్ధవిరులు ఈ మ్రోతను ఆనాటి నేలఫిరంగుల భయంకర శబ్దమునకు పోల్చిరి. ఇలాంటివి యింతకుముందు బ్రిటనుపై దాడుల సమయమున వినబడనందున, భూరక్షణలలో మరికొన్ని క్రొత్త విశేషములు చేర్చబడి యుండవచ్చును.

బకింగుహాం రాజభవనంవద్ద బాంబులు

ఇటీవల ఒకదాడిలో బకింగుహాం రాజభవనంపైన బాంబులు వేయబడినవని బయటపెట్టబడినవి. మూడు బాంబులు రాజభవనం దగ్గర పడినవి. కాన్‌స్టిట్యూషన్ హిల్లు (మెట్ట)అడుగున తోటద్వారమునకు సమీపమునున్న రాజభవనం ఉత్తరగేటులో నివాసమును ఒక బాంబు నాశనంచేసినది. అనేక పెద్ద రాతిస్తంభములుకూడ కూలిపోయినవి. ఒక పోలీసువానికి ప్రాణాంతకమైన గాయములైనవి. ఆ నివాసంలో నుండి కాపలావాడు, అతనిభార్య ఆశ్రయస్థానములో నుండగా, బాంబుపడి అతనియిల్లు కూలిపోయినది. మరి రెండు బాంబులు రాజభవనం ముందరి ప్రాంగణమునపడి, పెద్ద కన్నములు కలిగించినవి.

కార్డిఫ్‌లో నష్టము

ఇటీవల కార్డిఫ్‌పై శత్రువిమానములు దాడి జరిపినప్పుడు, వేల్సులో పెద్ద ఆస్పత్రియైన రాయల్ ఇన్ఫర్మరీ కూడ పాడయిందని ఇవాళ బయటపెట్టినారు. విమానదాడులలో గాయపడినవారికి వైద్యులు చికిత్స చేయుచుండగా, పెద్ద శస్త్రమందిరములో శస్త్రచికిత్సలు జరుగుచుండగా, బాంబుపడి అది తుత్తునియలైనది. కాని మరే యితర జననష్టం కలుగలేదు. సెంటు డేవిడ్ కాథలిక్ కేథెడ్రలుగూడ విస్తారంగా పాడయింది.

సోమవారంరాత్రి

7 జర్మనువిమానాలను కూల్చుట

జర్మనువిమానములు సోమవారంరాత్రి పోర్టుస్మత్ ప్రాంతమున కేంద్రీకరించి, ఏడింటిని పోగొట్టుకొన్నవి. మంగళవారంరాత్రి దక్షిణతీరాలలో అక్కడక్కడ బాంబులువేయుటకు విమానప్రవాహమును పంపిరి. సౌత్టంటు, తూర్పుతీరాల ప్రాంతమున ఒక హెంకెల బాంబరు కూల్చబడినట్లు, ధ్రువపడినది. దానిలో వైమానికులు మగ్గురిని విమానం మునిగిపోయిన తర్వాత రబ్బరు పడవ నుండి రక్షించిరి. పడమటి మిడ్లాండ్సులో విస్తారభాగంపైకి జర్మను విమానాలు చిన్నజట్లుగావచ్చి బాంబులు వేసినవిగాని ప్రమాదకరమైన సంగతులు ఏమీ జరగలేదు. విస్తృతభాగములలో వేయబడిన వందలాది చిచ్చుబాంబులను కాపలావారు బహుమానుణంగా చల్లార్చిరి. పెద్ద ప్రేలుడు బాంబులవల్ల, ముఖ్యంగా ఒక పట్టణంలో, చాలా జనహాని కలిగినది.

జర్మనీని ప్రతిఘటించుటకు యుగోస్లేవియా నిశ్చయము?

యుగోస్లేవియాకు జర్మనీబెదరింపు

రుమేనియాలో జర్మను ప్రభుత్వము?

ఆంటోనెస్కూగారి లొంగుబాటు జర్మనీకి చాలా లేదు

జర్మనీ బెదిరింపు

బెర్లిను, మార్చి 12:—

జర్మనీకి యుద్ధములో హృదయపూర్వకముగా తోడ్పడనిచో, యూరోపులో జర్మనీ ఏర్పరచు నూతనవ్యవస్థలో, జర్మనీ మిత్రదేశము లనుభవించు హోదాను, యుగోస్లేవియా అనుభవింపజాలదని జర్మనీ యుగోస్లేవియాకు హెచ్చరిక రూపముగా తెలియజేసెను.

యుగోస్లేవియా తనమాట వినునట్లుచేయుటకు జర్మనీ పెట్టుచున్న నిర్బంధము నానాటికి హెచ్చుచున్నను యుగోస్లేవియా ప్రజలు చాలా సంతసముగా నున్నారు.

యుగోస్లేవియా నిశ్చయము

తమ స్వాతంత్ర్యమును జర్మనీ ఏవిధముగానైన భంగపరుపజూచుచో తమ ప్రభుత్వము ప్రతిఘటించుటకు నిశ్చయించినదని వారు చెప్పుచున్నారు. వారి సంతసమునకి ప్రభుత్వనిశ్చయమే కారణము. జర్మనీ పంపిన హెచ్చరికను యుగోస్లేవియా విదేశాంగ మంత్రి పరిశీలించి రీజెంటుపాల్ గారికి తెలియజేసెను. తరువాత యుగోస్లేవియా ప్రభుత్వము చర్చలు చేసెను.

ఎటువైపును చేరక తమ దేశముయొక్క తాటస్థ్యమును సంరక్షించుకొనుటకు యుగోస్లేవియాప్రభుత్వము నిశ్చయముగా నున్నట్లు స్పష్టమగుచున్నది.

రుమేనియాలో జర్మనుల ఎత్తు

న్యూయార్కు, మార్చి 12:—

రుమేనియాలో ఆంటోనెస్కూగారి మంత్రివర్గముపట్ల జర్మనీకి అసంతృప్తి కలిగినదనియు, త్వరలో మరియొక మంత్రివర్గమును జర్మనీ ఏర్పాటుచేయవచ్చుననియు, దేశములో జర్మనీ ప్రతికూలురను అణచివేయగల మంత్రివర్గము దొరకనిచో జర్మనీ జర్మను ప్రభుత్వమునే రుమేనియాలో ఏర్పాటు చేయుననియు న్యూయార్కు హెరాల్డుట్రిబ్యూను పత్రికకు బెర్లిను నుండి వార్తవచ్చినది. రుమేనియాలో నూటికి 90 మంది బ్రిటిషువారిపట్లనే సానుభూతిగలరు.

ఆల్బేనియా

మసులోనీ యుద్ధరంగ పర్యవేక్షణ

బ్లాకుషర్టు యువకులను గ్రీకులకు బలియిచ్చుట

ఇంతవరకు లక్ష ముప్పదివేలు జననష్టము

మంగళవారంనాడు 5 ఇటాలియను విమానములు కూలుట

ఏథెన్సు, మార్చి 13:—

ఆల్బేనియా కేంద్ర యుద్ధరంగమునందు మసులోనీ స్వయంగా వచ్చియున్నాడన్నందుకు రుజువు ఉన్నది. గత మూడుదినములు ఇటాలియనులు జరిపిన బదులు పోటుకు ఉత్తరువులను అతడే యిచ్చెనని అనుకొంటున్నారని, గ్రీసు అధికార ప్రతినిధి బుధవారంరాత్రి తెలిపెను. ఈ ఇటాలియను యత్నములు బహుశా కొన్ని విజయవార్తలను శనివారంనాడు మసులోనీ తిరిగి వెళ్లేటప్పుడు తీసుకొనిపోవుటకని అనుకొంటున్నారు.

పర్యవేక్షణ

లండను, మార్చి 12:—

గత అయిదుదినములుగా మసులోనీ ఆల్బేనియాలో యుద్ధ ప్రక్రియలను పర్యవేక్షణ జేస్తూ ఉన్నాడని బుధవారం రాత్రి ఏథెన్సు రేడియో తెలిపినది. శనివారంనాడు అతడు రోముకు తిరిగి వెళ్లునట.

పెద్దపోటు

ఆల్బేనియా యుద్ధరంగ మధ్యభాగమున 12 మైళ్లు పొడుగున ఇటాలియనులు మంగళవారం చేపడిన పెద్దపోటు ప్రారంభించారు, అని గ్రీసు ప్రచార మంత్రివర్గం ప్రకటించిన సంగతి ఏథెన్సు రేడియోలో బుధవారంరాత్రి తెలుపబడినది.

అంతకుముందు మూడుదినాలు ఇటాలియనులు బదులుపోటులు యత్నించినతర్వాత ఈ పెద్ద యత్నం జరిగింది.

ప్రతిచోట ఇటాలియనులకు అపారమైన నష్టములు కలిగినవి. గ్రీకులు వారిని తరిమిరి. ఒక్క అంగుళం భూమిని కూడ గ్రీకులు పోగొట్టుకొనలేదు. ఆ ప్రాంతమునందంతటా యుద్ధము అనేక ఘంటలనేపు అతి తీవ్రంగా జరిగినది. గ్రీకు శతఘ్నులు దగ్గరనుండి తీవ్రంగా పనిచేయుటవల్ల శత్రువుయొక్క చిక్కులు ఎక్కువైనవి. గ్రీకులు పట్టుకొన్న స్థలములన్నీ గట్టిగా రక్షింపబడినవి. సున్నీలతో పొడుస్తూ ఇటాలియనులను వెనకకు తరిమిరి.

బ్లాకుషర్టులను బలియిచ్చుట

ఏథెన్సు, మార్చి 12:—

మసులోనీ పొగడుచుండిన ఇటాలియను బ్లాకు షర్టు యువకులను సరియైన శిక్షణ లేకుండ మధ్య ఆల్బేనియాలో గ్రీకులకు బలిగా పంపబడుచున్నారు ఈ యువకులను ఆ విధంగా కబేళాకు పంపునట్లు పంపుట తనకు అసహ్యము కలిగించినదని ఒక గ్రీకు మేజరు తెలిపెను. ఇటీవల యుద్ధరంగమునకు వచ్చిన యువకులు మరఫిరంగుల అగ్నికి అడ్డంగావచ్చి, నాశనమైపోతూ, తమకు శిక్షణలేదని బుజువు పరిచారు. 60 అడుగుల లోతు, 1500 అడుగుల వెడల్పుగల ఒక పెద్దగోయి వారి శవాలతో నిండిపోయింది.

మధ్యరంగంలో ఇటాలియనులు ఆత్మహత్యాకరమైన బదులుదాడులు జరుపుతున్నారు. యుద్ధములో విసుగెత్తిన అనేకమంది ఖయిదీలు గ్రీకులకు పట్టుబడుచున్నారు. ఇటాలియను బ్లాకుషర్టు పటాలములు ముఖ్యమైన మెట్టలు పట్టుకొన బయలుదేరి, ముందట గ్రీకు శతఘ్నుల అగ్ని నెదర్కొనక లేక, వెనక తమ శతఘ్నుల అగ్నికి తాళలేక, రెండు అగ్నుల మధ్యబడి నాశనమై పోయినవి. ఇప్పుడు పట్టుకొన్న ఖైదీలలో 20 మంది ఉద్యోగులు, నేపిల్సు విశ్వవిద్యాలయ ప్రొఫెసరుతో సహా, ఉండిరి. విద్యామంత్రి బొట్టాయి తనతో కూడా పోరాడుచుండ ప్రాణాంతకముగా గాయపడెనని ఆ ప్రొఫెసరు ధ్రువపరచెను.

ఆబొట్టాయి కాదు

రోము, మార్చి 12:—

ఇటీవల ఆల్బేనియా యుద్ధములో పాసిస్టు విద్యామంత్రి, బొట్టాయి, కార్పొరేషన్సు సహాయమంత్రి కియాసెట్టి హతులైరని వార్త వచ్చింది. ఆవార్త నిజంకాదు. అని అధికారప్రకటన చేయబడినది. ఇద్దరు మంత్రులు మంచి ఆరోగ్యములో నున్నారు. బొట్టాయి అనే మేజరును గ్రీకులు పట్టుకొన్నారు. అతనికిని విద్యామంత్రికిని సంబంధమేలేదు.

5 శత్రువిమానములు కూల్చబడుట

ఏథెన్సు, మార్చి 12:—

మంగళవారంనాడు ఆల్బేనియా మధ్యరంగమున బ్రిటిషు పోరాటవిమానములు అయిదు శత్రుపోరాటవిమానములను కూల్చినవి. ఇంకా చాలావాటికి నష్టం కలిగినవి. అని గ్రీసులో బ్రిటిషు ప్రధానస్థానమువారు బుధవారం ప్రకటించిరి. ఈచర్యలోగాని, మరి ఇతరచర్యలోగాని బ్రిటిషు విమానాలేమి నష్టంకాలేదు.

బ్రిటిషు బాంబర్లు పెపేలీనికి ఉత్తరమున ఇటాలియను సైన్యములు, మోటారు బండ్లపై బాంబులు వేసినవి.

1,30,000 వేల ఇటాలియనుసైన్యనష్టము

లండను, మార్చి 13:—

ఆల్బేనియాలో మొత్తం ఇటాలియను సైన్యనష్టము 1,30,000 అని ఇటీవల పట్టుకొనబడిన ముగ్గురు పెద్ద ఇటాలియను సైనికోద్యోగులు ధృవపరచిరి.

గ్రీకు అస్పత్రి నావకు నష్టము

లండను, మార్చి 13:—

బుధవారంనాడు ఇటాలియను విమాన మొకటి బాంబులు వేసినందున గ్రీకు అస్పత్రినావ సాక్రటీసుకు కొంతనష్టము కలిగిన దని గ్రీకునౌకామంత్రివర్గంవారు తెలిపిరి. ఆసంగతి ఏథెన్సురేడియో ప్రసారించినది. సాక్రటీసుకు స్పష్టంగా రెడ్‌క్రాసు గుర్తు ఉన్నది.

900 అడుగుల ఎత్తు నుండే ఆ జలవిమానం మూడు బాంబులు వేసినది. అన్నీ నావ దగ్గర పడి, డెక్కుకు స్వల్పనష్టం కలిగినది.

త్రేసు క్రొత్తగవర్నరు

ఏథెన్సు, మార్చి 12:—

త్రేసుకు తాత్కాలిక గవర్నరుగా క్రొత్తగా నియమింపబడిన కోట్జియస్, ఇన్నాళ్లు ఏథెన్సు గవర్నరు. వారల్లా రేపు చేరును. ఆరేడు స్థానిక అధికారులకు ఇచ్చిన ఉత్తరువు అర్థవంతముగ నున్నది. తమ ధర్మము నిర్వర్తించవలెనని వారిని అతడు కోరెను. రొష్ట్యమును ప్రతిఘటించుటకు ప్రభుత్వము దీక్షతోనున్న సంగతి తెలిపెను.

స్పెయిను-జర్మనీ మైత్రి

సూనరుగారి ప్రకటన

మాడ్రిడ్‌లో జర్మనుప్రదర్శన ప్రారంభము

మాడ్రిడ్, మార్చి 13:—

జర్మను రాయబారి ఇక్కడ ఒక జర్మను ప్రదర్శనమును ప్రారంభించునప్పుడు మాట్లాడుచూ, స్పెయిను, జర్మనీలకు గల మైత్రిగురించి సీనరు సూనరు (స్పెయిను విదేశాంగమంత్రి) గట్టిగా నొక్కి చెప్పినాడు. స్పెయిను, జర్మనీవారు గొప్ప ప్రజలు వారి జాతీయ స్వత్వము విషయమున వారికి అన్యాయం జరిగింది. అందువల్ల స్నేహంకలిగింది. మూడు సంవత్సరాలుగా నేను స్పెయినుపత్రికలబాధ్యత వహించినాను. అందువల్ల ఈ స్నేహభావమును రుజువు పరుచుకొనుటకు పత్రికలలోని వ్రాతలను ఎత్తిచూపగలను అని సూనరుగారు చెప్పారు.

మాల్టాపై మంగళవారంరాత్రి దాడి

మాల్టా, మార్చి 12:—

మంగళవారంరాత్రి ఇక్కడ అనేకభాగాలపై జరుపబడిన విమానదాడిలో 18 మంది సివిలియనులు హతులైరి. 19 మందికి ప్రమాదకరమైన గాయము లయినవి. ఒక భాగంలో ఆస్తికి చాలానష్టం జరిగింది. బుధవారం ఉదయం మాల్టా సమీపానికి శత్రువిమానాలు రెండుమార్లు వచ్చినట్లు తెలుస్తున్నది.

అరువుకవులు చట్టమునకు చర్చిలుగారి కృతజ్ఞత

"ప్రజాస్వామిక రక్షణకు మాగ్నాకార్టావంటిది"

చట్టముప్రకారం బ్రిటనుకు సహాయం చేయుటకు బ్రహ్మాండమగు డబ్బుమొత్తములు

సోమవారం వాటిపై చర్చ

అరువుకవులు చట్టముప్రకారం, అరువుగా యుద్ధసామగ్రిని ఆహారపదార్థములను బ్రిటనుకును ఇతర ప్రజాస్వామిక దేశములకును పంపునిమిత్తము, అమెరికా సంయుక్తరాష్ట్రములలో ఆ వస్తువులను కొనుటకును, ఈ చట్టము ననుసరించి ఇతర సహాయచర్యలను తీసికొనుటకును తమకు వలయు డబ్బుమొత్తములను రూజ్వెల్టుగారు బిల్లు రూపంగా ఆ దేశపు పార్లమెంటుసభలలో చర్చకు పెట్టుచున్నారు. బిల్లును త్వరలో నెగ్గించవలసినదని వారు తెలియజేసిరి.

బ్రహ్మాండమగు డబ్బు మొత్తములు

మొత్తము వారు కోరునది, 700 కోట్ల డాలర్లు. వీటిలో 200 కోట్ల డాలర్లు విమానములను విమానభాగములను కొని పంపుటకు 62 కోట్ల 20 లక్షల డాలర్లు నావలు బోట్లు నావలభాగములు పంపుటకు.

అమెరికా సంయుక్తరాష్ట్రముల రేవులలో బ్రిటిషు యుద్ధనావలను మరమ్మతు చేయుటకును, ఇతర యుద్ధసామగ్రిని మరమ్మతుచేయుటకును 20 కోట్ల డాలర్లు.

ఈ బిల్లుపై ప్రతినిధులసభయొక్క స్థాయిసంఘము సాధ్యమైనకొలది తన విచారణను సోమవారంలోగా పూర్తిచేసి తన అభిప్రాయము తెలుపును. సోమవారమో మంగళవారమో ప్రతినిధులసభలో బిల్లు చర్చకు వచ్చును.

చర్చిలుగారి కృతజ్ఞత

"ప్రజాస్వామిక ప్రభుత్వపద్ధతిని వెనుక మాగ్నాకార్టా పదిలమొనరించెను. నేడి అరువుకవులు చట్టము దానిని రక్షించుచున్నది. కాబట్టి ఈ చట్టమును నేటికాలపు మాగ్నాకార్టాగా భావించవచ్చును. నాగరికతను రక్షించుటకు ఎట్టిపరిస్థితులు అమలులో నుండవలెనో నోటితో చెప్పవేగాక, అట్టి పరిస్థితులు నెలకొనునట్లు పాటుపడుటకు తగిన చర్యలు తీసికొనుచు ఇతర ప్రజాస్వామిక దేశములకు అమెరికా సంయుక్తరాష్ట్రములు మార్గదర్శకమైనది." అని చర్చిలుగారు పార్లమెంటులో పలికిరి.

చర్చిలుగారి ఉపన్యాసం

లండను, మార్చి 12:—

అరువుకవులు బిల్లు చట్టమగుటను గురించి బ్రిటిషు ప్రధాని చర్చిలుగారు బ్రిటిషు పార్లమెంటుకామన్సుసభలో ఇట్లు ప్రసంగించిరి:—

"చిన్నదేశములు పెద్దదేశములు, తమ భద్రతకు స్వాతంత్ర్యమునకు భంగము కలుగనను భయములేకుండ కాలము గడుపునట్టి వ్యవస్థ ప్రపంచములో తిరిగిచెలయు నిమిత్తం జర్మనిని ఓడించుటకై, ప్రజాస్వామిక దేశములలోకెల్ల శక్తివంతమగు అమెరికా సంయుక్తరాష్ట్రములు తన సంపదను పారిశ్రామిక శక్తిని సంపూర్ణముగా వినియోగించుటకు నిశ్చయించిన దూరదృష్టికి, రాజకీయ వివేకమునకు సభవారి తరపున ప్రశంస తెలుపుచున్నాను. ఈ చట్టమును నేటికాలపు మాగ్నాకార్టా శాసనముగా పరిగణించవచ్చును. నాగరికత వృద్ధిపొందుటకు ఎట్టి స్థితిగతులు, ప్రజలకు ఎట్టి హక్కులు అవసరమో గుర్తించుటతోపాటు, అట్టి స్థితిగతులు అట్టి హక్కులు అమలు జరుగునట్లు కార్యాచరణకు గడంగుట ఈ చట్టము యొక్క విశిష్టత్వమని చెప్పవచ్చును.

బ్రిటిషుప్రభుత్వము తరపునను, పార్లమెంటు తరపునను, బ్రిటిషుప్రజల తరపునను, స్వాతంత్ర్యమును వాంఛించు దేశముల ప్రజల తరపునను అమెరికా సంయుక్తరాష్ట్రములకు ఈ చట్టము చేసినందుకు హృదయపూర్వకమైన కృతజ్ఞత తెలియజేయుచున్నాను. ప్రజాస్వామిక దేశములకీ చట్టము ధైర్యము బలము కలుగజేసినది."

ఉపన్యాసము పొడుగునను హర్షధ్వనులు చెలరేగెను.

ప్రభుత్వంవారు చేయు ఎట్టి ప్రకటనయైనా తనకు పూర్తిగా ఇష్టమగునో, ఆప్రకటనను గురించి ఎట్టి ప్రశ్నలు అడుగుకుండుటకామన్సుసభయొక్క ఆచారము. చర్చిలుగారు ఉపన్యాసము ముగించగానే, లిబరల్ సేమనలు సభ్యులగు గ్రెన్విల్లీ గారు ప్రశ్న అడుగుటకు లేచినపుడు, వారి ప్రశ్నపైఖరికి సభలో తీవ్రమగు వలకలము అసమ్మతి బయలుదేరెను. కాని వారి ప్రశ్న ప్రతికూల ప్రశ్నకాదు. అమెరికా సంయుక్తరాష్ట్రములకు లేడియోద్వారా కృతజ్ఞత తెలుపుచు ఒక ఉపన్యాసము చేయరాదా అని వారడిగిరి. అట్టి ఉపన్యాసము ఎప్పుడుచేయవలెనో నిర్ణయించుకొను భారము తమకు వదలవలెనని చర్చిలుగారు కోరిరి.

విమానసహాయము నిమయమై బ్రిటిషు ప్రభుత్వాధికారులతో సంప్రదించుచున్న అమెరికా సంయుక్తరాష్ట్ర నిపుణులార్గురు చర్చిలుగారి ఉపన్యాసమును ఆలకించిరి.

బ్రిటిషుమంత్రి ఆనందము

"అరువుకవులు చట్టము మనను ప్రపంచమునుగూడ తరించును." అని బ్రిటిషు దేశీయాంగమంత్రి హర్బర్టు మారిసన్ గారు లండనులో ప్రసంగించుచు తమ ఆనందమును వెలిబుచ్చిరి.

డబ్బుమొత్తముల బిల్లు రూజ్వెల్టుగారి సందేశము

వాషింగ్టను, మార్చి 12:—

అరువుకవులు చట్టము నమలుపరుచుటకు వలయు డబ్బుమొత్తములను బిల్లు రూపంగా అమెరికా సంయుక్తరాష్ట్రపార్లమెంటుసభలలో సోమవారమో మంగళవారమో ప్రవేశపెట్టెదరు. బిల్లును త్వరగా నెగ్గించుట అవసరమని రూజ్వెల్టుగారు, ప్రతినిధుల సభకు అధ్యక్షులగు రేబర్న్ గారికి నేడు పంపిన సందేశములో ఇట్లు కలదు:—

"ప్రజాస్వామిక దేశములు తమకు కావలసిన ఆయుధములు తీసికొను ఆయుధశాలగా మనదేశము పని చేయవలసియున్నది. మన దేశములోని ఆయుధముల ఉత్పత్తి మనదేశమును ఇతర ప్రజాస్వామిక దేశములను రక్షించగలదు."

బిల్లు చర్చ త్వరగా ముగియునట్లు పాటుపడుటకు రేబర్న్ గారు కృతనిశ్చయులైరి.

అమెరికను పత్రిక సంతసము

అమెరికా సంయుక్తరాష్ట్రములలో ప్రముఖ పత్రికయగు న్యూయార్కు టైమ్సు ఇట్లు వ్రాసినది:—

"అరువుకవులుబిల్లు అమలుకువచ్చిన మార్చి 11 వ తేది చిరస్మరణీయము. యుద్ధములో ప్రేలుపెట్టనిచో మనభద్రతకు భంగం కలుగదని భావించుకొనుకాలము గడచిపోయినది. అట్టి అభిప్రాయముగలవారి వాదము ప్రాతపడినదనుట కీబిల్లు నెగ్గుటయే సరుతు. సమష్టిగా ప్రతిఘటనమువల్లనే ప్రజాస్వామికములు సురక్షితము కాగలవు. బ్రిటనుమీద హిట్లరు దాడి మన భద్రతకు భంగము కలిగించునని మనము గ్రహించితిమి. వెనుక బ్రిటనుకు ఆయుధములు పంపుటకు గూడ అనుమానించితిమి. అప్పటికి ఇప్పటికి ఎంత లేదా ఉన్నది.! నియంతలు చేసిన సవాలుకు మనమిప్పుడు తగిన జవాబియ్యగలిగితిమి."

ఆస్ట్రేలియా సంతసము

కాన్‌బరా, మార్చి 12:—

అమెరికా సంయుక్తరాష్ట్రము లింతగా బ్రిటనుకు సహాయముచేయునని కొన్నివేలల కిందట ఎవ్వరు అనుకొనలేదని ఆస్ట్రేలియా విదేశాంగమంత్రి ఫ్రెడరిక్ స్టువర్టుగారు చెప్పిరి. "బ్రిటను స్వరక్షణమీద ఉండవలసిన అవసరమిక నుండదు. శత్రుదేశముల మీద దెబ్బతీయుటకు సామర్థ్యము కలుగును." అనిరి.

జర్మనీ నిస్పృహ

బర్లిను, మార్చి 12:—

ఈ చట్టములో క్రొత్తదేమియులేదనియు అదివరకునుంచి అమెరికా చేయుచున్న పనినే చట్టరూపంగా ప్రకటించినదనియు, అమెరికా ఇట్లు చేయునని జర్మనీకి తెలియకపోలేదనియు, అందుకు తగిన జాగ్రత్తలను అదివరకే తీసికొన్నదనియు బర్లిను పత్రికలు వ్రాయుచున్నవి. చట్టమువల్ల యుద్ధము ఎక్కువకాలము జరుగునను చున్నది.

అమెరికా ప్

మురికిగూడెములకు రూ 5 లక్షలు

మదరాసు కార్పొరేషను బడ్జటు

క్రొత్తపన్నులు లేవు

స్టూడియోలగూర్చి ప్రశ్నలు—రివెన్యూ ఆఫీసరు నియామకం

మదరాసు, మార్చి 13:—

మదరాసు కార్పొరేషను కౌన్సిలుసభ యందు నిన్న సాయంకాలము 1941-42 సం॥ బడ్జటు ప్రవేశపెట్టబడెను. ఈ వత్సరం క్రొత్తపన్ను లేవియు విధించలేద ని యు, మురికి-పేదగూడెముల అభివృద్ధికి రూ 5లక్షలు ఖర్చు ప్రత్యేకించబడెననియు, ఆయ వ్యయపట్టికయందు తెలుపబడెను.

సభ పలుచగా నుండెను. చివరకు తగినంతమంది సభ్యులు లేక నిలిపివేయవలసి వచ్చెను. కాంగ్రెసుపార్టీ సభ్యులు జెయిళ్ళలోనున్నవారి రాజీనామాలేఖలు ఏకారణముచేతనో మేయరుకి యింకా అందలేదని తెలియుచున్నది.

ఫిల్ము స్టూడియోలు

ముందు ప్రశ్నోత్తరముల సమయమున జి రాజమన్నారుగారి ప్రశ్నలకు ప్రత్యుత్తరంగా నగరం 1940-41 సం॥న ఐదు ఫిల్ము స్టూడియోలు లైసెన్సుపొందినవి కలననియు, రెండు లైసెన్సుకొరకుదరఖాస్తులు పెట్టియున్నవనియు కమిషనరుగారు తెలిపిరి లైసెన్సు లేకుండా ఏదీ పనిచేయుచున్నట్లు తనకు తెలియరాలేదనిరి. మాంటు రోడులో మోషనుపిక్చరు ప్రొడ్యూసరుకంపెనీ అన్న పెద్ద స్టూడియో ఉన్న విషయం కమిషనర్లుగారికి తెలియదా యని ఎ. ఆర్. వి ఆచారిగారు కమిషనరుగారు తెలియదనిరి

స్టూడియోలలో తాత్కాలికముగా షెడ్లు వేస్తున్నారా వాటికి లైసెన్సు యిస్తున్నారా, రాత్రులందు పనిచేయుచున్నారా అందుకు అనుమతిగలదా, అని అనేక ప్రశ్నలు సభ్యులువేయగా, కమిషనరుగారు ప్రత్యుత్తర మొసంగుచు, ఉద్యోగులు తరుచు తొలగింపచేయుచున్నారనియు, అంతా సక్రమంగానే జరుగుచున్నదనియు, జరుగలేదని సభ్యులకు తెలిసినచో చెప్పిన విచారింతుననియు నుడివిరి. మోమను పిక్చరుకంపెనీలో యిటీవల అగ్నిప్రమాదం జరిగిన విషయం కూడా అధికారులకు తెలియదనిరి.

పి ఎం. ఆదికేశవులునాయకరు, జి. రంగయ్యనాయుడు సభ్యులును, ఎస్. సత్యమూర్తి ఆల్డరుమను గారును సభ్యత్వంగోల్పోయిరి. వారిని తిరిగి సభ్యులుగ నుంచవలసినదను ఎ. ఆర్. వి ఆచారిగారి ప్రతిపాదన 19 గురు ప్రతికూలురు, 5 గురు అనుకూలురు 3 తటస్థులతో నిరాకరింపబడెను.

హమీదుఖానుగారి బడ్జెటు ఉపన్యాసం

అబ్దుల్ హమీదుఖానుగారు, యూనైటెడు మునిసిపలుపార్టీ నాయకులు, 1941-42 సం॥ ఆదాయవ్యయపట్టిక, ఆర్థిక స్థాయిసంఘమువారి శిఫారసుల ననుసరించినది దాఖలుచేయుచు, ఆర్థిక సంఘాధ్యక్షులగు డా॥ యు కృష్ణరావుగారును, మరి కొందరు కాంగ్రెసు సభ్యులును రాజకీయ కారణములచే యీ సంఘ కార్యమునకు కొంత ప్రతిబంధక మేర్పడినదనిరి. అయినా తమ పార్టీవారు పేదవారికి ఎక్కువసౌకర్యము లొసంగే బడ్జెటు తయారుచేయుటకు అవకాశము కలిగినందుకు సంతసించుచున్నామనిరి.

యుద్ధ పరిస్థితులలో ధరలు పెరిగినందున, ఖర్చులు ఎక్కువయినందున, కమిషనరుగారు సూచించిన క్రొత్తపన్నులు లేకుండా ఆదాయవ్యయములు సరిపెట్ట గల్గితిమి. కమిషనరుగారు నగరాన్ని ఎక్కువ ఆరోగ్యవంతంగాను అందంగాను చేయుటకై అనేక శాఖలలో క్రొత్త స్కీములకు రూ 2,68,000 ప్రత్యేకించిరి.

1940-41 సం॥ ప్రారంభమున నగరు మిగులు రూ 6,39,300 ఉండెను. స్థిమెంటులు బడ్జటు ఆమోదించినపిదప, సాలంతంపరికి ముగింపు నిలువ రూ 1,57 లక్షలు ఇదియే 1941-42 సం॥ ప్రారంభపు నిలవ. కార్పొరేషనుకి జనరలు పన్నులవలన రూ 42,87,860. (2) విద్యాశాఖలో రూ 42,020. (3) రాధారి మార్గములలో రూ 4,17,100. (4) పబ్లికు హెల్తు రూ 1,,19.200, (5) లాభకరమగుపనులు రూ 8,14,090. దీపాలపన్ను రూ 6,01,300, నీటిపన్ను, రూ 10,88.770. డ్రైయినేజి 6,68,130—మొత్తం రూ 79,89,470.

ఆస్తిపన్ను నూటికి రు ½ నుండి 1 రూపాయికి మార్చాలను కమిషనరుగారి సూచనను కమిటీ హరామోదించలేదు. ఆస్తిమూలకం పన్ను 1½% నుండి 2% వరకు పెంచాలను సూచనగూడ అంగీకరించలేదు. ఇది అంగీకరించినచో పరోక్షంగా పన్నువిధించుట యగును. పైకిలుపన్ను ఆరునెలలకు 0-8-0 నుండి రూ 1 వరకు పెంచాలను సూచన గూడ అంగీకరించలేదు. సైకిలు పేదవారి వాహనంగనుక దానిమీదపన్నే ఉండరాదు. వీలయినంత త్వరలో తొలగించుటకు ప్రయత్నించెనను.

అధికంగా నీరు సప్లయి చేయడానికి అధిక పన్ను రూ 1,00,000 వసూలు చేయుటకు అంగీకరించ బడెను.

ఇది పెద్ద పెద్ద ఫ్యాక్టరీల వద్ద వసూలు చేయబడును.

ఎండ్లబండి పన్ను

రెండెడ్ల బండ్లన్నింటిపై యిపుడున్న ఆరు నెలలకు రూ 4 పన్ను రూ 8 వరకు పెంచబడినది. ఇందువలన రూ 18000 వసూలగును.

ఈ బండ్లు ఎక్కువగా ధనవంతులకు పరిశ్రామికుల వద్దనేయున్నవి. పేదవారికి యిందు విల్ల నష్టముండదు.

కార్పొరేషను నూర్కెటు అద్దెలవలన రూ 20,000 వసూలు చేయబడును. ప్రైవేటు మార్కెటు లైసెన్సు రుసుము రూ 12½ నుండి 15 వరకు వృద్ధి చేయుటవలన రూ 30,500 వసూలగును.

వ్యయము

వ్యయమునందు జనరలు శాఖలో రూ 52,81,800, దీపాలకు రూ 5,79,060. నీటి సరఫరా రూ 7,93,200 డ్రెయినేజ రూ 10,88,580 మొత్తము రూ 77,45,640.

అన్ని శాఖలందు కార్యనిర్వహణ సమర్థత చెడకుండా, వీలయినంతవరకు ఖర్చులు తగ్గించబడెను.

ప్రాథమిక విద్యాశాఖకు ఖర్చు రూ 3,70,000 నుండి రూ 3,83,000 పెంచింపబడినది. మరో 1000 విద్యార్థులకు మధ్యాహ్నం భోజనం పెట్టుటకు తీర్మానింపబడెను.

కార్మికులున్న ప్రాంతములందు వయోజనవిద్యాపాఠశాలలకు కమిషనరుగారు సూచించిన 5000 కాక మరో 5000 ఒసంగబడెను.

క్రొత్తగా రెండు శిశు సంరక్షణ కేంద్రములు స్థాపించుటకు రూ 12000 చెటుపటు కేంద్రమునకు అధికంగా రూ 2000 ఒసంగబడెను. ఖర్చులన్ని అతిజాగ్రత్తగ పరిశీలింపబడినవి.

శ్మశానాలలో ఎక్కువ పదుపాయములకు, పబ్లికు మరుగుదొడ్లలో ఎలక్ట్రికు దీపాలకు, క్రొత్తగ 15 పశనమందిరాలకు బాగవని రోసుల శరణాలయం కట్టుటకు, పార్కులు ఆటస్థలాలు ఎక్కువచేయుటకు ఏర్పాటు చేయబడెను.

ఉద్యోగుల శిబ్బంది

కొన్నిశాఖలలో తగ్గింపుచేయు ఉద్యోగుల సంఖ్య తగినంత లేనందున పనిపరిగా జరుగుటలేదు. వివిధ శాఖల శిబ్బందినిగూర్చి విచారించిన ఉపసంఘం శిఫార్సుల ప్రకారం, ఒక అసిస్టెంటు ఇంజనీరును, వాటరు వర్కుకి ఒక అసిస్టెంటు ఇంజనీరు, ఒక హెల్తాఫీసరును అదనంగా నియమించుటకు నిశ్చయించిరి.

కార్మిక తగవులు చిక్కులు ఎక్కువయినందున కార్మికులకు అధికారులకు సామరస్యంకుదిర్చే లైసాసు ఆఫీసరు ఒకరిని ఏడాదివరకు నెలకు రూ 200 జీతంపై నియమింతురు.

మోనియలు ఉద్యోగులకు యీ యేడు గూడ కరువు అలవెన్సుయిస్తారు. ఎడ్లబండి వారికి రూ 1 జీతం అధికం చేయబడును.

సాలంతం సరికి రూ 1,54,000 మిగులును. ఇందు 1,50,000 చట్టం ప్రకారం ఉండవలసినది. మిగిలిన 4 వేల ఏదేని అవాంతరం ఖర్చుకి వినియోగించబడును.

కాపిటలు అకౌంటులో ఋణములు గ్రాంటులకు సంబంధించిన లెక్కయందు రూ 13,39,120 ప్రారంభ నిలువాగలదు.

మురికిగూడెములు పరిశుభ్ర మొనర్చిన గాని నగరానికి మేలులేదని అందుకు రూ 5,00,000 లు కమిటీవారు ఏకగ్రీవంగా నొసంగిరి. మార్కెటులు నిర్మించుటకు రూ 1 లక్ష, ప్రైవేటురోడ్లు పబ్లికుగా మార్చుటకు రూ 2 లక్షలు మంజూరుచేసిరి. కొన్ని ప్రాంతములందు నీటిసరఫరా యెక్కువ చేయుటకు రూ 2 లక్షలు ఖర్చు ఏర్పాటు చేయబడినది. సాలంతమున నిలువ రూ 6,44,640 ఉండును. మార్కెటులన్ని వశపరచుకొను కార్యము మేయరుగారు విడచినంగున, కొంత సులభమయ్యెను అని తెలిపి, ఆయవ్యయపట్టిక సరిచేయుటకు తోడ్పడిన కమిషనరును, ఉద్యోగులకు హమీదుఖానుగారు కృతజ్ఞతతెల్పి, మేయరుగారి పేద జనాభిమానమును కొనియాడిరి.

తరువాత సభలో మామూలుకార్యక్రమము కొనసాగెను.

విద్యాశాఖ పునరుద్ధరణ విచారణ సంఘ సభ్యులుగ యీ దిగువవారు ఎన్నుకొనబడిరి- డిక్రుజు యం. దామోదరంనాయుడు, ఆల్బర్టజేసుదాసన్, కె. హంపరాజు యం. బాలసుబ్రహ్మణ్యం యన్. గోపాలమీనన్, జి. రాజమన్నారు చెట్టి యాకూబుహుస్సేనుసతిగారు.

కార్పొరేషను విద్యాశాఖాధికారి యిపుడున్నవారు తిరిగి ప్రభుత్వోద్యోగిగ వెడలిపోవుచున్నారు.

గావున వారిస్థానే చేరొకరిని నియమించుటకు పత్రికలలో ప్రకటించి, అర్హులను వారిని నియమించవలెనని తీర్మానించబడెను.

ఫోర్టుసెంటు జార్జిగజిటు

విశాఖపట్నం జిల్లాబోర్డు

మదరాసు, మార్చి 13:—

విశాఖపట్నం జిల్లాబోర్డు అధ్యక్షులగు పి. ఎల్. నరసింహరాజుగారు తమ అధికారములను దుర్వినియోగపరచి, నిబంధనలు ఉత్తరువులకు విరుద్ధంగ ప్రవర్తించిరను కారణమున గవర్నరుగారు వారు నాపదవినుండి తొలగించినట్లు యీవారం గజటులో ప్రకటించబడెను.

తిరుపతి మునిసిపలు అధికారమునుండి కొన్ని భాగములను తొలగించుచున్నట్లును, ఆ క్షేపణలుంటే ఆరు వారాలలోపల ప్రభుత్వవారికి తెలుపవలెననియు ప్రకటించబడెను.

వెద్దాపురం మునిసిపలు సంఘం రద్దు

వెద్దాపురం మునిసిపలుసంఘం, పురము నభివృద్ధిచేయుటయందు గాని, అవసరమగ పనులు నేయించుటయందు గాని శ్రద్ధవహించుటలేదు గావున మార్చి 11 వ తేదీనుండి 2 సం॥ల వరకు సదరు మునిసిపలు సంఘమును గవర్నరుగారు రద్దుచేసిరి.

గుంటూరుజిల్లాలో నాదెండ్ల గ్రామము నందు, 15 గురి సభ్యులతోను, విశాఖపట్నం జిల్లాలో పాలకొండ తాలూకా యందు కొమెరా గ్రామమునందు 9 గురు సభ్యులతోను పంచాయతీబోర్డులు ఏర్పాటు చేయాలని ఈ ఉత్తరువు చేసిరి.

బాపట్ల పంచాయతీబోర్డు పునరుద్ధరణ ఏప్రిలు 26 నుండి మరొక ఆరునెలలవరకు వాయిదావేసిరి. అంతవరకు స్పెషలు ఆఫీసరు పనిచేయుచుండును.

నంద్యాల నీటి సప్లై

6½ లక్షలరూప్యములస్కీమును మునిసిపాలిటి ఆమోదించుట

(స్వకీయవిలేఖరి)

నంద్యాల, మార్చి 10:—

నంద్యాలవాటర్ వర్క్సుస్కీము విషయములో ప్లానులు, యెస్టిమేట్లు తయారు చేయ ప్రభుత్వమువారిని కోరుటకు నున్ను, ఆస్కీము నిర్మాణమునకగు కర్చులో అర్థమొత్తము అనగా 3-15 లక్షల రూప్యములను ప్రభుత్వమువారు గ్రాంటుగాను, మిగత అర్థమొత్తమును (రు. 3-15 లక్షల) కంతులపై దీర్చునట్లు అప్పుగాను యొసంగవలసిన దని ప్రభుత్వమువారిని కోరుచు పై విధముగా ప్రభుత్వమువారంగీకరించినచోపైఅప్పు దీర్చుటకును, ప్రతి సంవత్సరము నీటి సరఫరా స్కీముకుగాను వెచ్చించవలసిన రు. 12,300/- లను రాబట్టుటకై సంవత్సరము 1 కి 4½% ను యిండ్లపై నీటి పన్ను వేయుటకును, యీ సాయంత్రమున జరిగిన పురపాలక సంఘ సమావేశమునతీర్మానముగాచర్చించిన అనంతరము తీర్మానింపబడెను.

పైసమావేశమునకు పూర్వము ఒకప్రత్యేక సమావేశమును జరిపి, మునిసిపల్ స్టాండింగు కౌన్సిలుగా శ్రీయుత పల్లె నరసింగరావు బి. ఏ. బి. యల్ గారిని సత్యాగ్రహ మొనర్చి శిక్ష ననుభవించుచున్న శ్రీయుత కందుల చెంచిరెడ్డి బి. ఏ. బి. యల్ గారి స్థానమునకు నియమించిరి.

రివెన్యూ శాఖాధికారిగ సీనియరు అసిస్టెంటు రివెన్యూ ఆఫీసరుగ ఏడాదివరకు ప్రాబేషనుపైకి నెలకు రూ 320-15-400 జీతంపై నియమించవలెనని దామోదరంమదల్యారుగారు ప్రతిపాదించగ అంగీకరించబడెను.

ప్రైవేటు రోడ్లను ముఖ్యంగా త్యాగరాయనగరమునందు బాగుచేయుటను గూర్చి, జాయింటు కన్సల్టేషన్సువారి శిఫార్సులు ఆమోదించబడెను. రోడ్లు ఆస్ఫాల్టుచేయు నిర్ణయాధికారం కమిషనరుగారికి విడచిరి. ఇతర ప్రైవేటు రోడ్లను, సూయరుకాల్వలు కట్టుంది వశపరచుకోరాదని తీర్మానించిరి.

ఇంతలో సభలో నిర్ణీతసంఖ్య లేరని ఎ. ఆర్. వి. ఆచారిగారు సూచించిరి.

మేయరు:—మీరు 5 గురి సభ్యులకు ప్రాతినిధ్యం వహించలేరా? (నవ్వు).

ఒకరు:—కాంగ్రెసు సభ్యులందరి తరఫున మీరున్నారుగదా? (నవ్వు).

మేయరు సభను ముగింపెను.

మదరాసు వెండి బంగారు ధరలు

చెన్నపురి, మార్చి 13:—

పవరను 1-కి (టోకుధర)		29-9-0
పవరను 1-కి (చిల్లరధర)		29-9-6
మింటుబార్ గోల్డు తు॥ 1-కి	(రెడి)	43-7-6
,, ,,	(వా)	43-10-0
గోల్డుమూసా తులము 1-కి		42-15-6
సీమవెండి తులము 100-కి	(రెడి)	64-4-0
వెండి ,,	(వాయి)	63-0-0
వెండిరుపాయ	1-కి	0-10-6

గాంధీ-లినులిత్‌గో సమావేశం

మళ్లీ వకసారి ప్రయత్నం చెయ్యవలెను

రాజకీయ అవష్టంభనమును తొలగించడానికి

వరదరాజులునాయుడుగారి సూచన

మదరాసు, మార్చి 13:—

భారత హిందూమహాసభ ప్రధాన కార్యదర్శి డా. పి. వరదరాజులునాయుడుగారు బొంబాయినుంచి యీవాళ్ప్రొద్దున్న మదరాసువచ్చారు. రాజకీయ అవష్టంభనమును తొలగించడం గురించి నాయుడుగారిలాగు వక ప్రకటన చేశారు.

"గాంధిమహాత్ముడున్నూ రాజప్రతినిధి లినులిత్‌గో ప్రభువున్నూ అవష్టంభనమును తొలగించడానికి మళ్లీ వకసారి గట్టి ప్రయత్నమును చెయ్యవలెను. వారు గట్టి ప్రయత్నం చేస్తే అది తప్పకుండా కొనసాగుతుంది. అనేక తరాలవరకు భారతీయులు వీరి కిద్దరికి మిక్కిలి కృతజ్ఞులుగా వుంటారు. కాంగ్రెసుకు ప్రధాననాయకుడు గాంధిమహాత్ముడు. ఏడు రాష్ట్రాలలో శాసనసభలలో కాంగ్రెసుకు అత్యధికమైన మెజారిటీ వుంది. సెంటరులో అవష్టంభనంలేదు. ఈయేడు రాష్ట్రాలలోను కాంగ్రెసువారున్నూ ప్రభుత్వంవారున్నూ మాత్రమే అవష్టంభనమును తొలగించవలెను. ఈ 7 శాసనసభలకు యిప్పుడు మళ్లీ ఎన్నికలు జరుపడానికి రాజప్రతినిధికి యిష్టంలేకపోతే యీ అవష్టంభనమును రాజప్రతినిధికూడా తొలగించలేడు. అందు నిమిత్త గాంధిమహాత్మునకున్నూ రాజప్రతినిధికిన్నీ సమాధానం కుదరకతప్పదు. ఇదేనిజమైన స్థితి. ఇప్పుడు బొంబాయిలో సభను జరుపదలచిన రాజకీయనాయకు లీవిషయమును గ్రహించినట్లు కనబడదు. కాంగ్రెసు ప్రధాననాయకులైన గాంధిమహాత్మునకున్నూ, భారత ప్రభుత్వమునకు ఇండియాలో సర్వాధికారియైన లినులిత్‌గో ప్రభువుకున్ను సమాధానమును కుదర్చడానికి నేను ప్రయత్నిస్తున్నాను. హిందువులకు మెజారిటీ ఉన్న ఈ 7 రాష్ట్రాలలో యిప్పుడు మంత్రివర్గాలు లేవు. గవర్నరులు అడ్వయిజరుల సహాయంతో ప్రభుత్వమును సాగిస్తున్నారు. ఈ 7 రాష్ట్రాలలోను ప్రజాప్రతినిధుల ప్రభుత్వం యేర్పడవలెను. రాష్ట్రీయ ప్రజాప్రభుత్వాలవారు యుద్ధంలో దొరతనంవారికి సర్వవిధములా సహాయం చెయ్యవలెను. ఇందునిమిత్తం నేను మళ్లీ సేవాగ్రామం వెళ్లి గాంధి మహాత్మునితో మాట్లాడుతాను. దాని ఫలితమును రాజప్రతినిధికి తెలియజేస్తాను.

బి. డి. సావర్కరు గారికిన్నీ, లినులిత్‌గో ప్రభువుకున్ను జరిగిన లేఖ లన్నిటిని నేను శ్రద్ధగా చదివాను. ఇండియాలో స్వపరిపాలనం యేర్పడడానికి లినులిత్‌గో ప్రభువు మనఃపూర్వకంగా సర్వశక్తులను వినియోగిస్తున్నాడన్న గట్టి నమ్మకం నాకిప్పుడు కలిగింది. గాంధి మహాత్మునిగురించి నేనేమీ వ్రాయ నవసరంలేదు. నాకు బొంబాయిలో జబ్బుచేసినందున నేను విధిలేక మదరాసు రావలసి వచ్చింది. నేను త్వరలోనే ఢిల్లీవెళతాను. అటుతరువాత సేవాగ్రామంవెళ్లి మహాత్మునితో మాట్లాడుతాను. నేనిప్పుడు తిరుచనాపల్లివెళ్లి సి. రాజగోపాలాచారిగారితో మాట్లాడడం అనవసరమని గాంధి మహాత్ముడు నాతో చెప్పాడుగనక నేను తిరుచనాపల్లి వెళ్లను."

శనివారం 15 వ తేదీ హెచ్చరిక నాదములు

నమోనాగా చేస్తారు

చెన్నపురి, మార్చి 13:—

ఎల్లుండి శనివారం ఉదయం 9 గం॥లకు మద్రాసులో ఏర్పాటు గావింపబడిన విమాన దాడి వచ్చునప్పుడు ప్రజలను హెచ్చరించు శబ్ద ప్రబోధ యంత్రముల హెచ్చరికనాదములు చేయును. ఈ కూతలు అన్నిచోట్లకు వినపడకపోవచ్చును. నగరమంతయు నాదములు వినిపించునటుల ఏర్పాట్లు ముందుముందు చేయబడును. రెండునిముషములు నాదములు వినిపించి 10 నిముషముల విశ్రాంతి తరువాత "ఆల్ క్లియరు" సిగ్నల్ ఇవ్వబడును. ఈసమయంలోరహదారి ఆపనక్కరలేదు. ఈ సందర్భంలో విమానములు కరపత్రములు పడవేయును.

పెరంబూరు బేరక్సు స్ట్రాబిస్సురోడ్డు కార్పొరేషను బాలురపాఠశాల ఆంధ్ర బాలుర సంఘము:—పైసంఘ యూజమాన్యమున శ్రీయుత యం. రామానుజరావు నాయుడుగారు యం. ఏ. "తెనుగు సారతత్వము" అను విషయమునురించి శుక్రవారము 14-3-41 సాయంత్రము 4 ఘంటలకు వుపన్యసింతురు.

రేపు 4-30 గంటలకు యీస్కూలు ఉపాధ్యాయ సంఘ యూజమాన్యమున రా॥ సా॥ యస్. ఆర్ రంగనాథరావుగారు బోధనా శాస్త్రమునురించి ఉపన్యసింతురు.

అందరికి తిండి, గుడ్డ

ఇదే స్వరాజ్యము

రాజమహేంద్రవరములో డాక్టరు పట్టాభి ప్రసంగం

10 నూలువడుకు కేంద్రములు తెరవబడుట

(స్వకీయ విలేఖరి)

రాజమహేంద్రవరము, మార్చి 11:—

డా॥ భోగరాజు పట్టాభిసీతారామయ్య పంతులుగారు శ్రీ తంగిరాల రాఘవరావుగారును నిన్న మాపట్టణము విచ్చేసిరి. స్థానిక నిర్మాణ కార్యసంఘ కార్యదర్శి యగు శ్రీ ఉండవిల్లి శంకరకోటేశ్వరరావుగారి ప్రోత్సాహమువలన దీక్షువలన మాపట్టణములో పదికేంద్రము లేర్పడినవి. 1. కాతేరు 2. కోటిలింగాలు 3. కమర్‌మల్ మ్యూజియము 4. దానవాయిపేట రీడింగురూము 5. కంభాలపేటలో నున్న మునుకట్ల అచ్యుతరామయ్యగారి పూర్-హువుసు 6. కాంగ్రెసుభవనము 7. లలితగాన కళాశాల 8. ఇన్నీసుపేట సంగీతపాఠశాల 9. కృష్ణారావుపేట 10. ఉండవిల్లి శంకరకోటేశ్వరరావుగారింటివద్ద కేంద్రములను ఏర్పాటుచేసినారు. ఈపదికేంద్రములను నిన్న డా॥ భోగరాజు పట్టాభిసీతారామయ్యపంతులుగారు బహిర్గతము గావించిరి. ఇందు దానవాయిపేట ఫ్రీరీడింగురూం, లలితగానకళాశాల, కృష్ణారావుపేట కేంద్రములు స్త్రీలకు ప్రత్యేకముగా ఏర్పాటు చేయబడినవి. కోటిలింగాల క్షేత్రమున హరిజనులే రాట్నములను తకిలీలను పెట్టి నూలు తీయుచున్నారు. కమర్‌మల్ మ్యూజియములో న్యాయవాదులు రాట్నములపైనూలు వడుకుచున్నారు. చెనుక పల్లికు ప్రాసిక్యూటరుగా పనిచేసిన రావుబహద్దరు అవసరాల రామారావుగారు వార్ధా రాట్నముపై నిన్న యీకేంద్రములో నూలు వడుకుచుండిరి. ఈ రావుబహద్దూరుగారికి రాట్నమన్న అభిమానము.

మధ్యాహ్నము 12 గంటలకు శ్రీ ఉండవిల్లి శంకరకోటేశ్వరరావుగారు శ్రీ డాక్టరు భోగరాజు పట్టాభిసీతారామయ్యగారి గౌరవార్థము సల్పిన విందునకు పలువురు కాంగ్రెసుప్రముఖులు విచ్చేసిరి.

నిన్నమధ్యాహ్నము 3 గంటలు మొదలు 5 గంటలవరకు కాంగ్రెసుభవనములో పలువురతో రాట్నమూ నూలువడుకుకు విషయముల గురించి వారుముచ్చటించిరి.

ఆర్థికస్వాతంత్ర్యము

నిన్న సాయంకాలము కాంగ్రెసు భవనమునుండి సన్నాయిమేళముతో, జాతీయ జెండాలతో, తభిలీలమీద నూలువడుకు ఊరేగింపు బయలుదేరెను. వీరు పట్టణములో కొంతభాగము తిరిగి, సాయంకాలము 6 గంటలకు శ్రద్ధానంద ఘట్టము వద్ద జేరిరి. అచ్చట గొప్పబహిరంగసభ జరిగెను. డా॥ భోగరాజు పట్టాభిసీతారామయ్య పంతులుగారు నిర్మాణ కార్యక్రమమును గురించి గంభీరోపన్యాసమును గావించిరి. ఆర్థిక స్వాతంత్ర్యము లేని స్వరాజ్యమును ఒక్క నిమిషములో తేవచ్చు ననిరి. వర్తకమునిమిత్తమే ఇంగ్లీషువారు ఇండియాను తమచేతిలో పెట్టుకొనిరనిరి. వారివర్తకమునకు అడ్డుపెట్టకుండుటకు భారతీయులు అంగీకరించినచో ఒక్కనిమిషములో రాజకీయస్వరాజ్యమును ఆంగ్లేయులిత్తురనిరి. అందరకు తిండి, గుడ్డ యుండుటయే స్వరాజ్యమనిరి. వర్తకమునపై అధికారము లేని స్వరాజ్యము ప్రజలకు భోజనము, గుడ్డ యివ్వలేదనిరి. నిర్మాణ కార్యక్రమ మువలన 20 కోట్ల ప్రజలకు అన్నము, గుడ్డ దొరకు ననిరి. మిల్లులపై ఆధారపడినచో ఏకొద్ది మందికో తప్ప తక్కిన వారికి తిండి, గుడ్డ కలవగు ననిరి. స్వదేశమిల్లులనుకూడ ప్రోత్సహింపరాదనిరి. మిల్లులు భాగ్యవంతులను మరింత భాగ్యవంతులగ జేసి బీదవారిని మరింత బీదవారినిగా జేయుననియు, బీదలపొట్టలపై కొట్టుననియు, కరవులు ఎక్కువ చేయుననియు. దేశదారిద్ర్యమునకు తోడ్పడుననియునుడివిరి. తిండికి, గుడ్డకు మిల్లులపై ఆధారపడరాదనిరి. లోకమంతయు అన్నిజాతులు యీ రెంటి విషయములలో స్వయంపోషణ నిమిత్తము తీవ్రముగా ప్రయత్నింపవలెననిరి. చరిత్ర చదువుకొని, పశ్చిమఖండనాగరికతకులోబడి దేశమును గంగపాలుచేయవద్దనిరి. గృహపరిశ్రమలకు తోడ్పడుడనిరి. ప్రజలలో ఇట్టి దృక్పథము, భారతదేశములోనే గాక, ప్రపంచమంతట కలుగవలెననిరి. ఖద్దరు, దంపుడుబియ్యము, బెల్లము, గానుగమీద తీసిన నూనె, విసిరినపిండి, చేతితోచేసిన కాగితమును ఉపయోగింపుడనిరి. ఇట్లు చేసినచో దేశములో 20 కోట్లప్రజలకు భోజన ముండునని. కరవు పోవునని.

శ్రీ తంగిరాల రాఘవరావుగారు ఆంధ్రదేశములో జరుగుచున్న నిర్మాణకార్యక్రమమును గురించి ముచ్చటించిరి. వందనములతో సభ ముగిసెను.

వారంగలుజిల్లా ఆంధ్రసభ

ఆపివేయవలసి వచ్చుట

దక్కను హైదరాబాదు, మార్చి 12:—

వారంగలు జిల్లాలో వెనపల్లిలో రెండవ వారంగలుజిల్లా ఆంధ్రసభను యీవాళ జరపడానికి జిల్లాకలక్టరు అనుమతినిచ్చాడుగాని అధ్యక్షోపన్యాసమును తీర్మానములను ముందుగా తనకు పంపవలెననిన్ని వాటిని ఆమోదించడానికిన్ని సవరించడానికిన్ని సభను నిలిపివేయడానికిన్ని తనకు అధికారం వుందనిన్ని కలక్టరు వ్రాశాడు. ఈ షరతులకు వారంగలు జిల్లా ఆంధ్ర సంఘంవారంగీకరించలేదు. ఈ సభను జరపగూడదని తీర్మానించారు. హైదరాబాదునుంచి యీ సభ నిమిత్తం యెవరూ ఆ గ్రామానికి వెళ్లనద్దని మండల సంఘంవారు వారికి తెలియజేశారు. ఆ గ్రామంలో యేర్పాటులన్నీ పూర్తి అయినాయి. చాలామంది యిదివరకే ఆ గ్రామానికి వచ్చారు. (స్వ. వి.)

అ. భా. రైల్వే ఉద్యోగుల ఫెడరేషను

చెన్నపురి, మార్చి 11:—

ఢిల్లీలో హెచ్చుధరల అలవెన్సు మొదలగు విషయముల చర్చించుటకు పైఫెడరేషను వారి స్పెషల్ కన్వెన్షను 15 వ తేదీ 11 గం॥లకు సమావేశ మగునని ఎస్. గురుస్వామిగారు వ్రాయుచున్నారు.

వాతావరణస్థితి

1941-వ సం॥ మార్చినెల 13-వతేదీ గురువారము ఉదయము 8 గం॥కు

పట్టణములు	అత్యధికోష్ణము	అత్యల్పోష్ణము	గత 24 గంటలలో వర్షము	సంబంధము 1-వ తేదినుండి వర్షములు	మామూలు కన్న ఎక్కువ, తక్కువ
గోపాలపూరు	88	71	0	0.3	—5.6
విశాఖపట్టణము	86	76	0	5.3	—0.5
కాకినాడ	98	76	0	8.1	+1.1
మచిలీపట్టణము	93	77	0	7.6	+0 3
కర్నూలు	103	77	0	0.3	- 1.6
బళ్లారి	101	80	0	1.3	—1.4
కడప	104	79	0	6.5	+1.4
నెల్లూరు	100	75	0	28.3	12.0
కడలూరు	86	73	0	54.4	29.5
వెల్లూరు	96	71	0	12.5	+1 1
సేలము	100	73	0	3.7	—1 6
కోయంబత్తూరు	98	71	0	17.4	11.5
తిరుచినాపల్లి	98	74	0	14.1	+4.5
నాగపట్టణము	87	80	0	65.0	--33.5
మధురై	98	74	0	17 3	+ 0
పాంబన్	87	77	0	33.1	,,10.6
పాలంకోట	0	0	0	20.1	+6.1
తిరువేండ్రము	91	78	0	14.1	+3.4
కొచ్చిన్	88	81	0	14.7	+4.5
మంగళూరు	89	76	0	8.7	+5.0
మెర్‌కారా	84	65	0	8.3	+3.9
మద్రాసు	93	75	0	28.7	+6.9
బెంగళూరు	92	68	0	7 2	+3.2
కూనూరు	--	0	0	0	0
కొడైకెనాల్	70	53	0	30.1	12 9
కొలికట్టు	89	79	0	8.2	+1.0
కొలంబో	90	75	0	24.2	—0.9
బొంబాయి	86	73	0	0.8	+0.1
కలకత్తా	95	63	0	1.7	— 0.2
కాన్పూరు	92	65	0	1.7	—0.1
ఢిల్లీ	89	61	0	2.9	+0.3
కరాచీ	82	73	0	0 5	—0.8
లాహోరు	84	58	0	1.9	— 0 9
లక్నో	93	59	0	1 4	—0.7
మైసూరు	93	70	0	14.1	10.7
నాగపూర్	95	69	0	3.5	+0.9
పెషావర్	81	55	0.1	1 3	—3.4
రంగూన్	96	72	0	1.8	—1.9
సిమ్లా	63	47	0	4.8	—4.0
అనంతపూరు	0	0	0	3.9	+ 0
ఝన్సి	62	42	0	9 6	—2.5
ఉదకమండల్	74	49	0	14 4	+4.5
హైదరాబాదు	100	73	0	1.9	—0.2
పూనా	99	62	0	0.4	—0.9
అహమదబాదు	97	69	0	0 8	+0.4
గాల్వీనర్	91	60	0	1.2	0

పూనా, మార్చి 13:—

సరిహద్దు రాష్ట్రములందు వర్షించెను. పంజాబులో వేడి ఎక్కువగ నున్నది.

14 వ తేదీ సాయంకాలము వరకు కాశ్మీరు ప్రాంతములందు వర్షించును అనట వేడి తగ్గవచ్చును. (అ. ప్రె.)

మద్రాసు పోర్టుట్రస్టు

ఆంధ్రవాణిజ్యమండలికి ప్రాతినిధ్య మునుండవలెను

సభలుజరిపి ఇండియాప్రభుత్వమునకు తీర్మానాలు పంపవలెను

ఆంధ్రమహాసభ కార్యదర్శి విజ్ఞప్తి

బెజవాడ, మార్చి 12:—

ఆంధ్రమహాసభ ఆర్గనైజింగు కార్యదర్శి శ్రీ మల్లెల శ్రీ

లండను మార్కెట్టు

(రూ. ప్రై. కేబిల్)

లండను, మార్చి 12 — నేటిదినము స్టాకుఎక్సుఛేంజి మార్కెటులో వ్యాపారము మందముగనుండెను. ప్రభుత్వపు సెక్యూరిటీల ధరలు స్థిరముగ నుండెను. బ్రేజిలు స్టాకులును కొంతగిరాకి ఏర్పడెను. వాల్ స్ట్రీట్ వ్యాపారము మందముగ నుండెను.

విదేశధరలు

(రూటరు ప్రత్యేకసర్విస్)

లండను వెండి బంగారు

లండను, మార్చి 12:—

	కడపటి ధర	నేటిధర
వెండి హాజరు	23-3/8	23-7/16
ఎ యిదా	23-5/16	23-3/8
న్యూయార్ బంగారు పా.	8-8-0	8-8-0

లండను స్టాక్ మారకము

లండను, మార్చి 12:—

	కడపటిధర	నేటిధర
రూపాయిపత్రములు 3½%	పా 70¼	70¼
కాన పోల్సు 2½%	పా 77¾	77¾
కన్సల్సులోను 3½% 1961	103⅝	103⅝
యుద్ధపత్రములు 3½ 1952	పా 104¼	104¼
నుడింగులోని 4% 1960/90	114⅛	114⅛
ఫ్రెంచి బాండ్లు 4%	పా 111⅛	111¼
చార్టర్డుబ్యాంకి ఐ.ఎ.అండ్.సి.	8-3/4	9/-
ఈస్టరను బ్యాంకు	పా 5⅛	5⅛
హాంగ్ కాంగ్ ష్యాంగేబ్యాంకు	75/-	75/-
నేషనల్ బ్యాంకుఆఫ్ఇండియా	31¾	31¾

లివర్ పూల్ దూది

లివర్ పూల్, మార్చి 12:—

	కడపటిధర	నేటిధర
మార్చి	8.50	8.49
మే	8.51	8.50
జూలై	8.52	8.51
అక్టోబరు	8.46	8.45
డిసెంబరు	8.43	8.42
జనవరి 1942	8.42	8.41
మధ్యరకము హాజరు	8.82	8.84

ఈజిప్టు దూది

లివర్ పూల్, మార్చి 12:—

	కడపటిధర	నేటిధర
(అప్పర్)		
మార్చి	10.44	10.41
మే	10.45	10.42
జూలై	10.46	10.43
నవంబరు	10.41	10.38
జనవరి 1942	10.41	10.38
ఎఫ్. జి. ఎఫ్. స్పాట్	11.12	11.14
(గిజ)		
మార్చి	11.10	11.10
మే	11.09	11.09
జూలై	11.05	11.05
నవంబరు	11.07	11.07
జనవరి	11.07	11.07
ఎఫ్. జి. ఎఫ్. స్పాట్	12.10	12.10

మార్కెటు నిలుకడగా నుండెను.

న్యూయార్కు దూది

న్యూయార్కు, మార్చి 12:—

	కడపటిధర	నేటిధర
మార్చి	10.71	10.72
మే	10.69	10.67
జూలయి	10.67	10.65
అక్టోబరు	10.54	10.52
మధ్యరకము హాజరు } Staple 15/16	11.07	11.00

May (Highest) 10.74 at 11. 30 A. M
,, (Lowost) 10.62 at 10.13 A. M

న్యూయార్కు మారకం

న్యూయార్కు, మార్చి 12:—
వెనుకటి ముగింపు నేటి ముగింపు
బి. టి. న్యూయార్కు లండను మీద
4.03½ 4.03½

బొంబాయి ప్రత్తిధరలు

బొంబాయి, మార్చి 12:—

బొంబాయి ప్రత్తిమార్కెటులో ముగింపు వేళకు ధర లీ క్రిందివిధముగా ఉన్నవి:—

	రూ. అ. పై
బ్రోచ్ (ఏప్రిల్-మే 1941)	196-12-0
,, (జూలై-ఆగస్టు)	200-4-0
ఉమ్రా మార్చి	158-0-0
,, మే	159-4-0
,, జూలై	161-4-0
బెంగాల్ మార్చి	124-12-0
,, మే	125-4-0
,, జూలై	126-12-0
బ్రోచ్ (ఏప్రిల్-మే) అత్యధికధర	197-4-0
,, అత్యల్ప ధర	194-12-0

కలకత్తా మార్కెటు

(అసోసియేటెడ్ ప్రెస్)

కలకత్తా, మార్చి 12:—

గురు, శుక్ర 13, 14 తేదీలతో కలకత్తా షేరుమార్కెటు మూసివేయబడును.

బొంబాయి మార్కెటు

(అసోసియేటెడ్ ప్రెస్)

బొంబాయి, మార్చి 12:—

నేటిదినము బొంబాయిస్టాకు ఎక్సుఛేంజి మార్కెటు మందముగ నుండెను. కాని అమెరికానుండి వచ్చినవార్తల ఫలితముగమార్కెటుమాయుంపరికి వర్తకము చురుకుగ సాగింపబడెను,

గవర్నమెంటు సెక్యూరిటీలు

2¾% ,, 1948/52		96-14-0
3% ,, ఋణము 1941		100-14-0
3% ,, 1951/54		99-2-0
3% ,, 1963/65		94-14-0
3½% వడ్డీ ప్రభుత్వపత్రములు		95-10-0
3½ ఋణము 1947/50		102-4-0
4% ,, 1943		104-10-0
4% ఋణపత్రము 1960-70		108-8-0
4½% ,, 1955-60		113-4-0
5% ,, 1945-55		112- -0
3% ,, 1946		101-0-0

మిల్లుల వాటాలు

అహమ్మదాబాదు అడ్వాన్సు	270-10-0
బొంబాయి కలంకారి	1117-8-0
సెంట్రల్ ఇండియా	319-0-0
సెంచరీ	397-8-0
కొలాబా	179-0-0
గోకాక్	227-0-0
ఇండియన్ స్లీపింగ్	139-0-0
కోహినూర్	429-0-0
సోనిక్సు	266-4-0
సోలాపూరు	2790-0-0
సింప్లెక్సు	109-8-0
స్వదేశి	298-12-0
విష్ణుమిల్లు దూది	1350-0-0

మిశ్రమములు

ఆల్ కాక్	575-0-0
బిలాపూర్ షుగర్	216-0-0
బొంబాయి, బర్మా	563-12-0
బొంబాయి, బర్మా (కొత్తది)	187-8-0
బొంబాయి స్టీం	325-0-0
బొంబాయి టెలిఫోన్	86-0-0
బొంబాయిట్రామ్	135-0-0
బ్రిటిషు బర్మా పెట్రోల్	3-4-9
ఎంధి కూ స్టీం	22-0-0
శివ్ రాజ్ పూరు	37-4-0
ఆంధ్రవల్లి	1842-8-0
తాతాపవర్	1615-0-0
తాతా హైడ్రో	187-8-0
తాతా స్టీల్ (డిఫర్డు)	2030-0-0
తాతా ,, (ఆర్డినరి)	393-0-0
ప్రెమియర్ కన్‌స్ట్రక్షన్	96-0-0
ఇండియన్ ఐరన్ అండ్ స్టీల్	31-4-0
బర్మా కార్పొరేషన్	4-15-0
ఇండియన్ కాపర్	2-0-6
ఎలెక్ట్రిక్ అజ్మీరు	12-3-0
బొంబాయి సుబర్బను	185-0-0

సిమెంటు

అసోసియేటెడ్ సిమెంటు కంపెని	146-8-0
న్యూ ఇండియా ఇన్సురెన్సు	41-4-0
తాతా స్టీల్ 6% 1-వ ఋణము	212-8-0
7½% 2-వ ఋణము	148-8-0

బ్యాంకు

సెంట్రల్ బ్యాంకి	42-15-0
ఇంపీరియల్ పూర్తిగాచెల్లించినది	1535-0-0
,, సగము చెల్లించినది	385-0-0
బ్యాంకు ఆఫ్ ఇండియా	143-12-0
రిజర్వుబ్యాంకు	105-0-0

మదరాసు మార్కెటు రిపోర్టు

స్వదేశీ మిల్లునూలుధరలు

మద్రాసు, మార్చి 12:—

జపాను పట్టువలె కనబడునూలు

(5 పౌనుల కట్ట)	రు. అ. పై.
64/2 నిప్పాన్ చలవరకం	8-10-6
64/2 కనుగా చలవరకం	స్టాపులేదు
84/2 నిప్పాన్ చలవరకం	12-2-0
84/2 ఫూజీ చలవరకం	స్టాపులేదు
84/2 నిసిస్ బూడిదెవర్ణం	12-4-0
జపాను బూడిదెవర్ణం ప్రత్తినూను	
(10 పౌనులకట్ట) పెగోడా	14-0-0
ఫూజి	స్టాపులేదు
జపాను రెయాన్ నూలు (సింగిల్సు)	
(10 పౌనుల కట్ట) 150 (ఏ)	
ఫూజి	12-3-0
(150 నెం. 1) జోతి	11-15-0
300 (ఏ) ఫూజి	12-8-0
జపాను రెయాన్ నూలు (డబుల్సు)	
(10 పౌనులకట్ట) 2/150 స్టార్	
ఎల్బిఫెంటు	13-4-0
మధురమిల్లు నూలు 20 నెం. (10 పౌనులకట్ట) బూడిదరంగు	5-4-0
40 నెం. (5 పౌ॥కట్ట) బూడిదెరంగు	3-10-0
60 నెం (5 పౌనులు) బూడిదరంగు	6-7-0
80 నెం ,, ,,	8-1-0
(కోయంబత్తూరు మిల్లునూలు)	
40 నెం (10 పౌ) రంగవిలాస్	7-3-6
40 నెం (10 పౌ) కామధేను	7-3-6
40 నెం (10 పౌ) కోయంబత్తూరు ఉడమాలపేట యిలర రకాలు	7-4-6
60 నెం పయనీరు (5 పౌనులు)	6-8-0
కోతారి (5 పౌనులు)	8-6-0
60 నెం యితర మిల్లులు (5 పౌనులు)	6-4-0
నుండి	6-5-6

ఇత్తడి రాగి రేకుల ధరలు

ఎల్లో మెటల్ షీట్స్	290-0-0
రాగిరేకులు (బారువ)	380-0-0

చెన్నపురి ధరలు

మదరాసు, మార్చి 13:—

మారకము

టి. సి. రేటు తంతి	పె 17-29/32
టి. సి. రేటు దర్శనము	17-29/32
బ్యాంకు అమ్మకము తంతి	17-15/16 టు 17-31/32
బ్యాంకు అమ్మకము దర్శనము	17-15/16
బ్యాంకులు కొనుగోలు	17-31/32
డిటో డిటో	18-3/32
బ్యాంకులు కొనుగోలు రేటు 3 మాసముల వాయిదా	18¼ పెన్నీలు

ప్రైయిట్సు డాలర్సు బ్యాంకులు-అమ్మకము దర్శనం రు 158 లు 100 డాలరులకు
హాంకాంగ్ బ్యాంకు - అమ్మకం దర్శనము లేక టి. టి. రు 85¼ లు 100 డాలరులకు
షాంఘైబ్యాంకులు-అమ్మకం దర్శనము లేక టి. టి. రు 21¼ లు 100 డాలరులకు
జపాను బ్యాంకులు అమ్మకం దర్శనం లేక టి. టి, రు 81¼ లు ఎన్నులకు (నామకము) 100
జావా బ్యాంకులు అమ్మకము దర్శనం లేక టి. టి. 55½ గిల్డర్సు 100 రూపాయలకు
లండన్ న్యూయార్కు 4.02½ నుండి 4.03½ డాలర్సు స్టర్లింగుకు
ఇండియా రిజర్వుబ్యాంకి వడ్డీరేటు 3%
బ్యాంకు ఆఫ్ ఇంగ్లాండు వడ్డీరేటు 2%

ఇండియా ప్రభుత్వ ఋణపత్రములు

			రు. అ. పై
3%	,,	1941	100-13-0
3%	,,	1951-54	99-2-0
3%	డిఫన్సు ఋణము	1946	101-1-0
3%	,,	1963-65	94-12-0 94-13-0
3½%	జి. పి.		95-10-0 95-13-0
3½%	ఋణము	1947-50	102-2-0
4%	,,	1943	104-10-0
4%	,,	1960-70	108-8-0
4½%	,,	1955-60	113-8-0
5%	,,	1945-55	111-14-0 111-15-0

మదరాసు ప్రభుత్వ ఋణములు

3%	ఋణము	1952	97-8-0 97-10-0
3%	,,	1958	97-8-0
3%	,,	1959	95-4-0 95-6-0

మైసూరు ప్రభుత్వము

3%	ఋణము	1956-61	103-12-0
3½%	,,	1951-58	107-8-0
4%	,,	1953-63	115-7-0
5%	,,	1955	126-2-0
5½%	,,	1941-51	102-0-0 102-9-0

కొచ్చిను ప్రభుత్వము

3½%	ఋణము	1956-61	103-10-0
5%	,,	1943-53	105-4-0
6½%	,,	1956	103-14-0

మదరాసు ధాన్యపు మార్కెటు

(12-3-1941)

బియ్యము నూకలు

మిడోస్ యెస్ట్ర	(218)	10-4-9	10-6-9
డిటో	,,	9-14-9	10-2-9
సుగంధి ఎక్స్ట్రా	(214)	10-6-9	10-10-9
,,	218	9-15-9	10-2-9
,,	218	10-6-9	10-8-9
బజారునూకలు	(218 పౌ)	8-10-9	9-10-9
డిటో	218	9-4-9	10-8-9
స్మాల్ మిల్ బియ్యం	164	9-2-9	9-4-9
సుగంధి బియ్యం	214	12-8-9	12-12-9
రామసాగర్ బియ్యం	162	9-8-9	9-12-9
మాదియా	228	14-4-9	14-12-9
మిల్చర్	(166 పౌ)	9-0-9	9-4-9
నాగరా	(166 పౌ)	10-10-9	11-0-9
బెల్లం నాగరా	156	8-14-9	9-0-9
సీతాసాల్	156	11-0-9	11-4-9
కుర్దారోడు	156	9-8-9	9-10-9
బాసామణి	,,	10-4-9	10-6-9

ధాన్యములు

కందిపప్పు	(203)	9-10-9	10-4-9
అనుములు	154	14-0-9	14-8-9
లాకి పప్పు	(214 పౌ)	9-8-9	10-0-9
ఉద్దులు	218	11-0-9	11-4-9
రంగూన్ సెనగలు	193	9-8-9	9-10-9
రంగూన్ శెనగపప్పు	214	10-8-9	10-10-9
పంజాబు సెనగలు	(203)	10-8-9	10-10-9
హిందుస్తాన్ శెనగలు	(193)	8-12-9	8-14-9
,, సెనగపప్పు	224	11-4-9	11-10-9
జింక శెనగ పిండి	196	11-6-9	11-8-9
స్టీమరు మైదాపిండి	,,	14-2-9	14-4-9
బీగం మైదాపిండి	,,	13-2-9	13-4-9
అలచందులు	(216)	న్యూ 12-8-9	12-12-9
యెల్లో బీన్స్	216	7-0-9	7-4-9
బటర్ బీన్స్	216 పౌ	10-12-9	11-0-9
పట్టాణి	195 పౌ	11-8-9	12-8-9
అస్కా	227	26-12-9	27-8-9
నామ అలచందు	216	9-0-9	9-8-9

మద్రాసు రేడియో

(14-3-1941)

మదరాసు స్టేషను

(వి. యు. యం. 211 మరియు 41.27 మీటర్లు) ఉదయం : 7-30 గం. "స్వాగతం" (రికార్డులు.) 7-35గం. తెలుగులో వార్తలు. 7-45 గం. తమిళమున వార్తలు. 7-55 గం. శ్రీ పురుకోట్ట సుబ్రహ్మణ్య అయ్యర్ (మురళి) 8-20 గం. ఫిలింపాటల రికార్డులు. 8-50 గం. ఆంగ్లమున వార్తలు. 9-0 గం. ముగింపు.

(211 మరియు 31.35 మీటర్లు.) మధ్యాహ్నం : 1-30 గం. ఆంగ్లమున వార్తలు. 1-35 గం. శ్రీ పురుకోట్ట సుబ్రహ్మణ్య అయ్యర్ (మురళి) 2-0 గం. హైస్కూల్ శిక్షా ప్రసారం. 2-30 గం. ఫిలింపాటలరికార్డులు. 2-45 గం. తమిళమున వార్తలు. 2-50 గం. తెలుగులో వార్తలు. 2-55 గం. వాద్య సంగీతము. 3-0 గం. ముగింపు

(211 మీటర్లు.)సాయంకాలం : 4-0 గం. పిల్లలకై విద్యావిషయిక ప్రసారం (తెలుగు) 4-30 గం. యూరోపియను సంగీతపు రికార్డులు. 5-0 గం. శ్రీమతి కాదంబి (వీణ, గాత్రం) 5-45 గం. జంత్ర సమ్మేళనం. 6-0 గం ఆంగ్లమున వార్తలు 6-5 గం. శ్రీ జి. ఎస్. దండపాణి (గాత్రం)6-30 గం. శ్రీ వి. సేతురామయ్య (ఫిడేలు) 7-0 గం. ప్రపంచ పరిస్థితుల సమీక్ష. (అరవం) 7-15 గం. వాణిజ్య వార్తలు. 7-20 గం. తెలుగులో వార్తలు. 7-35 గం. తమిళమున వార్తలు. 7-50 గం. శ్రీమతి నీలమ్మ కాదంబి (వీణ గాత్రం) 8-30 గం. ప్రపంచ పరిస్థితులు - బి. బి. సి. ప్రసంగం. 8-45గం. శ్రీ వి. సేతురామయ్య (ఫిడేలు) 9-15 గం. స్థానికవార్తలు, ప్రకటనలు. 9-20 గం. ఆంగ్లమున వార్తలు. 9-30 గం. బి. బి. సి. వార్తలు. 10-30 గం. ముగింపు.

(60.98 మీటర్లు.) సాయంకాలం : 4-0 గం. నుండి 5-45 గం. వరకు 211 మీటర్లలో వలె. 5-45 గం. విరామం.

(87.34 మీటర్లు.) సాయంకాలము: 6-0 గం. నుండి 6-5 గం. వరకు 211 మీటర్లలో వలె. 6-5 గం. గ్రామీణులకై కార్యక్రమం 6-30 గం. కన్నడమున వార్తలు. 6-40 గం. నుండి 9-30 గం. వరకు 211 మీటర్లలో వలె. 9-30 గం. గ్రామఫోను రికార్డులు. 9-45 గం. యూరోపియను సంగీతపు రికార్డులు. 10-30 గం. ముగింపు.

జగన్నాధ పండితరాయలు

చెన్నపురి, మార్చి 11:—

చెన్నపురి ఆంధ్రమహాసభలో డా॥ దంటు సుబ్బావధానులుగారు నిన్న రెండవ పర్యాయము పండితరాయలగోష్ఠి జరిపిరి. తదుపరి తమ సంస్కృత రచనలను వినిపించిరి. ఆపై అధ్యక్షులు డా॥ సీతాపతిగారు, దోమా వెంకటస్వామి గుప్తగారలు పండితరాయల ప్రతిభను అవధానులుగారి రచనలను ప్రశంసించుచు మాట్లాడినమీదట శ్రీ చల్లా సత్యనారాయణగారి అభివంద నములతో గోష్ఠి ముగిసెను.

క్రొత్త జిల్లా సూపర్నెంటు

ఎం. కృష్ణమానాయుడుగారు కర్నూలు జిల్లాలో పోలీసు అసిస్టెంటు సూపర్నెంటు విశాఖపట్నం జిల్లా సూపర్నెంటుగా మార్చబడిరి.

శ్రీ సమర్థ సంప్రదాయ భజనసభ:— పై సభ యాజమాన్యమున మదరాసు గోవిందప్ప నాయని వీధిలోనుండు శ్రీ కన్యకాపరమేశ్వరీ దేవాలయపు స్థలములో రేపు 14 తేది శుక్రవారం సాయంత్రం 6 గంటలకు శ్రీమతి జి. రాజాంబాళ్ సంగీతం (గాత్రం) యస్. రాజరత్నం, (ఫిడేలు) యస్. రాజప్ప (మృదంగం) యస్. కృష్ణప్ప (కంజీర) ప్రదర్శింతురు.

వేరుసెనగలు

చెన్నపురి మార్చి 13:—

(351 పౌ॥ బా॥ 1-కి ఎక్సు కోస్తాగిడ్డంగులు)		
మెషీన్ పప్పు ఆఫీసురకం	21-4-0	21-8-0
స్థానిక రకం రూ	20-8-0	20-12-0
(గామకొనుగోలు		
తేరు సెనగనూనె (ఇంగ్లీషుకాండి 500 పౌనులు గలది 1-కి) పాండుచ్చేరి అండు కడలూరు కడప, పొద్దుటూరు రెడి		45-8-0
చెక్కురకం		49-0-0
బెంకాయనూనె కాండి కొచ్చిరకము 500 పౌనులు గలది వెల		
కొలంబో	62-8-0	63-0-0
అమూదము (మిల్ డిలెవరి) ఎక్సు పెల్లరు ఫర్ ఇంగ్లీషు కాండి 500 పౌనులు గలది		65-0-0

చక్కెర ధరలు

చెన్నపురి, మార్చి 13:—

ప్యారీ	27-14-9
మాండియా బస్తా 1-కి స్టాపులేదు	
ఉయ్యూరు చక్కెర 9 మణుగుల	26-10-9
కాన్పూరు	26-14-9 27-8-9
చంపరాన్	29-12-9

ఆంధ్రపత్రిక

1941-42

వృష సంవత్సరం

ఉగాది సంచిక

బాల్య కౌమార యౌవనముల నధిగమించి, 31 యేండ్ల ప్రౌఢ వయస్కురాలవలె అరిలేరి వెలువడిన మా "వృష ఉగాదిసంచిక" మీ యింటి నలంకరింప నువ్విళ్లూరుచున్నది.

సర్వాలంకారసమన్వితమై, ఆంధ్ర విద్వన్మహాజనులు వ్రాసిన సారస్వత, సాంఘిక, చారిత్రక, రాజకీయాది నానా విషయక విజ్ఞానసౌరభముల నెదజల్లుచు, మీ ఆదరణకై యెదురుచూచుచున్నది.

ప్రతి 1-కి ఒకరూపాయ మాత్రమే

సమీపమున గల మా యేజంట్లవద్దగాని లేక మాకు వ్రాసిగాని తెప్పించుకొనుడు.

మేనేజరు, ఆంధ్రపత్రిక, 7, తంబుచెట్టి వీధి, మదరాసు.

రిఫర్డ్ ట్రయల్సు:

తూర్పు గోదావరి హత్యకేసు

న్యాయమూర్తులతీర్పు

(న్యా॥ బర్న్, న్యా॥ మాకెట్ గార్ల ఎదుట)

మదరాసు, మార్చి 12:—

తూ॥ గో॥ జిల్లా సెషన్సుజడ్జిచే ఉరిశిక్ష విధింపబడిన అన్నిక లక్ష్మాడు అను వానిపై ఉరిశిక్ష ఖాయపరచుచును, మిగిలిన నలుగురికి యావజ్జీవ ద్వీపాంతరవాసశిక్షనుగను మార్చుచూ న్యాయమూర్తులు తీర్పునిచ్చిరి.

పై ఈ అయిదుగురు సిద్ధవారిపాలెంలో చింకిఅసహాయుడు అనే వానిని గత సెప్టెంబరు 25 వ తేదీన శత్రుత్వమును పురస్కరించుకొని హత్య గావించిన నేరమునకు సెషన్సు జడ్జిచే విచారింపబడిరి.

న్యాయమూర్తులు

ముద్దాయిలను హత్యానేరమునకు శిక్షించుట యుక్తముగనున్నదనియు కాని, న్యాయమును గమనించిన మొదటి ముద్దాయికి మాత్రము ఉరిశిక్ష ఖాయపరచి మిగిలినవారికి యావజ్జీవ ద్వీపాంతర వాస శిక్షవిధించుట మంచిదని తమకు తోచుచున్నదనిరి.

మిస్. ఇ. టి. బొక్కమ్మాల్ గారు అప్పెలెంట్ల తరపుననూ, పబ్లికు ప్రాసిక్యూటరు క్రౌన్ తరపుననూ వాదించిరి.

రాజకీయఖైదీలకు బేడీలు

ఇకముందు వడవు

మదరాసు, మార్చి 12:—

రాజకీయఖయిదీలకు బేడీలువేసి తీసుకపోవుచున్నారని, ఫిర్యాదుగ పత్రికలలో యిదివరకు ప్రకటింపబడినది. దీనినిగూర్చి ప్రభుత్వమువారు విచారణచేయగ, పొరబాటున జరిగినదని తెలియుచున్నది.

ఖైదీలు దౌర్జన్యమునకు గడంగినవారయినను, లేదా తప్పించుకు పారిపోయే స్వభావం గలవారైనను చేతులకు బేడీలు వేయాలని నిబంధనగలదు. రాజకీయ ఖైదీలవిషయమున అట్టి అనుమానాలకు అవకాశములేదు. కావున వారికి బేడీలువేయరాదని ప్రభుత్వం వారు గట్టి ఉత్తరువులు పంపిరి. ఇపుడు సంకెళ్లువేయుట, నిబంధనలను సరిగ అర్థం చేసుకొనకపొర బాటుగ జరిగినదనియు, యిక ముందు యిట్లు జరుగకుండ ప్రయత్నించబడునని యు తెలియుచున్నది.

చేతిమగ్గములవిచారణసంఘం

బెంగుళూరు, మార్చి 12:—

భారతప్రభుత్వమువారిచే చేతిమగ్గముల పరిశ్రమ పరిస్థితులను తెలుసుకొనుటకు నియమింపబడిన విచారణ సంఘమువారు ఇచ్చట సమావేశమై చర్చల సలిపిరి. మధ్యాహ్నము నేతవారియొక్కయు, సాహుకార్ల యొక్కయు విన్నపముల వినిరి. చేతిమగ్గములవారిండ్లకుపోయి వారి కష్టనిష్ఠురములను విచారించిరి. సంఘమువారికి చేనేతకార్మికులు, బట్టలవర్తకులు, ఛాంబరువారు విజ్ఞప్తి పత్రములు సమర్పించిరి. మైసూర్ సంస్థానములో గల ఫ్యాక్టరీలను చూచుచున్నారు. డా॥ థామస్ గారు ఈ నెలాఖరుకు తయారుచేయగల మనిరి. (అ. ప్రె.)

యుద్ధనావల నిర్మాణము

బ్రిటిషు పనివారు

కెనడా వెళ్లుచుండుట

లండన్, మార్చి 11:—

కెనడాలో త్వరితత్వరగా నిర్మింపబడుచున్న యుద్ధనావల నిర్మాణమునకై అనగా డిస్ట్రాయర్ల నిర్మాణమునకై అనుభవముగల బ్రిటిషు నౌకా నిర్మాణకుశలులు కెనడా వెళ్లుచున్నారు-అని కొనుసంసభలో సర్ఫయి మంత్రి ప్రకటించెను.



తెల్ల రోజాపువ్వుయొక్క వాసనను గలది... మందమారుతమువలె బడలికను పోగొట్టును

దీని వాసన దీనియందే చూడవచ్చును. మనోహరమైన, ఉల్లాసము గలుగజేయు, అద్భుతమైన దీని వాసన ఇంపైన రోజామొగ్గల వాసనవంటిది. చల్లని గాలి ఎట్లు బడలికను పోగొట్టునో అలాగే ఈ వైట్ రోసు సోపు శ్రమను పరిహారముచేయును. దీనితో ఒకతడవ స్నానము చేసినతోడనే, క్రొత్త బలమును, యౌవనమును, అందమును పొందెదవు. చాల తక్కువవెలకు, చాల సుఖమును గలుగజేయు ఈ సోపును నీవు పొందవచ్చును. ప్రతి ఒక్క మానవునకు తగిన శ్రేష్ఠమైన సోపు ఇది.

VINOLIA WHITE ROSE SOAP

VINOLIA CO. LIMITED, LONDON, ENGLAND

VWR. 6-172-55 TL.

బ్రిటిష్ వారి దేహబలము

అమెరికను డాక్టరు ప్రశంస

న్యూయార్కు, మార్చి 11:—

బ్రిటిష్‌వారి దేహబలము, నరముల పటుత్వము అప్రతిమానము అని అ॥ ఇం॥ రాష్ట్రముల ఆరోగ్యశాఖ సర్జను జనరలు డా॥ థామస్ పారన్ గారు ప్రకటించిరి. ఆయన యిప్పుడే బ్రిటనునుండి అమెరికా తిరిగి వచ్చెను. బ్రిటిషువారి ఆరోగ్యము ధైర్య సాహసములు నిరుపమానములు బ్రిటనులో అంటు జాడ్యములు లేవు. ఇన్ఫ్లూయెంజా జ్వరము అమెరికాలోకంటె తక్కువ గానున్నది. పౌరరక్షణ యేర్పాటులు యిందుకు కారణము. బాంబులవర్షమును పురుషులకంటె స్త్రీలు యెక్కువ ధైర్యముతో సహించుచున్నారు. బాంబులవలని నష్టములను తొలగించుటకు పురుషులతోబాటు స్త్రీలును పనిచేయుచున్నారు. బ్రిటిషువారి నరములపటుత్వము అసమానము. కారణమాత్రము నాకు తెలియదు, అని డాక్టరుగారు చెప్పిరి.

ఆస్ట్రేలియా సేనలు

లండను, మార్చి 12:—

ఆస్ట్రేలియను ఇంపీరియలు సైన్యము, న్యూజిలాండు ఎక్సుపెడిషనరీ సైన్యము ఇంగ్లాండునుండి వేరొక యుద్ధరంగమునకు పోయినవి. కొంతకాలం క్రిందట చేరువ ప్రాచ్యదేశమునందు సురక్షితంగా చేరెను.

ఫ్రెంచిసామ్రాజ్యరక్షణము

వీచీప్రభుత్వమువారు

కృతనిశ్చయులై యుండుట

వీచీ, మార్చి 11:—

జనరల్ నాగాండు వీచీనుండి ఆఫ్రికాలోని ఆల్జీర్సునకు తిరిగిపోయిన విషయము ధ్రువపరుపబడినది.

ఫ్రెంచి సామ్రాజ్యమునకై శత్రువులు పన్నుచున్నదానిని తమ సర్వశక్తుల నక్షించుటకు వీచీప్రభుత్వము కృతనిశ్చయులయియున్నారని నాగాండుగారు ఆల్జీర్సులో చెప్పినట్లు అఫిషియల్ న్యూస్ ఏజన్సీకిటాంజీరు నుండి వచ్చినవార్త తెలుపుచున్నది. ఫ్రెంచి నేషనల్ కౌన్సిలులో కొందరు మహమ్మదీయులను నియోగించి ఫ్రెంచు ఉత్తర ఆఫ్రికా బంధములనుదృఢపరిచెనని ఆయన చెప్పెను.

ఆల్జీరియా గవర్నరు- డార్లను

సంభాషణలు

లండన్, మార్చి 11:—

నిన్న వీచీ వచ్చిన ఆల్జీరియా గవర్నరు ఆడ్మిరల్ గారు అడ్మిరల్ డార్లను గారితో దీర్ఘముగా మాట్లాడిరి. అని జర్మనీవారి వళ మునున్న ప్యారిస్ రేడియో తెలుపుచున్నది.

భూకంపం

రాయల్పాడు, మార్చి 12:—

కొట్టి కెకండ్లు వేసుటయను కి॥20 గంట యిచట భూమి మెల్లగకంపించినది. (అ. ప్రె.)

ఆంధ్రపత్రిక

1941 సం. మార్చి 13 తేది గురువారము

అమెరికాయెడల బ్రిటిషు ప్రధాని కృతజ్ఞత

మలబార్ వీణాసబ్బు

మూలబడిన రాటాలు బయటికి తీయబడుచున్నవి

నిర్మాణ కార్యక్రమానికి స్థానికసంస్థల సహకారం

బందరులో ఉపాధ్యాయశిక్షణసంస్థ

ఆంధ్రదేశంలో నిర్మాణకార్యక్రమముపై గౌరవ డైరక్టరుప్రకటన

(స్వకీయవిలేఖరి)

రాజమహేంద్రవరము, మార్చి 11:— 1940 లో సత్యాగ్రహ ఉద్యమము ప్రారంభమైనది మొదలు ఆంధ్రదేశములో జరిగిన నిర్మాణ కార్యక్రమమును గురించి ఆనరరీ డైరక్టరుగారగు శ్రీ తంగిరాల రాఘవరావు వి. ఏ గారు లోకస్టేటుమెంటు నిచ్చిరి. ఆంధ్రమహాజనసభ ఆధ్యక్షులు లీడిగురు ప్రభృతులు పాల్గొనినవి. 20 పట్టణములలో నిర్మాణపంథము తీర్పాటుచేయబడినది. ఈ 20 పట్టణములలో 80 చరఖాపాఠశాలలు గలవు. ఈపాఠశాలలో స్వయముగా నూలువడుకుటకు తగిన అవకాశము నిచ్చి స్వయముగా నూలువడుకుటయే ఉత్తమధర్మ మని గ్రహించునట్లు చేయుచున్నారు. ఈ 20 పట్టణములలో నాల్గువేల చరఖాలు పని చేయుచున్నవి. ఒకొక్క పట్టణములో ఒక్కడే ఒక పురుషుడు కార్యదర్శులుగా నున్నారు.

పైన చెప్పిన 20 పట్టణములలోగాక నాల్గు జిల్లాకార్డుల అధ్యక్షులను ప్రెసిడెంటులుగా పెట్టి, నాల్గుజిల్లాలలో నిర్మాణసంఘములను ఏర్పాటుచేసినారు. ఈ నాల్గుజిల్లాలలో ప్రతి తాలూకాకు పలుకుబడిగల కార్యదర్శులను ఏర్పాటుచేసినారు. ప్రతితాలూకాలో పలుకుబడిగల ఆర్థిక సంఘములద్వారా డబ్బును వసూలుచేయుటకు ఏర్పాటుచేసినారు. పల్లెటి గ్రామములలో పని బాగా జరుగుచున్నదని వ్రాసిరి.

ఈ మూడు నెలలనుంచి చేయుచున్న పనివలన స్వయముగా నూలువడుకవలెనని కోరిక ప్రజలలో ఎక్కువగుచున్నది. పాతరాటములను తిరిగి బయటకుతీసిరి. స్వయముగా నూలు తీసిన నూలును బట్టలక్రింద నేయించుమని పలువురు పలుతావులకోరుచున్నారు. స్థానిక నిర్మాణసంఘములు, స్పెన్నర్సు ఎసోసియేషన్ వారు తగినసాహాయ్యమునిచ్చుటకు సర్వవిధముల ప్రయత్నించుచున్నారు.

పాఠశాలలో నూలువడుకడం

పదిజిల్లాబోర్డులవారు తమ యాజమాన్యమునున్న పాఠశాలలో వకేషనల్ విద్యక్రింద రాట్నము మీద నూలు తీయుటయీనూతనమువడుకుటకుగాను 50 వేల రూపాయలను శాంక్షను చేసినారు.

ఇటులనే 15 మునిసిపాలిటీలవారు 15 వేల రూపాయలను శాంక్షను చేసినారు.

ఉపాధ్యాయులకు ట్రెయినింగు

నూలుతీయు విషయములో తగినసలహాలనిచ్చి కార్యక్రమమును నడుపుటకు ట్రెయినింగు అయిన ఉపాధ్యాయులు శాశ్వతులై యున్నారనియు, యీ లోటును భర్తీచేయుటకు బందరులో పెంటలు ట్రెయినింగు ఇనిస్టిట్యూటును పెట్టుటకు ఏర్పాటు చేయబడినదని వ్రాసిరి. నిర్మాణ కేంద్రములలోను, వ్యక్తులవలనను వడుకుబడిననూలును తీసికొని దానికి బదులుగా గుడ్డనిచ్చుటకు అఖిల భారత ఖాదీ బోర్డు వారు ఏర్పాటు చేయుచున్నారు.

తూర్పు గోదావరిజిల్లా కమర్షల్ మ్యూజియము

రాష్ట్ర కమర్షల్ మ్యూజియముగా మార్చుటకు ఏర్పాటులు

ఖద్దరుగుడ్డలనే ప్రదర్శింప తీర్మానము

(స్వకీయవిలేఖరి)

రాజమహేంద్రవరము, మార్చి 11:— నేటి ఉదయము శ్రీ రాతుబహద్దరు అవసరాల రామారావుగారి అధ్యక్షతక్రింద తూర్పు గోదావరిజిల్లా కమర్షల్ మ్యూజియమువారి సాధారణ సంఘసభ జరిగెను. శ్రీ డాక్టరు భోగరాజు పట్టాభి సీతారామయ్య పంతులుగారు సభకు విచ్చేసిరి. తూర్పు గోదావరిజిల్లా కమర్షల్ మ్యూజియమును ఆంధ్ర రాష్ట్ర కమర్షల్ మ్యూజియముగా మార్చుటకు తగిన ఏర్పాటులను చేయుటకు సభవారు ఏకగ్రీవముగా తీర్మానించిరి.

ఖాదీబట్టలే ప్రదర్శింపబడును

బట్టలకు సంబంధించినంతవరకు చేతితో వడికిన, చేతితో నేసిన బట్టలను తప్ప తదితర బట్టలను మ్యూజియములో ఎక్జిబిట్సుగాగాని, అమ్మకము నిమిత్తముగాని పెట్టకుండుటకు సభవారు ఏకగ్రీవముగా తీర్మానించిరి. మ్యూజియములో సర్టిఫయిడు ఖాదీ శెక్షను నొకదానిని అమ్మకము నిమిత్తము ఏర్పాటు చేయుటకును, ఇందుకుగాను అఖిలభారత స్పెన్నింగు ఎసోసియేషను ఆంధ్ర బ్రాంచి వారితో యీ సందర్భమున రాయబారములను జరుపుటకును సభవారు ఏకగ్రీవముగా తీర్మానించిరి. మ్యూజియములో స్పెన్నింగు ట్రయినింగు సెంటరు నొకదానిని పెట్టుటకును, తగిన ట్రయినింగులోనగుటకు కేంద్ర ట్రయినింగు పాఠశాలకు బందరు కొంతమందిని పంపుటకును సభవారు ఏకగ్రీవముగా తీర్మానించిరి.

తూర్పుగోదావరిజిల్లా కమర్షల్ మ్యూజియము కార్యదర్శియగు శ్రీ వెన్నేటి సత్యనారాయణగారు డాక్టరు భోగరాజు పట్టాభి సీతారామయ్య పంతులుగారి గౌరవార్థము నేటి ఉదయము కమర్షల్ మ్యూజియమునుహాలులో అల్పాహారవిందు నొసంగిరి.

కుమారి డి. ఎస్. రాజ్యలక్ష్మి

ప్రాక్పశ్చిమ వేదాంతములగూర్చి వ్యాస రచనపోటీయందు ప్రథమ బహుమతి ఎర్నుకైను బంగారు పతకమును బడసిన విదుషీమణి.

తెలగపాములవారిగ్యాంగు కేసు

కడపలో విచారణ ప్రారంభమగుట

కడప, మార్చి 11:— ఈజిల్లాలోనుపరిసరజిల్లాలలోనుఈగ్యాంగువారు దొంగతనములు డకాయితీలు కర్ణచోరీలు పగైరా నేరములు చేసినందులకై ప్రభుత్వమువారు వీరి విషయమై పత్తాతీయగలందులకై శ్రీ యి. శ్రీనివాస మొదలియారు సబ్ ఇన్సుపెక్టరుగారిని నియమించియుండిరి.

శ్రీ బి. మాధవరావునాయుడు గారిని స్పెషలు మొదటి తరగతి మేజస్ట్రేటుగా ఈకేసును విచారించుటకు ప్రభుత్వంవారు నియమించి యున్నారు. వారు ఈదినము కేసును విచారించుటకు తమ కోర్టును తాలూకా ఆఫీసు కాంపౌండులో జరిపిరి.

ఇందులో 54 మంది ముద్దాయిలు దాదాపు 400 మంది ప్రాశిక్యూషను తరఫున సాక్షులున్నారు. (స్వ. వి.)

బిజావర్ మహారాజాగారు ఢాకా మార్ మాల్కన్ సింగుగారి పుత్రుడైన గోవిందసింగుగారిని వారసునిగ వైస్రాయి అంగీకరించిరి.



మైసూరు మహారాజాగారు, బొంబాయికి పోయినపుడు ఘనమగు స్వాగత మొసంగబడెను.

వైదికధర్మ పరిషత్తు

నంద్యాలలో వార్షికోత్సవములు

నంద్యాల, మార్చి 10:— పై పరిషత్తు కార్యదర్శి విద్వాను మద్దలపల్లి వెంకట సుబ్రహ్మణ్య శాస్త్రిగారిట్లు వ్రాయుచున్నారు:— నంద్యాలలో ఈమార్చి 8 9 తేదులలో వైదికధర్మ పరిషత్తువారిచే పరిషత్ప్రథమ వార్షికోత్సవము జరుపబడెను. ఉపన్యాసచక్రవర్తి బ్రహ్మశ్రీ ప్రభాకర ఉమామహేశ్వర పండితులు లక్ష్యకులుగా దయచేసి రెండు దినములు ప్రధానోపన్యాసము లొసగిరి.

8 వ తేది శనివారం ఉదయము పండితులవారి కుత్సవము, సాయంతనము 6 గంటలకు సభాసమావేశము ఆసభకు శ్రీమాన్ నంద్యాల నరసింహాచార్యులుగా రధ్యక్షులుగా నుండిరి.

సభకు రాజాలక జగన్నాథేశ్వరవనములతో మాధ్వశ్రీ కాశీ కృష్ణాచార్యులు గారును (గుంటూరు), బ్రహ్మశ్రీ జటావల్లభుల పురుషోత్తమ ఎం. ఏ. గారును (కోటూరు) బ్రహ్మశ్రీ కళాప్రపూర్ణ జనమంచి శేషాద్రి శర్మగారును (కడప) బ్రహ్మశ్రీ విద్వాన్ టి. భాస్కరశాస్త్రిగారును (ఆదవాని), బ్రహ్మశ్రీ విద్వాన్ రావాడ వేంకటరామశాస్త్రిగారును (బళ్లారి) వ్రాసిన లేఖలు చదువబడెను. కార్యదర్శిచే వార్షికనివేదిక పఠింపబడెను.

వార్షిక నివేదిక

వార్షిక నివేదికలో ఈ పరిషత్తునకు మాఘశు. 10 లతో రెండవవత్సర మారంభమైనదనియు, ఈ యేడాదిలో 73 సమావేశములు జరుపబడినవనియు, 8కరపత్రములు ప్రకటింపబడినవనియు, దీపావళి మొదలుగా బండుగలయు, పర్వములయు నిజస్వరూపమీ పరిషత్పక్షమున వెలువరింప బడునదిగేయావదాంధ్ర లోకమునకును ఆంధ్రపత్రికాధిపతుల యాదరముతో ఆంధ్రపత్రికలో ప్రచురింపబడుచు వచ్చినదనియు, ఇప్పటికి 108 మంది సభ్యులు చేరిరనియు దెలియబఱుప బడినది.

అధ్యక్షోపన్యాసము

రాత్రి 8-45 వఱకు 2½ గంటసేపు 'హిందూమత ప్రభావము' అని పండితులవారు తమ యసాధారణ ధోరణిలో నుపన్యసించి శ్రోతలకు మతాధినివేశ బీజములను నాటివేసిరి. హిందూమతమును గుఱించి నామకరణము మొదలుగా నసేకము లక్షణపూర్వములైన విషయముల నుద్బోధించిరి. పురుషులలో స్త్రీలు పురుషులు సభనలంకరించిరి.

9 తేది ఆదివారము సాయంత్రం 5-45 గంటలకు సమావేశమైన సభలో పండితులవారు హిందూ మతములోని లౌకికత్వము, హిందూ మతములోని దాంపత్య సౌభాగ్యము, హిందూమతములో దాంపత్యానుబంధము, స్వరాజ్య సంపాదనకు మతాధ్యక్షత మున్నగు విషయములను 3 గంటల కాలము గంభీరోపన్యాసమును గావించిరి. ఈ నాడు స్త్రీలు, పురుషులు విశేషముగా సభ నలంకరించిరి. వీరి ఉపన్యాసము వల్ల ఒకనూతన తేజమును రగుల్కొనినదని చెప్పవచ్చును. మఱికొన్ని యుపన్యాసములు ప్రసాదింప గోరుచు శ్రీ రాజా సుబ్బరాయుడు శ్రేష్ఠిగారు (పైప్ చేర్మన్) శ్రీ కన్యకా పరమేశ్వరీ దేవాలయములో నే డొకయుపన్యాసమును కేర్పాట్లు చేసిరి.

క॥ శ్రీ॥

యస్. ఆంజనేయులుగారు

బళ్లారి న్యాయవాది ప్రముఖుని నిర్యాణము

బళ్లారి, మార్చి 11:— బళ్లారిలో ప్రముఖ న్యాయవాదులలో నొకరగు శ్రీ యస్. ఆంజనేయులుగారు గత శనివారముఱాత్రి యిచ్చట తమ స్వగృహములో 64 వ ఏట స్వర్గస్థులైరి.

వీరు పూర్వము పబ్లికు ప్రాశిక్యూటరుగాను, కౌన్సిలాఫ్ స్టేట్ అధ్యక్షులుగాను ఉండిరి. వీరి ధర్మపత్ని స్థానిక మహిళామండలి కధ్యక్షురాలు. వీరి కుమారుడైన విజయరంగముగారు పోలీసు డిప్యూటీ సూపరెండెంటుగా నున్నారు. మంత్రోకకుమారుడైన వేణుగోపాలుగారు కౌన్సిలాఫ్ స్టేట్ కార్యదర్శి. స్వర్గీయ ఆంజనేయులుగారి కింకను యిద్దరుపుత్రులు, పుత్రికలు కలరు.

నిన్న జిల్లాకోర్టులో వీరి గుణస్తుతి నొనరించుచు, పబ్లికు ప్రాసిక్యూటరైన వృత్తుల్యుం జయశాస్త్రిగారు, శాసనసభ్యులగు బి. భీమరావుగారు మాట్లాడగా, జడ్జీగారు ఏకీభవించుచు, కోర్టును, అవసరపునిమిత్తము ముసినకిటపు, నాటికి వాయిదావేసిరి. జిల్లా మునసబుకోర్టు కూడ ఆంజనేయులుగారి గౌరవార్థము నిన్న మూయబడెను. క్లబ్బులు రెండూ మొన్న మూయబడెను. నిన్న రాయలసీమ మహాసభా స్థాయీసంఘసమావేశములో సానుభూతితీర్మానము కావింపబడెను. (స్వ. వి.)

హొసపేట కాంగ్రెసు మునిసిపలుసభ్యునిరాజీనామా

హొసపేట, మార్చి 11:— ఇచ్చటి మునిసిపాలిటీయందున్న కాంగ్రెస్ సభ్యుల మెజారిటి లేకపోవుటవలన బళ్లారి జిల్లాకాంగ్రెస్ కమిటీవారి ఆదేశానుసారముగా శ్రీ బి. పాంపాపతిస్వామిగారు నిన్నటిదినము తమ వైస్ ఛేర్మన్ పదవికిని, కౌన్సిలర్ పదవికిని రాజీనామాను బాధ్యతలేరి. (స్వ. వి.)

రాజోలుతాలూకా హిందీప్రచార మండలి

ఈమండలి సమావేశము ది 9-3-41 తేదీన రాజోలులో శ్రీ సాగిసూర్యనారాయణరాజుగారి అధ్యక్షతను జరుపబడెను.

శ్రీ అల్లూరి సత్యనారాయణరాజుగారి స్థానమున శ్రీ సాగి సూర్యనారాయణరాజుగారు మండలికి అధ్యక్షులుగా యెన్నుకోబడిరి. (ఉ. వి.)

ఇంకను గొన్ని యుపన్యాసములు జరుగుచు వాతావరణము కాన్పించుచున్నది.

హరికథా కాలక్షేపము

రాత్రి 10½ గం. నుండి పరిషత్కార్యక్రమాను సారము సెక్రటరీ శ్రీ జూపల్లి బ్రహ్మశ్రీ జూటూరు రామదాసుగారు సుభద్రా కళ్యాణము హరికథ చెప్పిరి.

ఈ ప్రకారముగా నీ రెండుదినములును పరిషద్వార్షికోత్సవము జయప్రదముగా జరిగెను.

భీమవరం పంచాయితీ ధనాపహరణం కేసు

నిందితులపై ఛార్జీలు ప్రేము చేయబడుట

గవర్నరు అనుమతి అశాస్త్రీయమగు వాదమును మాజిస్ట్రేటు నిరాకరించుట

(స్వకీయవిలేఖరి)

భీమవరం, మార్చి 11:— భీమవరం పంచాయితీబోర్డు సొమ్ములను అపహరించినారనిన్నీ, అందువిషయములో తప్పుడు రసీదులు ఇవ్వబడినవనిన్నీ, శ్రీ గన్నాబత్తుల నారాయణమూర్తి, (మాజీ అధ్యక్షులు, శ్రీనందమూరి బ్రహ్మానందం మాజీ ప్రెసిడెంటు డెలిగేట్ శ్రీ పెన్మత్స రామానంజరాజు (హెడుగుమాస్తా) శ్రీ ద్వారపురెడ్డి శ్రీరామమూర్తి శ్రీయర్రాకన్నయ్యనాయుడు (మాజీ హెడ్డుమస్తా) గార్లపైని మద్రాసు సి. ఐ. డి. వారు పెట్టిన ఎనిమిది కేసులలోనూ, పిర్యాదితరఫు సాక్ష్యము అయిన పిమ్మట ఆర్డరుమెంట్సులో ముద్దాయిల తరఫున క్లీడరుగానైన శ్రీ ఆర్. వి. రామారావునాయుడుగారు వాదించిరి. ఈకేసులు పెట్టుటలో మదరాసు గవర్నరుగారు యిచ్చిన అనుమతి, శాస్త్రసమ్మతమైనది కాదనిన్నీ, గవర్నమెంటు ఆఫ్ ఇండియాయాక్టు 270 సెక్షను ప్రకారం కూడా అనుమతి లేనందున ఈకేసులు నిలువజాలవనిన్నీ, వాదించినారు. అందుపైని సదరు వాదన సరి అయినది కాదనిన్నీ, గవర్నరుగారి అనుమతి, క్రమప్రకారమే ఉన్నదనిన్నీ, తీర్పు ఇస్తూ నిన్నటిదినమున భీమవరం సబ్ డివిజినల్ మేజస్ట్రేటుగారైన శ్రీ దర్జా సుబ్బరాయశాస్త్రిగారు ఈ క్రింది విధముగా నూచించిరి.

గవర్నరు ఉత్తరువు క్రమమైనది

"మంత్రివర్గము 2940 సం॥రం ఫిబ్రవరి నెలలో, రాజీనామా యిచ్చినపిమ్మట, మదరాసు ప్రభుత్వము గవర్నరుగారు, సలహాసంఘముతో, ఈ రాష్ట్రమునకు, ప్రధానిగానే కాకుండా, చక్రవర్తిగారి, యొక్క, రిప్రజెంటేటివ్‌గా, తనయొక్క, స్వతంత్ర అధికారముతో కూడ సాగించుచున్నారు. కాబట్టి, ఈ కేసులో ఇచ్చిన ఉత్తర్వులు గవర్నమెంటువారి తరఫున నే కాకుండా, గవర్నరు, తన స్వంతహోదాలో (Individual discretion) కూడ ఇచ్చినట్టు ఎంచవలసియున్నది. ఈ సందర్భములో, లోకల్ బోర్డు గూర్చిక్రింద ఒక ఆర్డరునూ, క్రిమినల్ ప్రాసిజర్‌కోడ్ క్రింద ఒక ఆర్డరునూ, వేరువేరుగా అనవసరమునూ, అధికమునూ, అయివున్నది. రెండు సెక్షనులున్నూ, ఒకే ఆర్డరులో, తెల్పుతూ, యిచ్చిన అనుమతి ప్రస్తుతం, ఈ రాష్ట్ర ప్రభుత్వమువారియొక్క పరిపాలనకునూ, న్యాయశాస్త్రమునకునూ, సమంజసముగా ఉన్నది."

నిందితులపై ఛార్జీలు

సదరుప్రకారం తీర్పుఇస్తూ, రెండుకేసులలో, నేరము ఋజువుకాలేదని, ముద్దాయిలను, శ్రీ రామమూర్తి, నారాయణమూర్తి గార్లను మూడు గార్లను మూడు కన్నయ్య, నారాయణమూర్తి గార్లనున్నూ విడుదలచేసినారు. ఆరుకేసులలో మాత్రం వేరువేరుగా ఈ క్రింద ఉదహరించినరీతిని ముద్దాయిలపైని నేరారోపణగావింపబడినది.

(1) శ్రీ రామానుజరాజు, నారాయణమూర్తి, బ్రహ్మానందంగార్లు ముద్దాయిలుగా ఉన్న ఒకకేసులో, ఆఖరి ఇద్దరినీ విడుదలచేసి, రామానుజరాజుపైన, రు 9-12-0 లకు రసీదుయిచ్చి చిత్తాలో జ్యుగట్టనందున, ఇండియన్ పీనల్‌కోడ్లు 409 సెక్షన్ ప్రకారం నేరం మోపబడినది. వేరొకకేసులో నారాయణమూర్తి, శ్రీరామమూర్తి గార్లు ముద్దాయిలుగా ఉండగా, శ్రీరామమూర్తిని విడుదలచేసి, నారాయణమూర్తి గారిపైని 7-1-1936, 5-11-1936 తేదీలమధ్యన గ్రంథి చట్టారావు, రామానుజయ్యగార్లవద్ద సొమ్ములను వసూలుచేసి రసీదులను యిచ్చి, చిరాకు జ్యుగట్టకుండా, సొమ్ము అపహరించినట్టు 409 సెక్షను ప్రకారం నేరం మోపబడినది; మూడవకేసులో 4-2-1937 తేదీని గ్రంథి రామానుజయ్యగారివద్ద రు 250/- లు వసూలుచేసి అందుకు రసీదు యిచ్చి, రు 200/- మాత్రమే లెక్కలలో నమోదుచేసినట్టున్నూ, అందుకు శ్రీ రామమూర్తిగూడ, కారణభూతుడనిన్నీ, శ్రీరామమూర్తిపైని, 409, 477 ఏ. సెక్షనుల ప్రకారమున్నూ, నారాయణమూర్తిపైని 409 సెక్షన్ ప్రకారమున్నూ, నేరంమోపబడినది వేరొక కేసులో బ్రహ్మానందం, నారాయణమూర్తి, శ్రీరామమూర్తిగార్లు ముద్దాయిలు అయినందుగా, నారాయణమూర్తిని విడుదలచేసి, బ్రహ్మానందంపైని 409 సెక్షన్ ప్రకారమున్ను, శ్రీరామమూర్తిపైని 409, 34 సెక్షనులప్రకారమున్నూ 5-11-36 లగాయతు 4-2-37 తేదీలమధ్యను రు 330/- ల వరకూ సొమ్ములు వసూలుచేసి ఎక్కువంటుంటూ నమోదుచేయనందుకు నేరములు మోపుజేసినవి. మరొకకేసులో, బ్రహ్మానందం, నారాయణమూర్తి శ్రీ రామమూర్తి గార్లు 19-11-36 తేదీని, రు 140/- లకు గ్రంథి రామానుజయ్యగారికి రసీదు యిచ్చి రు 75/- లు మాత్రము లెక్కలలో నమోదు చేసినట్టు కేసుపెట్టబడగా, నారాయణమూర్తిగారిని విడుదలచేసి, బ్రహ్మానందంగారిపైని 409 సెక్షన్ ప్రకారమున్నూ, శ్రీరామమూర్తిపైని, 409, 477-ఏ ప్రకారము, నేరారోపణ గావించబడినది. ఆఖరి కేసులో మహమ్మద్ బషీరుద్దీన్‌గారివద్ద అయిదు రూపాయిలు వసూలుచేసి, లెక్కలలో నమోదు చేయకుండా సొమ్ము అపహరించినారని బ్రహ్మానందం, రామానుజరాజుగార్లపైని కేసు రాగా, బ్రహ్మానందంగారిపైని, 409 సెక్షన్ క్రిందనున్నూ రామానుజరాజుగారిపైని 409, 109 సెక్షనులక్రిందనున్నూ శ్రీ సుబ్బరాయశాస్త్రిగారు నేరం మోపినారు. అన్ని కేసులలోనూ ముద్దాయిలు అందరూ నేరము చేయలేదనిన్నీ, ప్రాథమికాలక్ష్యమైన పేటేంటు మెంటు దాఖలు చేసుకుంటానువిన్నీ జెప్పినారు.

ఫిర్యాదితరఫు సాక్షులను తిరిగి క్రాస్ చేసుకుంటూ మని ముద్దాయిలు తెల్పినందున శ్రీ సబ్ డివిజనల్ మేజస్ట్రేటుగారు అన్ని కేసులను ఈనెల 22 వ తేదీకి వాయిదా వేసినారు.

నరములు - గ్రంథులు

అమెరికన్ ఓంపోసా

అకాలవార్ధక్యమును నిల్పును. కాలేయ గ్రంథులకును, శరీరమందలి మిగత అవయవములకును, బలమును, జీవశక్తి నొసంగును. బలహీనత, క్రుంగుబాటులను బోగొట్టి జాపక శక్తిని ఎక్కువచేయును. వార్ధక్యము మాపి యౌవనము నొసంగును.

ఈస్టర్న్ చేంబర్ ఆఫ్ మెడిసిన్స్,
తపాలుపెట్టె 250, మద్రాసు.

మదరాసు ఏజంట్లు:-
దాదా అండ్ కంపెనీ,
బెజవాడ ఏజంట్లు:-
బెజవాడ మెడికల్ స్టోర్సు,
బెజవాడ.

మా స్టాలును చూడుడు
స్టాల్ నెం. 91 ఓంపోసా
ఎ. యస్. ఐ. ఐ. ప్రదర్శనము
బెజవాడ.

అన్నిఊరుల మందుపాపులలో దొరకును.

మున్ను, శ్రీరామమూర్తిపైని 409, 34 సెక్షనులప్రకారమున్నూ 5-11-36 లగాయతు 4-2-37 తేదీలమధ్యను రు 330/- ల వరకూ సొమ్ములు వసూలుచేసి ఎక్కువంటుంటూ నమోదుచేయనందుకు నేరములు మోపుజేసినవి. మరొకకేసులో, బ్రహ్మానందం, నారాయణమూర్తి శ్రీ రామమూర్తి గార్లు 19-11-36 తేదీని, రు 140/- లకు గ్రంథి రామానుజయ్యగారికి రసీదు యిచ్చి రు 75/- లు మాత్రము లెక్కలలో నమోదు చేసినట్టు కేసుపెట్టబడగా, నారాయణమూర్తిగారిని విడుదలచేసి, బ్రహ్మానందంగారిపైని 409 సెక్షన్ ప్రకారమున్నూ, శ్రీరామమూర్తిపైని, 409, 477-ఏ ప్రకారము, నేరారోపణ గావించబడినది. ఆఖరి కేసులో మహమ్మద్ బషీరుద్దీన్‌గారివద్ద అయిదు రూపాయిలు వసూలుచేసి, లెక్కలలో నమోదు చేయకుండా సొమ్ము అపహరించినారని బ్రహ్మానందం, రామానుజరాజుగార్లపైని కేసు రాగా, బ్రహ్మానందంగారిపైని, 409 సెక్షన్ క్రిందనున్నూ రామానుజరాజుగారిపైని 409, 109 సెక్షనులక్రిందనున్నూ శ్రీ సుబ్బరాయశాస్త్రిగారు నేరం మోపినారు. అన్ని కేసులలోనూ ముద్దాయిలు అందరూ నేరము చేయలేదనిన్నీ, ప్రాథమికాలక్ష్యమైన పేటేంటు మెంటు దాఖలు చేసుకుంటానువిన్నీ జెప్పినారు.

ఫిర్యాదితరఫు సాక్షులను తిరిగి క్రాస్ చేసుకుంటూ మని ముద్దాయిలు తెల్పినందున శ్రీ సబ్ డివిజనల్ మేజస్ట్రేటుగారు అన్ని కేసులను ఈనెల 22 వ తేదీకి వాయిదా వేసినారు.

బ్రిటిష్ నౌకా విఘాతములు

లండన్, మార్చి 11:— మార్చి 2 తారీఖుతో నంతమగు వారమునందు 29 నావలు శత్రువులచే ముంచబడెను. వీని మొత్తము 148,038 టన్నులు. వీనిలో 26 బ్రిటిషువావలు, వీని బరువు 102,871 టన్నులు 8 మిత్రమండలి నావలు, వీని బరువు 41,970 టన్నులు, ఒక తటస్థదేశనావ 3097 టన్నులది. యుద్ధము ప్రారంభమైన తరువాత రెండు వారములలో మాత్రము ఈ వారము కంటె యెక్కువ నష్టము కలిగెను. బ్రిటిషు నావల నష్టమును జర్మనీవారును, ఇటలీవారును చాల హెచ్చుగా ప్రకటించిరి. వట్టములు హెచ్చుటకు సందియములేదు. కాని శత్రు జలాంతర్గాములను ప్రతిఘటించుటకు ప్రయత్నములు బాగుగా జరుగుచున్నవి. జర్మనులు ప్రయత్నము నిన్నమీటుచేసి నష్టములు యింకా హెచ్చినట్లు హెచ్చవచ్చును. వినను నిరుత్సాహమునకు కారణములేదు. శత్రువులపై బ్రిటిషువారు చేయుచున్న దాడులు యిటీవల ఫలప్రదమగుచున్నవి.

Printed & Published by S. Subbha Prasad, at the Andhra Patrika Press, 6 & 7, Thambu Chetty St., Madras.

రు 10,000 బహుమతి

హైస్కూల్పూరులో బంగారం తులం 1-కి రు. 2/8-/

ఎవరైనా నరే ఈ దిగువ వ్రాసేదాన్ని అబద్ధమని రుజువుపరిస్తే వారికి రు. 10,000 లు బహుమతి

ఈ బంగారాన్ని తెప్పించుకొన్నవారు మళ్లీ మళ్లీ దీనికోసం వ్రాస్తున్నారు. శ్రీయుతులైన హజారీలాల్ చాన్లాగారు పతాన్‌కోటనుంచి వ్రాసినదాన్ని చూడండి: "మీరు పంపిన 'ప్యారిస్ కొత్త బంగారం' పార్శిలు అందినది. ధన్యవాదాలు. ప్యారిస్ కొత్త బంగారానికీ అసలు బంగారానికీ లేశమైన భేదం లేకపోవడం చూసి చాలా సంతోషమైంది."

ఈ బంగారాన్ని ఒరపిడి రాతిమీద గీస్తే అసలుబంగారంలాగే గీతపడుతుంది. అసలుబంగారాన్నిలాగే దీన్ని లెగగొట్టవచ్చు, కరిగించవచ్చు. అన్నిరకాల ఆభరణాలనూ దీనితో చేయించుకోవచ్చు. తు॥ 1-కి రు 2-8-0 ఇస్తున్నాము. 3 తు॥ బంగారం రు 7. 6 తు॥ రు 13. 40 తు॥ రు. 80 లు. పంపినది పసందు కాకపోతే ఖరీదు వాపసు చేస్తాము. త్వరగా తెప్పించుకొనండి.

ముఖ్యగమనింపు:—3 తులాలుగాని 6 తులాలుగాని తెప్పించుకొనేవారికి పోస్టుఖర్చు ఉచితము. Sole Agents:
AMERICAN TRADING CO, (A.P) HOSHIARPUR. N. W. R.

ఆంధ్రపత్రిక ఫిలింబాలటు

1940 లో

మీకు నచ్చిన చిత్రం ఏది?
మీకు నచ్చిన డైరెక్టరు ఎవరు?
మీకు నచ్చిన నటి ఎవరు?
మీకు నచ్చిన నటుడు ఎవరు?

మీ లేఖలను 'ఆంధ్రపత్రిక ఫిలింబాలట్టు'కు పంపండి.

బాలటు వివరములకు మార్చి 7 వ తేది శుక్రవారం సినిమాపుట చూడండి.